

ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

FRIDAY, the 26th MARCH 1954


VOLUME VI—No. 6

PRINTED BY
THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1955

PRICE, 6 *anna.*

CONTENTS.

ANDHRA LEGISLATIVE ASSEMBLY.



Friday, the 26th March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at nine of the clock, Mr. Speaker (the Hon. Sri N. Venkataramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS.

SHORT NOTICE STARRED QUESTIONS

CONSTRUCTION OF A MARKET IN KURNOOL.

*425-A Q.—SRI M. VEERABHADRAM: Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) whether the Government have given site free of cost to the shroff (gold merchants), merchants of Kurnool to construct a market;

(*b*) whether the Government granted them a loan to construct the same; and

(c) if so, how much and on what terms ?

THE HON. SRI K. KOTI REDDI:—

" (a) In G.O. Ms. No. 5028, Revenue, dated 23rd November 1950 the composite Madras Government sanctioned the alienation of the plots of land comprised in S. Nos. 35/5C1-A8A and 55/5-C1-A9-B of Kurnool town measuring 0.35 and 0.74 acre respectively in favour of the Kurnool Town Shroffs' Association for use as sites for the construction of Jewellery stalls and residential buildings for the occupation of the Shroffs and their families. The alienation was made subject to certain special conditions in addition to the usual conditions and subject also to the payment of market value at Rs. 5 per square yard and to the payment of ground rent liable to revision according to the rules in force at the time of such revision.

[26th March 1954

" (*b*) and (*c*) A loan of Rs. 2,88,000 has been sanctioned to the Kurnool Town Shroffs' House Construction Society for construction of houses. The loan was sanctioned according to the usual terms and conditions governing the grant of State loans to Co-operative Housing Societies and also according to the bye-laws of the Society.

G.O. Ms. No. 5028 ప్రకారం ఇదివరకు కాంపొజిట్ మద్రాసు గవర్నమెంట్‌వారు 35 సెంట్లు, 74 సెంట్ల సర్వే నెంబరులు గల, భూమిని కర్నూలు జ్యూయలరీ మర్చంట్సుకు వ్యాపారం చేసుకునే దానికి సంసారం వుండేదానికి యిచ్చారు. ఈ భూమిని యివ్వడ ములోగూడ కొన్ని ప్రత్యేకమైన కండిషన్సుపెట్టి యిచ్చారు. ఒక్కొక్క చదరపు గజమునకు రు. 5 చొప్పున లెక్కగట్టి యిచ్చి నారు. గ్రౌండు రెంటు (ground rent) అప్పుడప్పుడు హెచ్చు చేస్తూవుంటారు. అట్లా హెచ్చు చేసినప్పుడుగూడ యివ్వవలసి వున్నదని చెప్పి యిచ్చినాము. బిల్డింగులు కట్టుకొనుటకుగాను, రు 2,88,000 లు అప్పు ఇచ్చినాము.

SRI C. PULLA REDDI:— ఈ site grant చేసినప్పుడు మ్యూన్సి పల్ కౌన్సిలు ఒక తీర్మానంచేయటం, చాలామంది వ్యతిరేకించటం ప్రభుత్వా నికి తెలుసునా? ప్రజలనుంచి, పబ్లిక్‌నుంచి ఈ site ను యివ్వడానికి వీలులేదని అనేక పిటీషనులు వచ్చినవి. ఈ sites ను మీనియల్సుకు కేటాయించాలని ప్రభుత్వమునకు applications వచ్చినవా ?

THE HON. SRI K. KOTI REDDI:—పూర్వపు చరిత్రను బట్టి ఆ ఏర్పాటుచేశాము. మ్యునిసిపాలిటీవారుగూడ యివ్వవచ్చునని తీర్మానం చేశినారు.

SRI R. SIDDANNA GOWD:—Town sites valuable sites గా భావిస్తారా, లేదా ? Town sites, విలువైన స్థలాలని భావించి నప్పుడు, ఇండ్ల స్థలాలకు auction వేయాలని వున్నదిగదా, అటువం టప్పుడు ఉచితముగా ఎందుకు యిచ్చారు ?

THE HON. SRI K. KOTI REDDI :—Value గల sites అనే అభిప్రాయంతోనే, గజము 1 కి రూ 5 లు చొప్పున, తీసుకున్నాము.

SRI S. VENKATA RAO:—అసలు వారు కోరిన అప్పు ఎంత ?

THE HON. SRI K. KOTI REDDI:— ఏమో తెలియదు. ఇచ్చినది మాత్రం రు 2,88,000 లు.

SRI P. KOTAIAH:— ధనవంతులకు, నగర వర్తకులకుగూడ భూములు యివ్వడం కో-ఆపరేటివ్ సొసైటీస్‌పేరుతో భవనములను నిర్మించ టమే ప్రభుత్వ విధానమా ?

26th March 1954]

THE HON. SRI K. KOTI REDDI:— అప్పటి విధానంప్రకారం చేశాం. ఇప్పటి విధానముప్రకారం మార్చదలచుకున్నాము.

SRI C. SUBBARAYUDU:—Buss tand కు దగ్గరగా ఉన్నందు వల్ల మార్కెట్ వ్యాపారమునకు, అనువైనదికాదని తెలుసునా? ప్రజోప యోగకరమైన పనులకు వుపయోగపడే స్థలాలను వర్తకులకు యివ్వటంలో ఎవరికైనా స్వార్థం వున్నదా?

THE HON. SRI K. KOTI REDDI:— స్వార్థం సంగతి నన్ను అడిగితే, నేను ఏమీచెప్పలేను. ఇదివరకేవున్న ఉత్తర్వులప్రకారం చేశాము. ఇందులో స్వార్థం ఏమీలేదు Special conditions పెట్టి యీ sites ను యివ్వటం జరిగింది.

SRI M. VEERABHADRAM:—రు 2,88,000 లు అప్పు యిచ్చారన్నారు. ఈ అప్పు ఎప్పుడు యిచ్చారు?

THE HON. SRI K. KOTI REDDI:— అప్పు ఎప్పుడు యిచ్చినదీ నాకు తెలియదు. ఈ మొత్తం sanction చేశారు. పూర్తిగా యిచ్చారో, లేదో తెలియదు. ఇది అంతా కాంపోజిటు గవర్నమెంటులో వుండగా జరిగింది.

SRI T. LAKSHMINARAYANA REDDI:— మద్రాసు ప్రభుత్వమువారు వీటిని యిచ్చినప్పుడు, ఈ sites ను వారికి యివ్వగూడదని ఆక్షేపణ తెల్పి ఈ ప్రభుత్వం ఎందుకు తగు చర్య తీసుకొనలేదు?

THE HON. SRI K. KOTI REDDI:— శ్రీ లక్ష్మినారాయణ రెడ్డి గారివద్దనుండి యీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి అటువంటి నోటీసు యేమీ రాలేదు. ఇదంతా పాత చరిత్ర. దానినే చదువుచున్నాను. దానిప్రకారమే ఇండ్లు కట్టారు.

SRI P. PUNDARIKAKSHA CHARYULU:— ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు కర్నూలు Capital అయినది కాబట్టి, అనేకమంది ఇక్కడ ప్రాంతమంతా communal గా ఉంచడం మంచిదని భావిస్తున్నారు. కాబట్టి ఈ G.O. ను మార్చడానికి ప్రయత్నం చేస్తారా?"

THE HON. SRI K. KOTI REDDI:—" ఇప్పుడు ప్రక్కన ఉన్నటువంటి sites ఎవ్వరికి యివ్వడంలేదు. ఈ G.O. ప్రకారం యిచ్చిన sites చాలా valuable sites. వాటిని auction వేయవలసిందని Composite State లో ఉన్నప్పుడే ఒక G.O. pass అయింది; ఆ విధంగా చేస్తాము.

[26th March 1954

SRI T. NAGI REDDI:—" మార్కెటు value కు ఇచ్చామని అన్నారు. Square yard 5 రూపాయలు ప్రకారం ఇచ్చారంటే, ఆ ప్రకారం cent కు 240 రూపాయలు మాత్రమే అవుతుంది. ఈ విధంగా యిక్కడ స్థలాలు దొరుకుతాయా ? దీన్ని market value అని చెప్పగలుగుతారా?

THE HON. SRI K. KOTI REDDI:—కర్నూలు Capital అయినతరువాత, market value మారిపోయిందేమో గాని అప్పటి సందర్భములో అట్లే ఉండవచ్చు. ఈ విషయంలో కలెక్టరు, Sub-divisional Officer, వీరంతా కనుక్కొనే ఈ విధంగా ఇచ్చారు. నాకు తెలిసినంతమటుకు మద్రాసులో కూడ ground 2 వేలకు దొరుకుతుంది. Square yard రూ 5-0-0 ప్రకారము ఎకరాకు 20 వేలు అవుతుంది. కనుక అప్పటి సందర్భాలనుబట్టి నిజంగా మార్కెట్ value ను సందేహించడానికి ఏలాటి కారణాలు లేవని నా నమ్మకము.

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—"అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రపు తాత్కాలిక రాజధానిగా కర్నూలును ఏర్పరచిన తరువాత, ఈ పట్టణముగురించి చాలా ప్రధానంగా ప్రభుత్వము ఆలోచించవలసియున్నది. ఇతర భవనాలుకూడ తీసుకొంటున్నప్పుడు, Co-operative Society ఇంకా భవనాలను కట్టకుండా ఉన్నప్పుడు, అస్థలాన్ని ప్రభుత్వము తీసుకొని, ఒక park ను యేర్పాటుచేస్తే కర్నూలును ఆ విధంగా పెంచినట్లు, దానిపట్ల అభిమానము చూపినట్లు అవుతుందిగదా, ఆ విధంగా చేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI:— ఆ G.O. రద్దు చేసి అక్కడ ఒక park వేస్తే బాగుంటుందని అన్నారు. Alienation conditions ఏవైనా infringe అయితే Government resume చేయవచ్చు, ఇతరత్రా interfere అవడానికి వీలులేదు. Interfere అయితే High Court ఉన్నదని చెప్పుచున్నాను.

Hindi as compulsory subject in High Schools.

* 426-B Q.—SRIMATI H. KOTAMMA REDDY: Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether Hindi is made the compulsory subject up to V Form in High Schools; and

(b) if so, when the instructions were sent to all the High Schools?

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

26th March 1954]

(a) లేదు.

(b) ఆ ప్రశ్నకు అవకాశం లేదు."

SRI P. RAMA RAO:— "కొన్ని స్కూళ్లలో ఇదివరకు ఉన్న Hindi periods తగ్గించడంవల్ల Hindi teachers ను తగ్గిస్తున్నారని తెలుస్తున్నది ఆ విషయమై మంత్రిగారు సమాధానం చెప్పుతారా ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— "నాకు వచ్చిన report లో ఆ విధంగా ఎక్కడా కన్పించ లేదు. Hindi compulsory కాదు, optional మాత్రమే. అందువల్ల ఇష్టము ఉన్నవాళ్లు చదువుకొనవచ్చును, లేనివాళ్లు లేదు.

SRI T. N. VENKATASUBBA REDDI:—When will the Government make an effort to teach this National language to the future generation?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— I think, as early as possible.

SRI PRAGADA KOTAIAH:— "అధ్యక్షా, Hindi కోసమై ప్రభుత్వము సాలినా దాదాపు 3 లక్షల, 50 వేల రూపాయలు ఖర్చుచేస్తున్నది. అటువంటప్పుడు, దీనిని compulsory చెయకపోవడంవల్ల ఈడబ్బు అంతా వృథా అవుతున్నది. అలాంటి పరిస్థితులలో దీనిని compulsory చేసి examination subject గా పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— ఆ విషయాన్ని పరీక్షచేసిగాని సమాధానము చెప్పలేను. ఏది చేసినా అది మంచిదనుకొనే చేసినప్పటికీ, దానికి ముందు అడ్డురావడమనేది ప్రతి రాష్ట్రములోను అలవాటు అయిఉన్నది. కనుక ఈ విషయములో కూడ కేవలము అడ్డువచ్చే పరిస్థితులు లేకుండా, అందరు ఇది మంచిదని agreeable గా ఉండినట్లైతే ఆలోచన చేస్తాము.

SRI S. NARAYANAPPA:— "హిందీ భాష విషయమై ప్రభుత్వమువారు ఆలోచన చేస్తామని చెప్పుచున్నారు. మన Constitution ప్రకారం, 15 సంవత్సరాలలో దేశము మొత్తంమీద హిందీ భాష ప్రచారమంతా సంపూర్తి అయి, ప్రభుత్వ కార్యకలాపాలన్నీ హిందీ భాషలో జరపాలని వున్నది. కనుక ఈ విషయములో శీఘ్రముగా ప్రభుత్వము తగిన చర్య తీసుకొంటారా ?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— Constitution లోని directive principles ప్రకారం జరుగవలసిన ప్రతి కార్యక్రమాన్ని జరిపించడానికి ప్రయత్నము చేయవలసిన బాధ్యత ప్రతి ప్రభుత్వముమీద ఉన్నదని మనవి చేస్తున్నాను.

[26th March 1954

SRI G. NAGABHUSHANAM:—"May I know whether any practical steps are being taken by the Andhra State to improve the efficiency of Hindi in the various schools?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"The Andhra State has just been formed and we have not come to the new academic year after its formation. This is just the time when we can take some action in this respect and we will try to see what all we can do in the coming year. I can only say that we will examine the whole question."

SRI C. V. K. RAO:—" అధ్యక్షా, హిందీ దక్షిణ దేశస్థులపైన నిర్బంధన చేసినట్లైతే, తూర్పు బెంగాల్ పరిస్థితి యేర్పడుతుందని నెహ్రూ గారు చెప్పినమాట మంత్రిగారికి గుర్తుకుతెస్తున్నాను.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—హిందీవిషయమై ఇక్కడే కొందరు ఎంతవ్యతిరేకంగా కన్పిస్తున్నారో గౌరవ సభ్యులు గమనించాలి. అయినప్పటికీ, వ్యతిరేకం తక్కువగా ఉండి, హెచ్చు ప్రజాబాహుళ్యము ఇది కావాలన్నప్పుడు, దీన్ని బాగా ఆలోచించి అవసరమైతే compulsory గా చేయవలసి యుంటుందేమో కూడాను.

Appointment of Madras High Court Judges.

* 396 Q.—SRI K. KRISHNA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state whether in the case of the appointments of High Court Judges to the Madas High Court, made after 1st October 1953 the Government of Andhra was consulted in the matter of the persons to be appointed?

THE HON. SRI T. PRAKASAM:—దీనికి 'లేదు' అని జవాబు.

SRI T. NAGI REDDI:—"ఆంధ్ర ప్రభుత్వాన్ని consult చేయకుండానే ఆంధ్ర హైకోర్టు Judges ను నియమించినటువంటి పద్ధతికి తమ నిరసన తెలుపుతూ ఆంధ్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వానికిగాని, లేక మద్రాసు ప్రభుత్వానికిగాని ఏమైనా వ్రాసిందా ?

THE HON. SRI T. PRAKASAM:—" అసలు ఈ High Court విషయమై దీనిని మదరాసునుంచి వెంటనే తరలించుకు పోవాలనే తీర్మానం చేయడానికి కారణము, ఈ విషయంలోనే అక్కడివారు మనలను consult చేయకుండా చేశారనేది యిదివరకు జవాబుచెప్పినట్లు జ్ఞాపకము. ఇది సవిస్తరంగా

26th March 1954]

చెప్పాను. ఇప్పుడు మళ్లి అదే విషయాన్ని అడుగుతున్నారు. ఇదివరకు ఆ కారణాలన్ని చూస్తే High Court అక్కడినుంచి తరలించవలసిన అవసరమేర్పడిందని చెప్పుఉన్నాను.

SRI M. BAPAIAH CHOWDARY: — అధ్యక్షా, High Court Judges ను నియమించడంలో Bar నుంచి కొంతమందిని తీసుకోవాలని, జిల్లా Judges ను promote చేసి తీసుకోవాలని, వీరిని యింత proportion లో తీసుకోవాలని యేమైనా principle ఉన్నదా?

THE HON. SRI T. PRAKASAM:— నాకు బాగా తెలియదు. ఇదంతాకూడ ఆలోచించి చెప్పితే మంచిది.

SRI C. SUBBARAYUDU:—ఆంధ్ర మంత్రివర్గము ఏర్పడిన తరువాత ఆంధ్ర ప్రభుత్వాన్ని consult చేయకుండా ఎంతమంది Judges ను యేర్పాటు చేశారు?

THE HON. SRI T. PRAKASAM:—" ఇద్దరు Judges అని పత్రికలలో publish చేశారు. అప్పుడే అందరికీకూడ తెలిసింది.

Construction of Pilligundla Tank.

397 Q.—SRI S. NARAYANAPPA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(*a*) the amount spent for the construction of Pilligundla tank;

(*b*) when this tank work was finished;

(*c*) whether it is a fact that the tank breached due to rains;

(*d*) if so, whether the Government have enquired into the matter and found out the reasons for its breach and its heavy loss; and

(*e*) what steps the Government have taken to repair the breaches?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(*a*) Rs. 1,31,000.

(*b*) The tank was brought to beneficial use on 3rd June 1953.

(*c*) The answer is in the negative.

(*d*) & (*e*) Do not arise in view of the answer to clause (*c*).

[26th March 1954

SRI P. PUNDARIKAKSHACHARYULU :— ఈ చెరువు ఎక్కువ వర్షాలు వచ్చినందువల్ల breach అయిందా, లేక యితర కారణాలు ఏమైనా వున్నవా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— అసలు బ్రీచే కాలేదండి. ఎక్కువగా వర్షాలు వచ్చినందువల్ల కొద్దిగా ఆ చెరువుకు అక్కడక్కడ కొంచెముగా leakage కనబడింది. ఇంజనీర్లు వెంటనె పోయి బాగుచేశారు.

AN HON. Member;—" Leakage కనబడితే, సాగు అవుతున్నదా" ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— సాగు అవుతుంది. పంట పండుతుంది. కట్ట silt up కానందువల్ల, కొద్దిగా లీకేజి కనబడ్డది. ఇంజనీర్లు పోయి దానిని బాగుచేశారు.

SRI S. NARAYANAPPA:—లక్షలకు పైగా ఖర్చు పెట్టి కట్టిన యీ చెరువుకట్టకు యీవిధంగా leakage కనబడితే, దానివల్ల నష్టము ఏమైనా వచ్చిందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అది కొత్తగా కట్టిన ఆయకట్టు. దానికి వచ్చిన లోటు యేమీలేదు ఈ సంవత్సరం 60 ఎకరాలు మాత్రం సాగు అయింది. రానురాను సాగుబడి develop అవుతుంది. వచ్చే సంవత్సరము 200 ఎకరాలవరకు సాగుకావచ్చు. బ్రీచి ఏ మాత్రము కాలెదు. సాగుబడి తప్పక అవుతుంది. పంటకూడ వస్తుంది.

SRI S. NARAYANAPPA:—అధ్యక్షా, వర్షాలవల్ల యీ చెరువు కట్ట కొంతభాగము బ్రీచి అయినట్లు పత్రికలలో పడడమువల్ల ప్రజలు ఆందోళనపడి ప్రభుత్వానికి తెలియచేశారు. బ్రీచి అయినప్పుడు యింజనీర్లు వెళ్లి దాన్ని బాగుచేయలేదని తెలిసింది. డిపార్టుమెంటుద్వారా పనిచేసిన యింజనీర్లు మొదటనే సక్రమంగా శ్రద్ధతో ఎందుకు కట్టించలేదు ? విచారణ జరిపి ఆ యింజనీర్ల మీద చర్య తీసుకుంటారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇటువంటి పనులు కొంతమంది సభ్యులు ప్రభుత్వముద్వారానే యింజనీర్లచేత చేయించమంటారు. మరికొందరు contractors కు యిస్తే మంచిదంటారు. ఇప్పుడు డిపార్టుమెంటు యింజనీర్లచేత చేయించబట్టి గదా యిటువంటి ప్రశ్నలు వస్తున్నవి. ఇప్పుడు leak కావడంతో యింజనీర్లు భయపడి పారిపోయారు. కంట్రాక్టర్లకు యిస్తే, బ్రీచి వుండదు, లీకేజి వుండదు. కొత్తగా కట్టింది కాబట్టి అక్కడక్కడ కొద్దిగా లీకేజి కనబడ్డది. దాన్నిమాత్రం యింజనీర్లు వెళ్ళి వెంటనే మన్నుపోయించి బాగుచేయించారు. యిప్పుడు అటువంటి లీకేజి అనేది ఏమి లేదు.

26th March 1954]

SRI C. SUBBARAYUDU:— క్రొత్తగా చెరువు కట్టినప్పుడు ఆయకట్టుగూడా develop కానివి అనేకమున్నవి. ఈ కట్ట కట్టేటప్పుడు, పరిశీలన జరిగేటప్పుడె ఆయకట్టు గూడా simultaneous గా develop అయ్యే పద్ధతికొరకు ప్రభుత్వం ప్రయత్నించినదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—సుబ్బారాయుడు గారు చెప్పినది కొంత నిజమే అనుకుంటున్నాను. 7, 8 లక్షలు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కట్టించినప్పటికిని, కట్టించిన మొదటి సంవత్సరము ఎక్కువ భూమి సాగులోనికి రావటానికి అవకాశాలుండవు. కాని ఈ చెరువును నేను దగ్గరకు వెళ్ళి స్వయముగా చూచివచ్చాను. మొదటి సంవత్సరం 60 ఎకరాలకన్నా సాగులోనికి రాలేదు. వచ్చె సంవత్సరము 200 ఎకరాలదాకా సాగులోనికి రావచ్చు. ఎస్టిమేట్సు సరిగా వేసివుంటరు. కాని ఎక్కువ సాగు అవుతుందని అనుకోవడమే గాని, actual గా కట్టిన తరువాత, సాగుబడి ప్రారంభిస్తే మొదటి సంవత్సరము కొద్దిగానే అవుతుంది. తరువాత గాని క్రమేణ వృద్ధికాదు. చాలా చెరువులు ఆ విధంగానె వున్నవి. ఒకవేళ సాగు చెసినను అనుకున్నంత ఫలితము వచ్చుట లేదు.

SRI P. GUNNIAH :— అధ్యక్షా, ఈ చెరువుకు 1,31,000 రూపాయలు ఖర్చుచెసినప్పటికినీ, మొదటి సంవత్సరము 60 ఎకరాలకన్న సాగు లోనికి రాలేదని మంత్రిగారు శెలవిచ్చారు. కాని యింత మొత్తము ఖర్చు పెట్టినను కూడా తక్కువ భూమి సాగులోనికి వస్తే మా శ్రీకాకుళం జిల్లాలో బొబ్బిలి ఎస్టేటులో 5 వేలు,10 వేలు సాగుబడి అయ్యే చెరువులు మరమ్మతు కాకుండా వున్నవి. అవన్నీ బాగుచేయించకుండా, యీ చెరువుకు ప్రభుత్వము యింత డబ్బు ఎలా ఖర్చు చేశారండి ? ఆ చెరువులు గూడా మరమ్మతు చేయించటానికి ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— తప్పకుండా ఆలోచిస్తాము. అందులో గున్నయ్యగారు చెబితే, ఆలోచించకుండా ఉండగలమా ?

SRI C. SUBBARAYUDU:— నేను అడిగిన ప్రశ్న, ఒక ప్రాజెక్టు తీసుకున్నప్పుడు దానినిగురించి ఎస్టిమేట్లు investigate చేసే సందర్భములో ఒకలక్ష పైచిల్లర అని నిర్ణయిస్తారనుకొండి. ఆయకట్టును సాగులోనికి తీసుకొని రావటానికి కావలసిన వనర్లు వున్నప్పుడు ఆయకట్టు భాగముకూడా develop చేయటానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Land అంతా కూడా ఒకేమాదిరి plain గా వుండేది దొరకలేదు. ఉదాహరణకు తుంగభద్ర తీసుకోండి. ఆ ప్రాజెక్టు క్రింద ఎన్నో లక్షలు

[26th March 1954

ఖర్చు పెట్టినప్పుడు ఎన్నివేల ఎకరాలు సాగులోనికి వస్తుందని అనుకొన్నాము. కాని భూమి అంతా ఎత్తు, పల్లములుగా వుండడము వల్ల ఆ భూమిని అంతా చదునుచేసి సాగుచెయటానికి కొన్ని సంవత్సరాలు పట్టుతుంది. ఆ భూమి క్రమేణగాని వృద్ధికి రాదు. కట్టిన సంవత్సరమే యెక్కువ సాగుచెసి పంట పండించాలంటే యెంత కష్టమో ఆలోచించాలి. క్రమేణా, ప్రతి సంవత్సరము కొద్దికొద్దిగా వృద్ధికివస్తుంది. అయినను సుబ్బారాయుడుగారు చెప్పిన దానిని నెను అంగికరిస్తాను. ఇకముందు ఇలా చెయటానికి ప్రయత్నిస్తాము.

SRI D. DASARADHARAMAIAH :—ఎస్టిమేట్లు వేసే టప్పుడు ఎక్కువ భూమి సాగు అవుతుందని అనుకొని, చెరువు కట్టిన తరువాత తక్కువ భూమి సాగు అవుతుందని చెప్పి మంత్రిగారు సెల విచ్చారు. అటువంటప్పుడు మొదలు ఎస్టిమేట్లె తప్పని అంటారా? లేక ఎస్టిమేట్లలో తక్కువ వేసి ఎక్కువగా చూపించడము గూడా జరుగు చున్నదా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— Estimates ఎప్పుడూ తప్పు కాదు. భూమిని సాగులొనికి తిసుకొని రావటానికి భూమి యెగుడు దిగుడుగా వుంచడంవల్ల ఒకె పర్యాయము సాగు చెయడము కష్టముగా వుంటుంది. డబ్బు వున్నవాళ్లుకూడా సంవత్సరానికి పది యెకరాలచొప్పున బాగుచేసి వృద్ధిచేస్తారేకాని, ఒకె పర్యాయము చేయరు. అందువల్ల మొదటి సంవత్సరము సాగు చేసిన భూమి లెక్క వేస్తె కొద్ది అనె చెప్పవలసి వుంటుంది. ఇటు వంటి యిబ్బందులు వుంటూనే వుంటవి.

SRI R. SIDDANNA GOWD:— బ్రిచి అయిన తరువాత దానిని బాగు చేయటానికి యెంత డబ్బు ఖర్చు చేయవలసి వచ్చిందో వివరిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI;— అసలు బ్రీచే కాలేదని చెబుతున్నప్పుడు యింక దానికి యెంత డబ్బు ఖర్చు అయిందని అడిగితే దానికి నేను సమాధానం యివ్వలేను.

SRI PRAGADA KOTAIAH:—అధ్యక్షా! లక్షల కొలది ఖర్చు పెట్టినను మొదటిదఫా అరవై ఎకరాలు మాత్రమే సాగుఅవుతుందని మంత్రి గారు సెలవిచ్చారు. అటువంటప్పుడు నీటితీరువ ఎకరానికి యెంత వసూలు చేస్తున్నారు?

THE HON. SRI N. SANJEEVA REDDI: — ఈ ప్రశ్నను రెవిన్యూ మంత్రి గారిని అడిగితే, వారు సమాధానము చెప్పగలరు.

26th March 1954]

SRI P. PUNDARIKAKSHACHARYULU:—ఇక్కడవున్న పరిస్థితులకు, మా జిల్లాలోవున్న పరిస్థితులకు చాలా భేదం కనబడుతున్నది. మా జిల్లాలో పూర్వము జమీందారులు నిర్మించిన చెరువుల క్రింద ఆయకట్టు పెరిగినది. చెరువులు మరమ్మతు లేకుండాకూడా చాలా వున్నవి. ఆ చెరువులను చాలాతక్కువ ఖర్చుతో Estates Tank Improvement Scheme క్రింద బాగుపరచటానికి tank bed area ను హెచ్చుచేసి ఆయకట్టు పెంచటానికి వీలయింది. కాబట్టి అక్కడ Irrigation Tanks Improvement Schemes అన్నీ కూడా పై విధంగా take up చేసి అమలు పెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఇది general question క్రిందకు వస్తుంది. అవి గూడా తప్పకుండా ప్రారంభించ వలసినవే.

Relief to Fishermen of Flood-affected areas.

398 Q.—SRI K. PATTABHIRAMAYYA: Will the Hon. the Minister for Land Revenue be pleased to state:—

(*a*) whether any steps are taken to give relief to fishermen of flood affected areas; and

(*b*) whether the Government propose to supply free yarn for the fishermen in the flood-affected areas?

THE HON. SRI K. KOTI REDDI:—

(*a*) The fishermen in the East and West Godavari districts were given monetary grants to the extent of Rs. 2,262-3-3 and Rs. 2,850 respectively in order to enable them to purchase fishing materials in replacement of those lost on account of floods.

(*b*) There is no such proposal pending with the Government.

(a) తూర్పు గోదావరి జిల్లాలో బెస్తవాళ్ళకు రు. 2,262-3-3 లు పశ్చిమ గోదావరి జిల్లాలోని బెస్తవాళ్ళకు రు. 2,850-0-0 లు. వారికి వలలు, కొయ్యలు, పరికరములు వరదలలో పోగొట్టు కొన్నందులకు, వాటిని తిరిగి కొనుక్కొనుటకు యిచ్చాము.

(b) ఇంకా యితర సహాయము యిచ్చుటకు ప్రభుత్వం వద్ద proposals వున్నాయా అంటే, యిప్పుడు యేమీలేవు.

[26th March 1954

SRI K. PATTABHIRAMAYYA:—అధ్యక్షా! ఉభయ గోదావరి జిల్లాలలోను, చేపలను పట్టే మత్స్యపారిశ్రామికులకు చాలా నష్టం కలిగింది. అందులో ముఖ్యంగా మసకపల్లిలో వుండే పల్లెవారికి ఒక్కొక్కరికి రు 5 లు చొప్పున 500 మందికి ఇచ్చామన్నారు. కాని అక్కడ చాలా విధాల నష్టం కలిగింది. అందుకు ప్రభుత్వము యింకా యెక్కువగా సహాయము చేయడానికి ప్రయత్నిస్తుందా?

THE HON. SRI K. KOTI REDDI:—తూర్పుగోదావరి జిల్లాలో రు 2,262-3-3, పశ్చిమ గోదావరి జిల్లాలో రు 2,850-0-0 లు గోదావరి జిల్లాలో వరదల వల్ల నష్టపడిన వారికి సహాయార్థము ఖర్చు పెట్టమని చెప్పాము. అదిగాకుండా యితరత్రా యిండ్లు, ఆస్తులు పోయినవారికి అందరితోబాటు యిండ్లు కట్టుకొనుటకు ఒక్కొక్కరికి రు. 30 లు చొప్పుననూ, తిండి పదార్థములు యిచ్చి వుంటారు. ఇదిమాత్రము special గా వలలు కొనుక్కొనుటకు చేసిన సహాయము. తక్కిన సహాయము ఇతరులతోబాటు వీరికీ చేసి వుంటారు.

SRI G. LATCHANNA:— అధ్యక్షా! ఇప్పుడు మంత్రి గారు రెండు వేలకు పై చిలుకు తూర్పు గోదావరి జిల్లాకు, మరి రెండు వేలకు పైన పశ్చిమ గోదావరి జిల్లాకు బెస్త వారి క్రింద ఖర్చు పెట్టుటకు యిచ్చామన్నారు. ఇది మత్స్యపారిశ్రామికులకు పరికరముల క్రింద వినియోగించడానికి యిచ్చామన్నారు. ఈ సహాయము యెంతెంత సొమ్ము యెంతమందికి వినియోగపడిందో, వారిలో యెవరెవరికి సహాయము చేయగలిగినారో యింకా యెంత మందికి సహాయము చెయ్యాలో, వివరములను తెలియజేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :— ఇక్కడ information వుంది. ఆ information తీసుకునే చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో నాలుగు బోటులు, కొయ్యలు 138, వలలు 169 న్నీ, పశ్చిమ గోదావరి జిల్లాలో అదేపరికరముల కోసం రెండువేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టారు. పశ్చిమ గోదావరి విషయంలో వివరములు పంపబడలేదు. బహుశః అక్కడగూడా ఖర్చు అంతే వుంటుంది.

SRI G. LATCHANNA;— పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా, తూర్పు గోదావరి జిల్లాలో యేవో యిన్ని బోట్లని, కొయ్యలని, వలలని వివరించినటులగా, యెన్నెన్ని యిచ్చారో తెలియ జేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI:—అందుకు తగినంత సహాయము చేయబడింది. కాని Details లేవు.

SRI C. V. K. RAO:—అధ్యక్షా, కాకినాడలో వున్న Revenue Divisional Officer అక్కడ చుట్టుప్రక్కల గ్రామాలలో వున్న fishermen ను Communists అనే ద్వేషబుద్ధితో, వారు వరదలవల్ల నష్టపడి

26th March 1954]

పోయినా, వారికేవిధమైన సహాయము చేయలేదని వారు ప్రభుత్వమునకు complaint యిస్తే, దానిమీద మంత్రిగారు యేమి చర్య తీసుకొన్నారో తెలియజేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :—వారు కమ్యూనిష్టులని చెప్పి నష్టపడినవారికి సహాయము యివ్వలేదని నాకు యే Collector గూడా చెప్పలేదు. అటువంటి report యేమీ నాకు రాలేదు. రెండవది, ఈ ప్రభుత్వము కమ్యూనిష్టులని distinction చేయదు. చేయలేదు. అంతేకాకుండా, అలాంటి బెద భావము యెన్నడూ నేనున్నంతవరకు చూపించరు.

SRI S. VENKATA RAO:—కమ్యూనిష్టులు అనేటటువంటి బేదం మంత్రిగారు చూపించకపోయినా, ప్రభుత్వాధికారులు మాత్రము చూపించి నప్పుడు, అక్కడ వున్న ప్రజలకు సహాయము చేయకపోయినప్పుడు, ప్రజలు అర్జీల ద్వారా అవన్నీ తెలియజేశారు. దానిమిద మంత్రిగారు యేమి చర్య తీసుకొన్నారో తెలియజేస్తారా ?

THE HON. SRI K. KOTI REDDI :—కమ్యూనిష్టులని చెప్పి యెందులో వుంది ? అందువల్ల ఒకవేళ యేమైనా అటువంటిది యెక్కడైనా జరిగితే, దానిని నా notice కు తీసుకువస్తే దాని విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాను. అట్లు జరిగితే, తప్పకుండా చర్య తీసుకోవలసివుంది. వారు కమ్యూనిష్టులు కాబట్టి సహాయము చేస్తున్నామనే నా అభిప్రాయము. అంతేకాకుండా, personal గా కూడా, నాకు వారంటే interest వుంది, ఎప్పుడు అటువంటి distinction చూపించము. ప్రతివారికి తప్పకుండా సహాయము చేస్తాము.

SRI A. VENKATARAMA RAJU:— వేలకొలది వున్న మత్స్య పారిశ్రామికులకు రెండువేల రూపాయలకు పైగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఖర్చు చేశామని చెప్పారు. అంతమాత్రము సహాయము వారికి చాలదని, రైతులకు పంటలు పోయినప్పుడు remission యిచ్చిన రీతిగా, ఈ సంవత్సరము వారికి మత్స్య పరిశ్రమపై వేసే పన్నులను వసూలు చేయ కుండా, వారికి remission యిచ్చే ఆలోచన చేస్తారా?

THE HON. SRI K. KOTI REDDI:—అలాగుననే చేస్తాము. ఆ విషయము యింకా నా notice కు రాలేదు. వచ్చిన తోడనే తగు చర్య తీసుకొంటాము.

Non-official visitors to jails in the State.

* 399 Q. SRI G. RAMA RAO: Will the Hon. the Minister for Finance and Law be pleased to state:—

(*a*) whether it was a practice to appoint M.L.As. as non-official visitors to jails by the Government; and

[26th March 1954

(*b*) whether M.L.As. in any district are acting as non-official visitors in this State?

THE HON. SRI T. VISWANATHAM:—

(*a*) Yes.

(*b*) M.L.As. are acting as non-official visitors to certain sub-jails.

(a) అవును.

(b) కొన్ని జైళ్ళలో M. L. As. non-official visitors గా వున్నారు.

SRI M BAPAYYA CHOWDARY:— మంత్రిగారు సమాధానం చెపుతూ కొన్ని జైళ్ళకు M. L. As. non-official visitors గా వున్నారన్నారు. అటువంటివారు యెంతమంది వున్నారు? వారి పేర్లు సెలవిస్తారా?

THE HON. SRI T. VISWANATHAM :— ఆ విధంగా కొన్ని చోట్ల వున్నారు. ఈమధ్య పది, పదిహేను రోజులక్రింద, అనంతపురం జిల్లాలో కూడా యిద్దరు M. L. As ను వేసినట్లు జ్ఞాపకం.

SRI P. KOTAIAH :— అధ్యక్షా, మంత్రిగారు సెలవివ్వటంలో శ్రీకాకుళం, విశాఖపట్నం కర్నూలు జిల్లాలకు సంబంధించినంతవరకు శాసన సభ్యులను ప్రతినిధులుగా వేశామన్నారు. మిగతా జిల్లాలు గాలిలో కొట్టుకు పోయాయా?

THE HON. SRI T. VISWANATHAM :— ఇప్పుడు మిగతా జిల్లాలలో వెయ్యాలి. త్వరలో అందరిని వేద్దామని చూస్తున్నాం. వాటి విషయమై, త్వరలో orders వస్తాయి.

SRI C. PULLA REDDI:— మంత్రిగారు ప్రకటించిన పేర్లన్నీ దాదాపు ఒక్క Congress Party కి చెందినపేర్లే. దానిని బట్టి, వారికి అనుకూలంగా వోటు చేస్తూన్నవారినే వేస్తున్నట్లు కనబడుతోంది. ఇప్పుడు వస్తున్నటువంటి సందేహాలు యేమిటంటే, యిప్పుడు వున్న పరిస్థితులనుబట్టి, వారికి అనుకూలంగా వారి పార్టీకి వోటు చేసేవారినో, లేకపోతే, జైళ్ళలోవున్న అన్యాయాలు పైకి పొక్కుతాయేమోనన్న భయంచేతనో, వారికి అనుకూలురను వేస్తున్నారు. అందుచేత యిటువంటి విబేధాలతో కాకుండా వీరిని అట్లుగాక అన్నిపార్టీలవారిని వేసేటట్టు చూస్తారా?

THE HON. SRI T. VISWANATHAM:— వారు వేయవలసిన ప్రశ్న ఆలోచించి వేయలేదు. రెండు పేర్లను వేసినట్లు చెప్పి వున్నారు. శ్రీ G. శివశంకరరెడ్డిగారిని, శ్రీ T. లక్ష్మినారాయణరెడ్డి

26th March 1954]

గారిని అనంతపురం జైళ్ళ non-official visitors గా వేసినట్లు యింతకుముందు చెప్పియున్నాను. అందువల్ల ఆలోచించి వారు ప్రశ్న వేసివుంటె బాగుండేది. అంతేకాకుండా, అసలు general order తొందరగా వస్తుందని చెప్పాను.

SRI G. RAMA RAO:—ఈ ప్రశ్నలోని (a) భాగానికి జవాబు చెపుతూ, M. L. As. ను జైల్సుకు non-official visitors గా నియమించే practice వుందని చెప్పారు. అలాగే యిక్కడ M. L. As. ను కూడా వేయవలసివుంది. New State వచ్చిన తరువాత, వారిని వెంటనే యెందుకు నియమించలేదు ?

THE HON. SRI T. VISWANATHAM:— వెంటనె కాలేదు. ఇప్పుడు పని తొందరగా జరుగుతోంది.

SRI K. SUBBA REDDI:—ఈ General order యింకా యెన్నాళ్ళలో వస్తుంది? General order ప్రకారం జైళ్ళకు M.L.As ను non-official visitors గా వేయడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI T. VISWANATHAM:— వారు నేను చెప్పిన దానిని విన్నారు కదా ?

SRI D. DASARADHARAMAIAH:—Jails కు non-official visitors గా M.L.As. నే ఎందుకు వెయ్యాలి ? ఇతరులను ఎందుకు వేయరాదు ? అసలు M.L.As. లో వుండే ప్రత్యేకత యేమిటి ?

THE HON. SRI T. VISWANATHAM :—M.L.As. లో వుండే ప్రత్యేకత యేమీలేదు. M.L.As. కు jails కు non-official visitors గా వుండుటకు అభిలాష వుందికాబట్టి, యితరులతోపాటు వారినికూడా వేస్తున్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇది వరకు కాంపోజిటు స్టేటులో యీ పేర్లను సూచించారని చెప్పారు. కాని అక్కడ ఉండగానే M.L.A. లను విజిటర్సుగా వేయాలని చెప్పాం. ఆంధ్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోలేదు ? ఇక్కడవున్న M.L.A. లను ఎందుకు తీసుకోలేదు ? తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI T. VISWANATHAM:— జైళ్ళకు M.L.A. లను నానఫిషియల్ విజిటర్సుగా వేస్తాంఅంటే ఇంకో లోవరు అప్పరు అంటారెందుకు ? (నవ్వు)

[26th March 1954

Government Hostel for Harijans and Backward Classes at Narasapur.

* 400 Q.—SRI P. SYAMASUNDARA RAO: Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:—

(*a*) whether the Government have received representations (during the recent tour of His Excellency the Governor) about the urgent necessity of opening a Government Hostel for Harijans and Backward Classes at Narasapur; and

(*b*) if so, the action the Government propose to take in the matter?

THE HON. SRI D. SANJIVAYYA:—

(*a*) Yes, Sir.

(*b*) As there are already three hostels at Narasapur, one for Harijans, another for Backward Classes and a third for Harijan Girls to meet the needs of the students, opening of a Government Hostel is considered unnecessary.

(1) అవును.

(2) నరసాపురంలో హరిజన బాలురకు ఒక వసతిగృహము, బాలికలకు ఒకవసతిగృహము, వెనకబడిన విద్యార్థులకుకూడా ఒక వసతిగృహం ఉండడంవల్ల ప్రభుత్వంవారు ఇంకో వసతిగృహం తెరవడానికి అంగీకరించలేదు.

SRI K. MALAKONDAYYA:—ప్రభుత్వం కొత్తగా తెరిచే హరిజన హస్టల్స్‌ను అయినా కాస్త బాధ్యతగా ప్రవర్తించేవాళ్లకు ఇస్తారా? లేక మీవాళ్లకు ఎవరికైనా ఇస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—అసలు పెట్టడమే లేదని నేను చెబుతుంటిని కదా? (నవ్వు)

SRI B. LAKSHMINARSA RAJU:—ఇదివరకు అక్కడవున్న హాస్టల్సు, సక్రమంగా నిర్వహించబడడంలేదని గవర్నరుగారు అక్కడికివచ్చి నప్పుడు చెప్పారు. అది మీ దృష్టికిఏమైనా వచ్చిందా? దానిమీద యేమైనా చర్య తీసుకుంటారా?

THE HON. SRI D. SANJIVAYYA:—భూపతిరాజు లక్ష్మినరస రాజు, పి. శ్యామసుందరరావుగార్లు కలసి గవర్నరుగారికి ఒక మెమోరాండం ఇచ్చారు. అది చదివినమీదటే ఈ జవాబు చెప్తున్నాను.

26th March 1954]

Representation from Lace Workers Union in Narasapur taluk.

* 401 Q.—SRI P. SYAMASUNDARA RAO: Will the Hon. the Minister for Education and Industries be pleased to state:—

(*a*) whether representations have been made to Government (during the tour of His Excellency the Governor) regarding the Lace Workers' Union, and their condition in Narsapur taluk; and

(*b*) if so, what action the Government propose to take in the matter?

THE HON SRI S. B. P. PATTABHIRAMA RAO:—
(*a*) & (*b*) No representation was received about the Lace Workers' Union, Narasapur. A joint memorandum was however presented about the Lace Industry in the taluk and that is under consideration.

"లేస్ వర్క్సు యూనియన్వారినుంచి ప్రత్యేకమైన రిప్రజంటేషన్స్ ఏమీరాలేదు. జాయింట్ మెమొరాండం మాత్రం ఇచ్చారు. దాన్ని గురించి పరిశీలన చేస్తున్నాం.

SRI B. LAKSHMINARASARAJU:— అధ్యక్షా! లేస్ బిజినెస్ విదేశాలతో జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలిసి ఉంటుంది. ఇదిచాలా అవసరమైన పనిఅనికూడా అందరికి తెలిసిన విషయం. ఇది చాలామంది పనివాళ్లకు పనికల్పించే పరిశ్రమ. అందుచేత తగినంత మందికి పని కల్పించేవిధంగా ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకుంటారా ?"

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— శ్రద్ధ తీసుకుంటాం. అది యేవిధంగాచేయాలో చెప్తే చేస్తాం.

SRI B. LAKSHMINARSARAJU:—ఈ పేద వర్కర్సుకు కోఆపరేటివ్ సొసైటీలద్వారా నూలు సప్లైచేస్తే సక్రమంగా జరుగుతుందని ఇదివరలో మేము సలహాలిచ్చాం. అది ఫలింపచేస్తారా ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— తప్పకుండా చేస్తాం. పరిశీలన చేస్తున్నాం.

SRI R. SIDDANNA GOWD:—వర్కర్సుయొక్క రిప్రజంటేషను యేమిటండీ ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—అసలు వర్కర్సు రిప్రజంటేషనే లేదండీ! (నవ్వు)

[26th March 1954

SRI R. SIDDANNA GOWD:—గవర్నరుగార్కి ఎడ్రసుఇచ్చిన దానిలో యేమేమి కష్టాలు తీర్చాలని వ్రాశారండీ ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—వర్కర్సు రిప్రజంటేషనె చేయలేదని చెప్పాను.

SRI PRAGADA KOTAIAH:— ముగ్గురుకలిసి ఒక విజ్ఞాపన సమర్పించారని చెప్పారు. అందులో వారు కోరిన విషయా లెటువంటివి ? వారి పేర్లేమిటి ? దానిమీద ప్రభుత్వం తీస్కొన్న చర్య యేమిటి ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO: (1) G. Venkata Reddy, (2) B. Laksminarsaraju, (3) P. Syamasundara Rao గార్లుకలిసి ఒక మెమోరాండంఇచ్చారు. దానిలో వివిధ విషయాలు తెలియచేశారు. అదంతా చదివితే కొంత టైము పడుతుంది. ప్రధానవిషయం యేమంటే వర్కర్సుకు సహాయంచేయమనిచెప్పారు. దాని విషయంలో ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకుంటుందని చెప్పాను.

SRI P. SYAMASUNDARA RAO:—ఈ లేసు బిజనెస్ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. అయినప్పటికి ప్రభుత్వం యేమీ శ్రద్ధ తీసుకొనలేదు. వర్కర్సు రోజంతా పనిచేస్తే ఒక్క అణా రెండణాల కంటె ఎక్కువ రావడంలేదు. ఇది చాలా నిపుణతతో కూడుకొన్న పని. కాబట్టి యీ మెమోరాండం మీద ఎంతకాలంలో చర్య తీస్కుంటారని అడుగుతున్నాను ?

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— దానికి కొంచెం యూనిఫారం స్టాండర్డు ఉంటేకాని యితర దేశాల వాళ్లు తీసుకోరు. మన దేశంలో మన ఫ్యాక్టరీల్లో తయారుఅయిన నూలుతో తయారుచేస్తే యితరదేశాలవాటితోపోల్చి చూచినప్పుడు సరైనరంగు, ఆ ఛాయ అవేమీ కనిపించడంలేదు. విదేశాలవాళ్లు కొందరు complaints చేసినట్లుకూడా తెలుస్తున్నది. ఆ కంపెనీలకు ఆవసరమైన యూనిఫార్మిటీ మెయిన్టెయిన్ చేయమని చెప్పారు. కోఆపరేటివ్ సొసైటీల విషయంలో రిజిస్ట్రారుగారు పరిశీలిస్తున్నారు.

Extra payment to the Scavangers of Cuddapah Municipality.

* 402 Q.—SRI V. CHIDANANDAM: Will the Hon. the Minister for Planning and Health be pleased to state —

(*a*) whether the scavengers of the Cuddapah Municipality have requested for payment of four rupees extra, passed and recommended by the Municipality, Cuddapah;

(b) if so, whether the Government have passed orders permitting the Municipality to pay the same; and

(c) if not, why not?

THE HON. SRI D. SANJ VAYYA:—

(a) The answer is in the affirmative.

(b) The matter is under the consideration of the Government.

(c) Does not arise in view of the answer to clause (b).

SRI C. SUBBARAYUDU:— ఈ representation వచ్చి ఎన్నిరోజులు అయింది? ఇంకా దిన్ని పరిష్కారం చేయడానికి ఎంత కాలం పడుతుంది?

THE HON. SRI D. SANJIVAYYA:— ఈ representation చాలాకాలం క్రిందట ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ఇచ్చారు. ఇప్పుడు కూడా యిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మాసం పదిహేనురోజులు అయింది.

SRI PRAGADA KOTAIAH:—ఈ స్థానిక సంస్థలలో కనీసం వాటి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడైనా యివ్వడానికి వీలౌతుందా?

THE HON. SRI D. SANJIVAYYA:— ఆర్థిక పరిస్థితులు బాగుంటే ప్రభుత్వ ద్రవ్యసహాయం కోరకుండా ఉన్నట్లైతే అటువంటి మునిసిపాలిటీలు House Rent allowance ఎక్కువచేయవచ్చుని G.O. No. 108, 3rd March, 1950 లో ఉంది.

Voluntary Loan Contributions for Electricity Extension Schemes.

* 403 Q.—SRI D. SEETHARAMAIAH: Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(a) whether the Government are aware that voluntary loan scheme and charging of service connections to agricultural purposes is acting as a break on the consumption of current in Thermal Stations; and

(b) if so, whether the Government will consider the question of relaxing the above conditions?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

Clause (a) The answer is in the affirmative.

Clause (b) The Government have since cancelled the orders regarding voluntary loan contributions for electricity extension schemes and service connections.

[26th March 1954

SRI D. SEETHARAMAYYA — ఈ థర్మల్ పవరు రేటు హెచ్చుగా వుంది. బావులకు పవరు రేటును తగ్గించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—ఈ ప్రశ్న నిన్న వచ్చింది. ఇప్పుడు వచ్చింది. దీన్ని గురించి తగ్గించడానికి వీలులేదని నిన్న చెప్పాను, అయినా దీన్ని గురించి ఆలోచిస్తాం.

SRI P. PUNDARIKAKSHACHARYULU:— ఈ Scheme క్రింద ప్రభుత్వానికి ఎన్ని applications వచ్చాయి ? శ్రీకాకుళం జిల్లాలో చీపురుపల్లి నుంచి దీనిక్రింద ఏమైనా representation వచ్చిందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— Notice please.

Promotions to Inspectors of Survey and Land Records.

* 404 Q.—SRI M. VEERABHADRAM: Will the Hon. the Minister for Land Revenue be pleased to state —

(*a*) the number of Inspectors of Survey and Land Records promoted since 1st October 1953 and their names;

(*b*) whether the principle of seniority is observed when those promotions are made; and

(*c*) if not, the reasons therefor?

THE HON. SRI K. KOTI REDDI :—

(*a*) Since 1st October 1953 no one was promoted as Inspector of Survey and Land Records.

The following District Surveyors who were promoted as Inspectors by the Deputy Director of Survey just before 1st October 1953, joined duty as such after 1st October 1953 as noted below :—

Name of the Inspector.	*Date on which he joined duty.*
Sri B. Rajagopalan	5—10—1953
Sri G. Suryanarayana Rao ...	5—10—1953
Sri T. V. G. Madhava Rao ...	8—10—1953
Sri M. Narasimhulu Chetty ...	10—10—1953
Sri P. Narasappa	7—10—1953

26th March 1954] [SRI K. KOTI REDDI]

(*b*) *and* (*c*) The promotions were ordered with reference to merit and ability, the post of Inspector of Survey and Land Records being a selection post, but no District Surveyor who is qualified has been overlooked.

M. VEERABHADRAM:— 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేది తర్వాత ఎన్ని ఖాళీలున్నాయి. వాటినెట్లా భర్తీచెయ్యదలిచారు.?

THE HON. SRI K. KOTI REDDI:—Notice please

SRI M. BAPAYYA CHOWDARI:—"అధ్యక్షా, 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేది తర్వాత అన్ని డిపార్టుమెంట్లలోను వున్న ఉద్యోగస్తుల ప్రమోషన్లను గురించి అనేకమైన ప్రశ్నలు యిచ్చాము. ప్రభుత్వం వారు ఏయే డిపార్టుమెంట్లలో ఏయే విధంగా ప్రమోషన్లు చేశారో లిస్టు సప్లై చేస్తారా ?

THE HON SRI K. KOTI REDDI:—ప్రమోషన్లు విషయంలో అన్యాయాలు జరిగాయనే అపోహలు వున్నట్లు కనిపిస్తోంది. ఎవరెవరి సందర్భంలో అన్యాయాలు జరిగాయని అంటారో, మెమోరాండం పెట్టుకుంటే తప్పక విచారిస్తాము. ప్రమోషన్లు ఏయే విధంగా జరిగాయో లిస్టు తయారుచేసి సప్లై చెయ్యడం జరగదు. అది సరియైన పద్ధతికాదు.

SRI K. GOVINDA RAO:—" సర్వే డిపార్టుమెంటులో వుండే ఇన్స్పెక్టర్లలో చాలామంది Non-Andhras వున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసా ?

THE HON. SRI K. KOTI REDDI:— " సర్వే డిపార్టుమెంటులో వచ్చిన కష్టం యేమంటే మనకు కావలసినంతమంది ఆంధ్రులు సర్వే డిపార్టుమెంటులో లేక Non-Andhras నే గాక రిటైర్ అయిన వాళ్ళను కూడా పెట్టుకున్నాము. సర్వే వెంటనే జరిగేందుకు వేరే సర్వే పార్టీని కూడా పెట్టమని చెప్పాము. అందులో ఆంధ్రుల నందరినీ వేసుకుంటారు. చాలకపోతే Non-Andhrasను వేసుకుంటారు.

SRI M. VEERABHADRAM:— 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేదిన రాష్ట్రం విడిపోయినప్పుడు Assistant Director of Survey and Land Records posts లు ఖాళీలు వచ్చాయి. ఆ ఖాళీలను ప్రభుత్వం వారు యే విధంగా భర్తీచేశారు.

THE HON. SRI K. KOTI REDDI:— ఆ Information నా దగ్గర లేదు.

[26th March 1954

SRI VAVILALA GOPALAKRISHNAIAH:— ఏదైనా ఒక general ప్రశ్నవేస్తే, particular cases ను గురించి అడగండి అంటారు. Particular cases అడిగితే మీరు administration లో interfere అవుతున్నారు అంటారు ఇక మేము యేమిచెయ్యాలో తెలియడం లేదు. మేము యేమి చెయ్యమంటారో చెపుతారా ?

THE HON. SRI K. KOTI REDDI:— మీరు అడిగిన ప్రశ్నలో అపోహలు వున్నట్లు ప్రభుత్వం శ్రద్ధతీసుకోవడం లేదనిఅంటే ఆ విధంగా చెప్పవలసివచ్చింది. ప్రమోషన్ చేసినవాళ్లలో అన్యాయాలు జరిగాయని చెప్పినవాళ్లు ఏయే ఉద్యోగాలలో ఎంతమంది వున్నారో వేరే పేర్లు యిస్తే తప్పక చూస్తాము.

SRI G. LATCHANNA:—Gazetted Officersలో ఎవరెవరు ఎప్పుడెప్పుడు ఉద్యోగాలలో ప్రవేశించారో వారి సర్వీసు ఎంతవుందో, ఎప్పుడు రిటైర్ అవుతారో, అదేవిధంగా మిగతా ఆఫీసర్ల సంగతి publish చేస్తే బాగుంటుందని శ్రీ బాపయ్య చౌదరిగారు వెలిబుచ్చారు. ప్రజలలో అపోహలుండడం తప్పుకావచ్చుగాని ఒకవేళ ఏ సందర్భంలోనైనా అపోహలు సంభవిస్తే వాటిని తీర్చే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాబట్టి పైన వివరించిన Information పుస్తక రూపంలో publish చేయకూడదా ?

THE HON. SRI K. KOTI REDDI:— ఉద్యోగస్తుల లిస్టు publish చెయ్యడంలో తప్పులేదు. ఏదో ఒక మనిషి విషయమై అపోహవుంది అంటే అది సరిచెయ్యాలి అంటే తప్పుండదు. లిస్టు యివ్వడానికి కూడా మనకు ప్రింటింగ్ ప్రెస్ సరైనది లేనందువల్ల చెయ్యలేకుండా వున్నాము.

Labour Schools in the State.

* 405 Q.—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:—

(a) the number of labour schools in the State; and

(b) the amount spent for their maintenance during 1952-53?

THE HON. SRI D SANJIVAYYA:—

(a) 437 including one High school at Masulipatnam and Middle School at Dokkiparru in Krishna district.

(b) Rs. 11,30,027-8-3 excluding the expenditure in the Andhra Area of the Bellary district for which details are not readily available."

26th March 1954]

SRI S. VEMAYYA:—May I know the details of expenditure spent on staff, mid-day meals, books, etc. ?

The Hon. SRI D. SANJIVAYYA:—Pay of Establishment Rs. 4,06,629–15–0, books and periodicals Rs. 2,147–15–0, Mid-day meals; గురించి details ఇక్కడ లేవు. తెప్పించి యిస్తాను.

SRI C. SUBBARAYUDU:—జిల్లాల వారీగా వున్న స్కూళ్ల సంఖ్య చెప్పగలరా ?

The Hon. Sri D. SANJIVAYYA:— అనంతపురము 52, చిత్తూరు 13, కడప 13, తూర్పు గోదావరి 111, పశ్చిమ గోదావరి 44, గుంటూరు 31, కృష్ణ 48, కర్నూలు 13, నెల్లూరు 85, శ్రీకాకుళం ఏమీ లేవు, విశాఖపట్నం 1, బళ్లారి ప్రాంతం 24.

Conversion of Major Panchayats into Municipalities.

* 406 Q.—SRI K. VENKATANARAYANA DORA: Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether there is a proposal to convert Major Panchayats into Municipalities where the population exceeds 15,000?

THE HON. SRI P. THIMMA REDDI:—"The Government are considering the question of converting the bigger of the Class I Panchayats into Municipalities. The case of each such panchayat will be examined on the merits. There can be no automatic conversion of a Class I Panchayat into a Municipality such as that of a panchayat with a population of 15,000 or above."

రాష్ట్రంలో వుండే Class I పంచాయతీలను మునిసి పాలిటీల క్రింద మార్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కాని అట్లా మార్చాలంటే ఆ పంచాయతీల యొక్క అర్హతానర్హతలను విచారించాలి. Class I పంచాయతీల జనాభా 15,000 లు దాటిన తర్వాతనే మునిసిపాలిటీగా మార్చటానికి వీలుంటుంది. అట్లా వున్నప్పటికి అర్హతానర్హతలు పరిశీలించాలి.

SRI D. DASARADHARAMAYYA NAIDU:— పంచాయతీ చట్టం క్రింద పంచాయితీలు లేని చోట్ల ఎప్పుడు యేర్పాటు చేస్తారో చెప్తారా ?

THE HON. SRI P. THIMMA REDDI:— అది ప్రత్యేక ప్రశ్న. పంచాయితీలు క్రొత్తగా యేర్పాటు చెయ్యాలనేది ప్రభుత్వ విధానమని మనవి చేస్తున్నాను.

SRI M. BAPAIAH CHOWDARY:—" అధ్యక్షా! మేజరు పంచాయతీలను మ్యునిసిపాలిటీలుగా మార్చడము వలన ఆ గ్రామస్థులకు వచ్చే ఉపయోగా లేమిటి? కమీషనరు గ్రేడులో పెద్ద కమీషనరును వేయడానికేనా?

THE HON. SRI P. THIMMA REDDI:— ఇటువంటి విషయాలను గురించి అక్కడి ప్రజలు తమ యిబ్బందులు తెలియపరుస్తారు. వాటిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Pedanandipadu High-Level Channel Scheme.

* 407 Q.—SRIMATHI T. KOTAMMA REDDY: Will the Hon. the Deputy Chief Minister be pleased to state the stage at which the Pedanandipadu High-Level Channel Scheme in Guntur District, stands?

THE HON. SRI N. SANJEEVA REDDI:—Investigation of the above scheme has been completed. Plans and estimates for the scheme are being prepared.

Payment of betterment fee by ryots of Kankanampadu village of Nellore district.

* 408 Q.—SRI G. YELLAMANDA REDDY: Will the Hon. the Minister for Land Revenue be pleased to state:—

(a) whether the Government have given demand notices to ryots of Kankanampadu village, Kanigiri taluk, Nellore district, for payment of betterment fee of Rs. 25 in one year, i.e., this year, in spite of the fact that the ryots promised (in writing) to pay the fee in ten years at Rs. 2-8-0 per year; and

(b) if so, why?

THE HON. SRI K. KOTI REDDI:—(a) No.

(b) Does not arise.

Reappointment of Foresters and Foresert Guards of Anantapur division.

* 409 Q.—SRI G. SIVASANKARA REDDY: Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:—

(a) whether the Government have received a petition from some foresters and forest guards of Anantapur division, stating about their being removed from service for no fault of theirs, and requesting the Government to order for the reappointment into service; and

(b) if so, the action taken by the Government?

26th March 1954]

THE HON. SRI P. THIMMA REDDI :—

(a) Yes.

(b) The matter is under consideration.

అనంతపురం జిల్లాలో కొంతమంది Forest ఉద్యోగస్థులను తీసి వేసిన విషయమై వారు ప్రభుత్వానికి మహజర్లుపెట్టిన సంగతినిజమే. ఆ విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

SRI C. SUBBARAYUDU :— ఎంత మందిని తీసివేశారు ? కారణం ఏమిటి? వారి విషయంలో తొందరలో చర్య తీసుకొని పరిష్కారం చేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI:—వారిని చాలాకాలం క్రిందటనే తీసివేశారు. వారి విషయమై యోచించి తిరిగి చాలా మందిని పెట్టుకున్నారు.

SRI G. SIVASANKARA REDDY :— వీరిని తీసివెయ్యడానికి కారణం ఏమిటి ? దానికి బాధ్యులెవరు ?

The Hon. Sri P. THIMMA REDDI:—కారణం వాళ్ళకు శరీరపు కొలతలు సరిగా లేవని. కాని వాళ్ళు పెట్టుకొన్న పిటీషనులో కరువు కాటకాలవలన measurements తగ్గిపోయాయని అన్నారు. అందుచేత తిరిగి ప్రభుత్వం పెట్టుకున్నారు.

Nellore Thermal Station.

* 410 Q.—SRI K. KRISHNA RAO —Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(a) the number of units of energy generated by the Nellore Thermal Station in March, April, May and June 1953, respectively; and

(b) the number of units of energy supplied to industrial, lighting and agricultural purposes in the months in clause (a)?

THE HON. SRI N. SANJEEVA REDDI:—"Clauses (a) *and* (b) * A Statement is laid on the table of the House."

SRI T. LAKSHMINARAYANA REDDI:— అధ్యక్షా! వ్యవసాయం నిమిత్తం మార్చి నెలలో 1,874 యూనిట్లు, April నెలలో 4,960 యూనిట్లు ఖర్చు అయ్యాయి. ఈ రెండు నెలల మధ్య తేడా వుండటానికి కారణం ఏమిటి ? కొంతమంది రైతులకు electricity ని supply చేయలేదా ?

* Vide Appendix at page 544 infra.

THE HON. SRI N. SANJEEVA REDDI:—వాళ్లు మార్చి నెలలో తక్కువ పని కలిగి దానిని చేయటానికి తక్కువ electricity వుపయోగించి వుండవచ్చు, April లో పని ఎక్కువై, ఎక్కువ పనిచేయడానికి ఎక్కువ electricity ని వుపయోగించి వుండవచ్చును.

SRI K. KRISHNA RAO :— 3, 4 సంవత్సరము లైంది. Agriculture purposes కు, ప్రభుత్వం యింతవరకు వ్యవసాయపనులకు electricity యిచ్చుట లేదు. అందుచేత ఆచ్చుట వ్యవసాయం చేసుకునే రైతులకు electricity యివ్వటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. SRI N. SANJEEVA REDDI:—ఇవ్వాలనే సద్భావాన్నే ప్రదర్శిస్తున్నాము. ఇపుడు ఆది ఫలిస్తుందని నే నను కొంటున్నాను.

(1) ANNOUNCEMENT RE : HOUSE COMMITTEE.

MR. SPEAKER:— I have to announce to the House that the following candidates have been nominated for election to the House Committee for the financial year 1954-55:—

Sri G. Rama Rao.
„ P. Narasimha Reddi.
„ M. Veerabhadram.
„ K. V. S. Padmanabha Raju.
„ A. Venkataramaiah.
„ K. Adikesavalu Naidu.
„ Ch. S. R. V. P. Murthy Raju.
„ V. V. Krishnam Raja Bahadur.
„ C. Subbarayudu.
„ Y. V. Krishna Rao.
„ P. Pundarikakshacharyulu.

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, eleven, I hereby declare them to have been duly elected to the House Committee.

In addition to the above, under rule 157 of the Madras Assembly Rules, I nominate the following two members to be members of the said Committee:—

Sri D. Dasarathararamayya Nayudu.
„ B. Ramakrishna Reddi."

26th March 1954]

(2) COMMITTEE OF PRIVILEGES.

MR. SPEAKER:—"I have to announce to the House that the following candidates have been nominated for election to the Committee of Privileges for the financial year 1954-55:—

Sri T. Nagi Reddi.
„ Pillalamarri Venkateswarlu.
„ K. Krishna Rao.
„ C. V. K. Rao.
„ K. Rajagopala Rao.
„ G. C. Kondaiah.
„ P. Venkatasubbaiah.
„ D. Sanjivayya.
„ L. Lakshmana Das.
„ K. V. Vema Reddi.
„ A. Neeladrirao Reddi.
„ H. Satyanarayana Dora.
„ R. Lakshminarasimham Dora.
„ T. Viswanatham.
„ N. V. Rama Rao.

"The number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, fifteen. I hereby declare them to have been duly elected to the Committee of Privileges."

(3) COMMITTEE ON PUBLIC ACCOUNTS.

MR. SPEAKER:—"I have to announce to the House that the following candidates have been nominated for election to the Public Accounts Committee for the financial year 1954-55:—

Sri. T. Nagi Reddi.
„ Pillalamarri Venkateswarlu.
„ K. Krishna Rao.
„ S. Vemayya.
„ M. Bapaiah Chowdary.
„ P. V. R. G. Raju.
„ G. Latchanna.
„ Pragada Kotaiah.
„ Vavilala Gopalakrishniah.
„ T. N. Venkatasubba Reddi.
„ P. Ranga Reddi.
„ M. R. Appa Rao.
„ G. Gopalakrishna Reddi.
„ T. Mallayya.

[26th March 1954

"As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, namely, fourteen, I hereby declare them to have been duly elected to the Committee on Public Accounts.

"Under sub-rule (2) of rule 138 of the Madras Assembly Rules, the Finance Minister is a member of the Committee on Public Accounts *ex-officio.*"

III. *Budget for* 1954-55 *Demands for Grants* (*contd.*).

Demand IX—Heads of States, Ministers and Headquarters staff.

MR. SPEAKER:—"The House will now resume discussion on Demand IX—Heads of States, Ministers and Headquarters Staff."

SRI T. LAKSHMINARAYANA REDDI:—"Point of order, Sir—నిన్నటి దినం Pillalamarri Venkateswarlu గారిచ్చిన motion తిరిగి ఆలోచించుతామన్నారు. దాని విషయం పత్రికలలో పడింది. ప్రత్యేకంగా police వారి పేర్లు కూడా పడ్డాయి. అందుచేత ఈ motion ను House లో ప్రవేశపెట్టి దీనిని గురించి మీ నిర్ణయం యివ్వవలసి వుంది."

Mr. Speaker:—" This is not a point of order. The matter is being considered."

SRI G. NAGABHUSHANAM:—"Mr. Speaker, Sir, my hon. Friend, Sri Venkatasubba Reddi while speaking yesterday said that he had to repeat the same arguments which he had already said during the course of Budget Session. I think, Sir, repetition as a natural phenomenon, not only exists in mental world but also physical world. A careful observer can notice it in Nature also.

"Sir, we have been hearing both from Central Government at Delhi as well as from State Government, that instructions have been issued from time to time to their subordinates to observe courtesy and consideration towards the public in their daily conduct. We are very glad to note that the Central Government has been taking keen interest in issuing repeated instructions, especially to their railway subordinates, that they must behave and maintain uniform courtesy and consideration to the travelling public. I consider that Ministers of the Andhra State also should issue

26th March 1954] [SRI G. NAGABHUSHANAM]

similar instructions to their subordinates. We have been hearing often complaints that the attitude of the public servants is far from satisfactory. After hearing Sri Rajeswara Rao on the floor of this House the behaviour of a Government servant towards a M.L.A., I feel strongly that our Government also should issue instructions to the public servants to maintain uniform courtesy and consideration towards the public I should say, that is lacking now in them as they happen to be remnants of the old bureaucracy. Secondly there is considerable delay in their work. That is due to several causes, and I need not enumerate them here. That delay can be avoided only by reorganizing the administrative services. We have been hearing both in the Central Government at Delhi, as well as in the States that attempts are being made by the authorities to reorganizing the administrative services. The existing administrative services were organized by our previous masters, namely the Britishers, whose ideal was only a Police State. The Britisher organized the administration according to that ideal. Now we are living in a welfare state and we have to organize the administrative service or readjust it to suit the present requirements.

"Then I come to the subject of integrity, honesty, efficiency of the services. We have been hearing that we must have a very good and efficient administrative service. It is true that we want an administrative service which is very efficient and also honest in some respects. The administrative officer is a permanent officer, while we the legislators exist only for a short duration. As Lord Tennyson said, 'Men may come and men may go, but I go on for ever,' similarly, we legislators come and go, but the administrative officers go on for ever. Therefore the permanent men who carry on administration from day-to-day must be honest. We the legislators frame the policies of Government, and that policy is translated into action by the permanent officers. Therefore such men should be efficient and honest. So far the methods adopted by the Government to secure honest men in their services have been negative, i.e., the Government has been forcing their subordinates to be honest by anti-cor-

ruption tribunals, by punishing the offenders. It is time that Government takes positive steps in that direction. One of the positive ways of encouraging honesty is by promoting straightaway an honest officer without caring to seniority. This should be done to encourage honesty and to infuse enthusiasm and efficiency in young officers. No doubt I am aware that red entries are given to honest officers. But mere red entries in a confidential book are not sufficient. Some material benefit should be conferred on the honest officer.

"Then, Sir, a good deal of waste of money is taking place in some of the departments. I refer to what Sri C. Rajagopalachari said once as enemy No. II, that is the Public Works Department. We know, who is enemy No. 1. I do not want to repeat it. I mention that the wanton wastage that is taking place in Public Works Department is a colossal waste, because I know it from my own experience as a legislator and as a citizen. From my personal experience and observation I shall cite an instance. In one of the villages of Rayadrug taluk a well was given to a contractor for repairs and construction. It was estimated to cost Rs. 1,500. I saw the well after it was completed. It was only an ordinary well with a parapet wall and a pulley It was estimated by the people there at Rs. 250. But the estimate was for Rs. 1,250. Here one thousand rupees was a sheer waste. And what happened to that one thousand rupees? It was intended to be divided between the Tahsildar, the contractor and the Minor Irrigation Overseer. This is how public money is being swindled. Therefore it is necessary that every effort should be made to safeguard public interest by preventing waste. No doubt it is very easy to criticise and very difficut to act wisely. To save public funds from being wasted I intend to offer a practical suggestion. The estimates for wells are now prepared by the Minor Irrigation Overseer. They are executed by the Revenue Department. Men of integrety and character should be appointed to prepare the estimates and scrutinise them before they are executed. The Irrigation Officer and the Revenue Department are the source of all corruption. Minor Irrigation Officers are

not doing any good to the State. As soon as the estimate is prepared, it should be sent to a committee of retired engineers who should scrutinize them and should approve them before it is sent for execution. It is only after that the work should be executed.

"Now, I come to the Public Works Department. I shall confine myself to the construction of big projects. So far as Electricity Department is concerned there is very little scope for waste or swindling, because everything is standardized there. But with regard to the construction of buildings and big projects, the estimates prepared by engineers have never been tested by a public committee. Take the case of estimates in respect of the Tungabhadra High-Level Canal. I have heard some time back that it was estimated of only nine crores. Susbequently the estimate rose to 12 crores. Now it has gone up still higher. How this nine crores was increased to 12 crores, I do not know. Why so much of money is necessary is also a matter for consideration. I hope the Public Works Minister will look into these things before they are sanctioned. Next, Sir, in the Revenue Department there is a lot of corruption going on. There is also a considerable waste of money. Ways and means should be devised to prevent corruption and waste. Take the case of water-supply to villages and road construction under famine works. These are under the control of the Revenue Department. I request the Hon. Minister for Land Revenue, to be very alert and careful. I would request him to scrutinize the estimates himself if possible or appoint committees. I feel under these items a lot of money can be saved and utilized in other directions for the benefit of the people.

"Lastly, Sir, we have been hammering year after year the same things and in spite of repetition our progress is rather slow. The practical experience shows it is inherently so; but it does not mean that it is incapable of improvement; for human nature will improve and it improves, but it does so by slow process, by persuasion and by non-violent methods. That apart, Sir, the Ministers should take keen interest in improving the tone of administration, which is very

[SRI G. NAGABHUSHANAM] [26th March 1954

bad today. No doubt, Ministers cannot be held responsible entirely, but all the same, they have got to exercise their control over the services, which are the remnants of British bureaucracy. They must be trained in the ideals of a Welfare State. They should not bring a negative approach to the problems of the day. We expect a new approach from the I.C.S. Officers in consonance with the ideals of a welfare State on broad-based vision and liberal ideas as opposed to the narrow bureaucratic methods. Thank you, Sir."

MR. SPEAKER:—"At 12 O'clock this Demand would be put to vote. Between 2 and 4 the Excise Demand will be discussed and at 5 O'clock the remaining Demands will be guillotined."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"So the Demand on Education will be taken up at 4 o'clock. According to the present state of things I thought there is no chance of it coming up. So I have to get myself prepared for that Demand."

(At this stage Sri G. Nagabhushanam occupied the Chair.)

SRI R. SIDDANNA GOWD:—"అధ్యక్షా, ప్రతి సంవత్సరం బడ్జెటు జరిగే కాలంలో ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలను గురించి ప్రతి సభ్యుడు చెబుతూనే వుంటాడు. కాని ఈ సంస్కరణలను అమలుపరుచుటకు ప్రభుత్వంవారు ఎలాంటి చర్చలు తీసుకొనుటలేదు. నాకంటెముందు మాట్లాడిన జి. నాగభూషణంగారు పరిపాలనా సంస్కరణలను గురించి విపులంగా చెప్పారు. ప్రభుత్వాన్ని పరిపాలనకు village administration నుంచి Board of Revenue వరకు సంస్కరించినగాని రైతులకు శ్రేయస్సు కలుగదు. మొట్టమొదట గ్రామ పరిపాలనా పద్ధతి తీసుకుంటే అది లోపభూయిష్టంగా వున్నది. ప్రజలను గ్రామ ఉద్యోగస్థులు అన్ని విధాలా exploit చేస్తున్నారు.

గ్రామప్రజలు, ముఖ్యంగా రైతులు, Forest నౌకర్లతోను, పోలీసు ఉద్యోగస్థులతోను, Health Inspectors తోను, జిల్లా బోర్డు పరిపాలనకు సంబంధించిన Licence Inspectors పలు విధములుగా contact చేయవలసి వస్తోంది. ప్రతి ఒక డిపార్టుమెంటుకు చెందిన ఉద్యోగస్థులు రైతులను exploit చేస్తున్నారు. ఈ exploitation రూపుమాపే వరకు రైతులకు క్షేమం కలుగదు. కనుక ఏ రీతిగానైనా ఈ exploitation నుంచి రైతులను తప్పించవలెననీ ప్రభుత్వానికి విన్నవించుకొనుచున్నాను. Village officers జీతాలు చాలా తక్కువ. అందు

26th March 1954] [SRI R. SIDDANNA GOWD]

వల్ల వీరు యేమి విడంగా రైతులనుంచి indirect గా సంపాదించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఈ లోపాలు అన్నీ తెలుసును. అయితే వారికి జీతాలు ఎక్కువ చేయనందువల్ల వారిలో వుండే అవినీతిని ప్రభుత్వంవారు wink at చేస్తున్నారు. Wink at చేయకపోతే ప్రభుత్వం వారికి తెలియదా ? ఈ వైపు పక్షాలు ప్రభుత్వ పక్షాలు ఈ లోపాలను ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా ఎందుకు సంస్కరించకుండా వున్నారు ? మన administration top heavy గా వున్నది. ఎక్కువ జీతాలు ఇస్తూనే వున్నారు. కరాచీ కాంగ్రెసులో ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 500 లు కన్న యెక్కువ ఇవ్వకూడదు అని తీర్మానం చేసినా మంత్రులె యెక్కువగా జీతాలు తీసుకుంటున్నారు. గవర్నరు కూడా ఎక్కువ జీతం తీసుకుంటూనే వున్నాడు. Revenue Board fifth wheel in a coach అని చెబుతూనె దానిని అట్లాగె వుంచారు. ఈ దుబారా ఖర్చులు తీసివేసి గ్రామోద్యోగులకు జీతాలు యెందుకుఎక్కువ చేయకూడదు అనిప్రశ్నిస్తున్నాను. వారి జీతాలను హెచ్చుచేసి, వారిలోవుండే అవినీతిని లంచగొండితనాన్ని రూపుమాపాలి. తరువాత reorganisation of Taluk, District and Presidency administration తీసుకుందాము. టాటెన్‌హమ్ పద్ధతి వచ్చిన తరువాత red-tape ఇంకా ఎక్కువైనది, దీనికి మునుపు వచ్చే టపాలను రిజిష్టరు చేసే గుమాస్తా వేరే వుండేవాడు, Despatch కి మరొక గుమాస్తా వుండేవాడు. Papers register చేసే గుమాస్తా కొన్ని register చేయకుండా ఉంటే కనిపెట్టడం చాలా కష్టం. దానికి సంబంధించిన పేపర్లమీద చర్య తీసుకోకుండా మామూళ్ళు యివ్వని అర్జీలను చింపివేయడం కూడా జరుగుతోంది. పూర్వంవున్న ప్రకారం registering కు ఒక గుమాస్తా despatch కు వేరొక గుమాస్తాను వేయాలి. జిల్లా బోర్డుల పరిపాలనా విషయంలో పరిపాలనా నిర్వహణ సమర్ధంగా జరగడంలేదని తలంచుతూ తాలూకా బోర్డులను కాని పంచాయతీ బోర్డులను కాని స్థాపించవలసింది అని అభిప్రాయపడుతున్నాను. జిల్లా బోర్డుల పరిపాలనను decentralise చేయడమే కాకుండా పరిపాలనను అంతా కూడా decentralise చేయడం అవసరమని భావిస్తున్నాను. ఒక జిల్లా స్థానంలో 2, 3 జిల్లాలు చెయ్యండి. Revenue Divisional Officers ను ఎత్తివేయండి. ఖర్చు తగుతుంది. పరిపాలనా సౌష్టవం పెరుగుతుంది. Red-tape వుండదు. తాలూకా ఆఫీసు నుంచి కలెక్టరు దగ్గరకు కాగితంపోతే red-tape తగ్గుతుంది అవినీతి తగుతుంది. ఆఫీసులో note పెట్టడంలో గుమాస్తాలు కొందరు mislead చేస్తారు.

" ఒక జిల్లాను రెండు మూడు జిల్లాలుగా యేర్పాటు చేయించి డివిజనల్ ఆఫీసులను తీసివేసి కలెక్టరులను ఎక్కువ మందిని వేయించమని నా సలహా. రెవిన్యూ బోర్డు అవసరమేలేదు రెవిన్యూ బోర్డు ఎత్తివేస్తే red-tape తగ్గుతుంది. రెవిన్యూ బోర్డు వుండడం వలన తిరిగి

[SRI R. SIDDANNA GOWD] [26th March 1954

red-tape పెరుగుతుంది. Revenue Board ను తీసివేస్తేనేరుగా గవర్నమెంటుకు పేపర్లు వస్తాయి. సరిగా చూచి పరిష్కారం చేయగలదు. అంతేకాకుండా దూబరా ఖర్చు తగ్గుతుంది. మరొక విషయం యేమిటంటే పొదుపరితనం గురించి ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ పక్ష సభ్యులు ఎంత ఉపదేశించి నప్పటికి అనుసరించడంలేదు. మనకు 3 కోట్ల రూపాయలు లోటు వున్నది. కాని ప్రభుత్వంవారు ఖర్చును తగ్గించుకొటంలో ఎలాంటి చర్యలూ తీసుకొడంలేదు. మేమూ ప్రభుత్వ పక్షంవారు ఇచ్చిన సలహాలు అమలు పరచడంలేదు. Retrenchment Committee వేయించి యే ఖర్చులు దుబారాగా వున్నాయో ఆ ఖర్చులను తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. క్రొత్తగా వచ్చిన యీ ప్రభుత్వం Community Project Special Officer ను వేసినారు. ఆయన క్రింద 2, 3 వందల రూపాయలు ఖర్చు అవుతుంది. Womens Welfare Officer, Director of Industries మొదలైన వారిని వేసినారు. క్రొత్తగా యీ ప్రభుత్వం స్థాపించిన చిన్న పరిశ్రమలు, (Cottage Industries) యేవి ? ఈ Director of Industries వల్ల ప్రయోజనం యేమిటి ? ఈయనకు నెలకు 3 వేలు 3,500 రూపాయల జీతం చొప్పున సంవత్సరానికి 40 వేల రూపాయలు అవుతుంది. ఇంక మద్రాసులోనున్న మన ఆంధ్ర ఆఫీసుల విషయం తీసుకుందాము. మద్రాసులో 25 ఆఫీసులున్నాయి. 18 బిల్డింగులున్నాయి. ఖర్చు చూచినట్లయితే 10 వేల రూపాయలు నెలకు అవుతుంది. 400 మందీ కుటుంబా లున్నాయి: పలుమారులు యీ డిపార్టుమెంటల్ హెడ్స్ కర్నూలుకు వస్తూ పోతూ వుంటారు. వారికి బత్తెముల క్రింద చాల ధనము దుబారా అవుతుంది. ఇది Public funds Squander చేయడం కాదా అని అడుగుతున్నాను. సొంత ధనము ఎంత prudence గా వాడుకుంటారో Public funds కూడా అంత prudence గా ఖర్చు పెట్టాలని హెచ్చరిస్తున్నాను. మదరాసులోని యీ బాడుగ యిండ్లకు నెలకు 15 వేల రూపాయలు బాడుగ యిస్తూ వుంటారు. ఉద్యోగస్థులు Profession Tax కడుతూవుంటారు. అది మ్యునిసిపాలిటీకి ఆదాయం అవుతుంది. మద్రాసులోని మన ఆంధ్ర ఉద్యోగస్థులు సరుకులు కొనడంవల్ల వ్యాపారస్తులకు లాభం వుంటుంది. కాని ఆంధ్ర దేశంలోనే యీ ఆఫీసులు పెట్టడంవల్ల యీ దూబరా అంతా తగ్గిపోతుందని యీ ఖర్చు మిగుల్చు కోవచ్చునని మన ప్రభుత్వమునకు చెప్పుచున్నాను. ఎంత కాలం యీ ఆఫీసులను మద్రాసులో వుంచుతారు ? మద్రాసు లోని మన ఆఫీసులను త్వరగా మన ఆంధ్ర దేశంలోనికి మార్చవలెనని ప్రభుత్వమును కోరుచున్నాను. తరువాత ప్రభుత్వోద్యోగులలో అవినీతి పెరిగినదని అందరికి తెలుసు. దీనిని తీసివేయడానికి యేదయినా చర్య తీసుకొననియెడల ప్రభుత్వానికి అపకీర్తి వస్తుంది. ఒక కమిటీని వేయండి. మన చట్టాలు తయారు చేసి నపుడు అవి బ్యూరో

కాంగ్రెసు system of administration కు అనుకూలంగా వుండేవి. ఏ చట్టాలు అవినీతిని పోత్సహిస్తున్నాయో ఆచట్టాలను కమిటీవారు సూచించిన ప్రకారం తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరొకటి, Finance Minister గారు బడ్జటుమీద ప్రతిపక్షులు చేసిన విమర్శకు సమాధానం చెబుతూ malice అన్నపదం వుపయోగించారు, నేను స్పష్టంగా వినియున్నాను."

THE HON. SRI T. VISWANATHAM:—"నేను వుపయో గించలేదు."

SRI R. SIDDANNA GOWD.—"సరె దాన్నిగురించి మాట్లా డను. మద్రాసులో వున్నప్పుడు staff సమాచారం వివరంగా యిచ్చేవారు ఇప్పుడది యివ్వలేదు."

THE HON. SRI T. VISWANATHM:—"ఈ సందర్భంలో నేను ఒక విషయం explain చేయవలసివున్నది. Printing press లేక పోవడంవల్ల అచ్చువేయలేదు. Printing press రాగానె cadres వాళ్ల sanctioned strength యింకా కావలసిన వివరాలతోకూడా అచ్చు వేయి స్తాను."

SRI R. SIDDANNA GOWD:—"మంత్రులు సరైన జవాబులు యివ్వడం లేదు. ప్రశ్నోత్తర సమయాల్లో వారిచ్చే సమాధానాలు insulting గా వుంటవి. ఈసారి అటువంటివి వచ్చినవెంటనే point out చేస్తాను. మంత్రులు జ్ఞాపకంవుంచుకోవలసిన దేమిటంటే 'అత్తగారు కూడా ఒక యింటి కోడలే' అన్నవిషయం. ఇప్పుడు పెత్తనం వహిస్తున్న అత్తగార్లే రేపు కోడలుస్థితిలోకివచ్చి ప్రశ్నలువేసి సరైన జవాబులకోసం ఎదురు చూడవలసివస్తుందని హెచ్చరిస్తున్నాను. అనంతపురం, కడప జిల్లాబోర్డు లలో దుబారాగా ఖర్చు జరుగుతున్నప్పటికీ అక్కడ అధికారంలో వున్నవారు తమ పార్టీవారుకదా అని లెక్కలన్నా చూడకుండా grant లు యిస్తున్నారు. దుబారా తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను."

SRI B. KRISHNAMURTHY RAO:—"అధ్యక్షా ఈ demand ను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. నిన్నటిరోజు డిమాండుపై చర్చలో పాల్గొనిన ఆచార్యులు, విజ్ఞానవంతులు, ప్రభుత్వ మును విమర్శచేస్తూ వాడిన భాషలోని అప్రస్తుతం శాసనసభ్యులందరిదృష్టికి తెస్తున్నాను. వారిక్కడ లేరుకనుక K. L. P. సభ్యులదృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం అంతా కేవలం భట్రాజులతోకూడిన దనిన్నీ war time congress వారితోనూ ఖాసావారితోను యీ ప్రభుత్వం కూడినదనిన్నీ అన్నారు.

"ఇకమీదట నేను మాట్లాడను. పాపం వారు మాట్లాడుతూ ఒక్క పకాశంగారుతప్ప తతిమ్మావారందరు, చెప్పేమాటలను వినరు అని వారి కనీస

హక్కులకు భంగముకలుగుతోందని విమర్శించారు. అనేక పర్యాయములు సంజీవరెడ్డిగారు ఒక సర్దాకోసం నేను ఏదో ముక్క అన్నాను అని ఎన్నిమార్లు విన్నవించినను, నిశ్చిత కార్యక్రమంలేని పార్టీలోని పుండరీకాక్షాచార్యులు ఈ ప్రభుత్వ విధానమును పూర్తిగ విమర్శించారు. మమ్ములను గౌరవించుట లేదని చెప్పారు. వాటి విషయం నేను ఎక్కువ మాట్లాడదలచుకొనలేదు. వారు యిపుడు యిక్కడలేరు. ఎక్కడికో పనిమీద వెళ్లివుంటారు. కాసా వారు అని ప్రతిపక్షంలో ఉన్నంతమాత్రాన ఇలా మాట్లాడడం న్యాయంకాదు. ప్రభుత్వం రేపు మీ చేతులలోకి రావచ్చును, ఈ పక్షంలోవుండేవారికికూడ కాస్త గౌరవంఉన్నది. అంతమాత్రాన కేవలం భత్రాజుల ప్రభుత్వంఅంటే, మేమందరము భత్రాజులమా? ఇవి అన్నికూడ ఆలోచించుకొని తూచి మాట్లాడవలెను. కానివారితో ఎక్కువ సంబంధబాంధవ్యాలు పెట్టుకొని అలవాటుపడ్డ పుండరీకాక్షాచార్యులవారు ఈ భాషను ఉపయోగించకూడదు. వారికి కాస్త రాజకీయజ్ఞానముఉంటె అలా మాట్లాడరు.''

TEMPORARY CHAIRMAN:—"You must address the Chair; you must not talk across the table."

SRI B. KRISHNAMURTHI RAO:—"Excuse me, Sir."

SRI N. V. RAMA RAO (rose to speak).

TEMPORARY CHAIRMAN:—"Please sit down; you are obstructing too much; there is no point of order; please sit down. Let him go on with his speech; there is too much of interruption."

SRI D. SEETHARAMAIAH:—(Rose to speak, on a point of order.)

TEMPORARY CHAIRMAN:—"There is no point of order, please sit down."

SRI T. NAGI REDDI:—"It is not proper that you should say 'there is no point of order' without hearing what the members have to say. There are several members rising in their seats on a point of order; you should allow them to have their say and then say, whether there is a point of order or not."

TEMPORARY CHAIRMAN:—"There is no point of order; because it is nothing but obstruction in allowing the member to speak."

SRI T. NAGI REDDI:—"It is wrong to say so. When so many people are rising you should hear them before you give your ruling. To go on saying, even without hearing them, 'there is no point of order' is

something which is unimaginable, and I hope you will understand the spirit in which I say this."

TEMPORARY CHAIRMAN:—"When I am standing here, Sri Nagi Reddi is addressing the House!"

SRI T. NAGI REDDI:—"Others are standing also, while you have been addressing."

THE HON SRI N. SANJEEVA REDDI:— "Sir, I am not objecting to the raising of any point of order. It has become a habit now with all of us to stand up on a point of order and then make a speech; and ultimately we find in 99 cases, there is no point of order, Everybody has a right to raise a point of order, and nobody objects to it. But experience has shown that rising on a point of order results in a small speech being made with no point of order. That is our difficulty. The Chair also judges so; I do not know what the Opposition point of view is on this issue."

SRI T. NAGI REDDI:—"The Opposition point of view is that when a point of order is being raised, it is no more than a point of order. (Several Members: speak in Telugu) Others have been speaking in English; so, I also speak in English."

CHAIRMAN:—"I am very sorry, you are casting aspersions on the Chair. I know Telugu very well. I can understand Telugu equally well as any hon. Member."

SRI T. NAGI REDDI:—" మీరు ఇంగ్లీషులోనే మాట్లాడుతుంటారు. కాబట్టి ఇంగ్లీషులోచెప్పితే మీకు బాగా అర్ధమవుతుందని అనుకొన్నాను. సంజీవరెడ్డిగారికి చెప్పవలసిన విషయం, పాయింటు ఆఫ్ ఆర్డరు raise చేసినపుడు speeches వుండవచ్చును. కాస్తనిదానముగ, శాంతంగ వినడం చాలా అవసరమని వారు గుర్తించాలని నేను ఆశిస్తున్నాను. ఇపుడు ఉన్న పరిస్థితులలో point of order యేదో కొంచెమువినడం అవసరంఅని నేను మనవి చేస్తున్నాను. ప్రతిఒకరు, point of order ఉన్నా లేకపోయినా ఊరక raise చేస్తూ ఉంటారనడం బాగాలేదు. నా అభిప్రాయం నాది. వారి అభిప్రాయం వారిది. ఘాటు అయిన చర్చలు జరుగుతున్నపుడు దానిని స్పీకరుగారు, జాగ్రత్తగ జరుపుటకు యత్నము చేయవలెనని నా విజ్ఞప్తి. 'No point of order' అని అనడంలో అర్థంలేదు."

THE HON. SRI N. SANJEEVA REDDI:—"అవకాశం ఇవ్వకుంటే point of order అని అడ్డుపెట్టి మాట్లాడితే అది యేలా సబబుగ ఉంటుందో నాకుతెలియదు."

(Sri P. Venkateswarlu and Sri B. Lakshminarasa Raju stood up to speak.)

CHAIRMAN:—"Two members are standing. Let there be order in the House. Let one member stand up at a time"

SRI P. VENKATESWARLU:—"శ్రీ కృష్ణమూర్తిరావుగారి ఉపన్యాసంలో వ్యక్తిగతంగా కొన్ని రిమార్కులు చేస్తున్నప్పుడు, మధ్య మధ్యను point of order raise చేయవలసివస్తుంది. ఎవరికి సంబంధం లేకుండా యేదో మాట్లాడితే, మాకేమీ అభ్యంతరంలేదు. శ్రీ పుండరీకాక్షాచార్యులు గారు నిన్న మాట్లాడుతున్నప్పుడే objection raise చేయవలసి వుండెను దానిని యిప్పుడు తీసుకొనిరావటం మంచిది కాదని చెప్పుతున్నాను. అందుకనే ఇప్పుడు point of order తీసుకొని రావలసిన అవసరం వచ్చింది.

SRI KAVALI NARAYANA:—" కృష్ణమూర్తిరావుగారుచెప్పినదీ సబబుగా లేదు. మా ప్రాంతాలవైపున, ఒకవిధంగా వుంటుంది. జమీందారులకు అన్నివిధాల కాసాలు అనేవారు సలహాలు యిచ్చేవారుగా వుంటారు. మంత్రులు ఎవరైనా, ప్రజలవగ్గరకు వచ్చినప్పుడు ప్రత్యేకించి అభిమానంతో, కొంత మందిని అడిగి నప్పుడు, ఆ వ్యక్తులు తమ అభిప్రాయమును చెప్పటం అనేది వుంటుంది. కనుక వీరు యిష్టము వచ్చినట్లుగా మాట్లాడటం మంచిది కాదు."

CHAIRMAN:— "It is no point of order."

SRI B. LAKSHMINARASARAJU:—"ఈ సభలో ఇంత అల్లకల్లోలము జరగటానికి కారణంముపుండరీకాక్షాచార్యులుగారు మాట్లాడిన మాటబట్టి, అని అనుకుంటున్నాను. జాతి, మత, విచక్షత లేకుండా దానిని విడిచిపెట్టి మాట్లాడటం మంచిది గాదు. మొదటనే కంట్రోల్ చేస్తే బాగుండేది. అచార్యులుగారు మాట్లాడిన వాక్యాల మీద అధ్యక్షులవారు, ఒక నిర్ణయానికి వచ్చి, ruling యివ్వవలెనని కోరుచున్నాను."

SRI K. VARADACHARI;—" అప్రస్తుతముగా, ఒక పక్షములో ఒక సభ్యుడు ఒక విషయమును గురించి మాట్లాడుతూ ఒక విధమైన వ్యాఖ్యానం చేసినప్పుడు దానికి బదులు యిస్తున్నపుడు అడ్డం రావటం ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డరో నాకు తెలియటంలేదు."

SRI B. KRISHNAMURTY RAO:—" ప్రతిపక్షమువారు, విమర్శించటానికి హక్కువున్నది. ప్రతిపక్షమువారిని విమర్శించటానికి మాకూ హక్కు వున్నది. వారి విమర్శనలను, మేము సమర్థించు కొనటానికి, మాకు హక్కు వున్నది. ప్రతిపక్షమువారు, అందరిని గురించి నేను

26th March 1954] [SRI B. KRISHNAMURTHY RAO]

చెప్పటంలేదు. నిన్నటి రోజున ఒక్క పుండరీకాక్షాచార్యులుగారు ప్రత్యేకంగా, ప్రభుత్వ పద్ధతులపైన, పాలసీపైనకాకుండా, ప్రభుత్వ పక్షములోనున్న శాసన సభ్యులను గురించి—అగౌరవంగా మాట్లాడటం చాలా శోచనీయం. ప్రస్తుతం, జరుగుచున్న డిమాండుకు సంబంధించినది కాకుండా తనకేదో, కావలసిన పని, జరగలేదనే కారణముచేత, యీనాడు పుండరీకాక్షాచార్యులుగారు వాడిన మాటలకు, వారికి, వారే ఆలోచించుకోవలసివుంది. వారి పార్టీలోనున్న లచ్చన్నగారు శాసన సభ్యులను విమర్శ చేస్తూవుంటారు. వారు ఒకప్పుడు మంత్రిగా వున్నారు. వారు రాజకీయ నాయకులు, తెలిసినవారు. వారెప్పుడు శాసన సభ్యులను, గురించి ఇట్లా మాట్లాడటం, జరుగలేదు. పుండరీకాక్షాచార్యులుగారు శాసన సభయొక్క స్థాయిని—ప్రభుత్వంయొక్క స్థాయిని—నీచాతినీచంగా తీసుకొని, మాట్లాడినారనే కారణం తప్ప—మరే కారణం లేదు. శాసనసభ్యులు, బైట యెక్కడైనా వుపన్యసిస్తే—మాకు ఏమీ సంబంధంలేదు. డిమాండుకు సంబంధించిన, వుపన్యాసములో—దానికి సంబంధించని—విషయములు మాట్లాడటం మంచిదిగాదు.”

SRI G. LATCHANNA :—“ సభ్యులను ఎవరినీ వుద్దేశించి ఆచార్యులుగారు మాట్లాడలేదని నామటుకు నేను భావిస్తున్నాను. ఆచార్యులుగారు మాట్లాడిన దానిలో—ఒక సందర్భంలో—“ కాసా పద్ధతికి సంబంధించినది కాదా ” అని దృష్టికి తెచ్చిన విమర్శగాని—ఎవ్వరినీ, విమర్శించలేదు. అటువంటిది జరగటానికి, అవకాశంలేదు. కాసా పద్ధతిగా చూడగూడదని, చెప్పినటువంటి హెచ్చరికేగాని—వేరే వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడటం ఎంతమాత్రంగాదు. కాసా పద్ధతి అనే మాట ఇతరులకు ఎంత మాత్రం చెందడానికి వీలులేదు. దీనినిగురించి ఆదుర్దా పడవలసిన పనిలేదు. కాసా పద్ధతి అంటే-అధికారంలో వున్న ప్రభుత్వం దగ్గర స్తోత్ర పాఠాలు చెప్పుకొనేవారని, అదే విధానం, నడిపించినారని-చెప్పటానికి కాసా పద్ధతి అన్నారు. ఆచార్యులుగారుగూడ ఇక్కడేవున్నారు.”

SRI P. PUNDARIKAKSHACHARYULU :— “ నేను మాట్లాడిన సందర్భంలో-శాసన సభ్యులను వుద్దేశించి ఎంతమాత్రం మాట్లాడలేదు. శాసన సభ్యులు ఏ పక్షమునకు చెందిన వారైనా-వారు మంత్రుల దగ్గరకువచ్చి వారు చెప్పుకున్న సంగతులను విచారించటం జరగాలి. ఎవరెవరో, శాసన సభ్యులు కానివారు, వారికి సంబంధంలేని విషయాలు చెబితేనే, మేము వింటాము అని అంటే-నేను అభ్యంతరంచెప్పాను. కాబట్టి నేను ఆ అభిప్రాయంతో చెప్పానుగాని-శాసన సభ్యులను వుద్దేశించి చెప్పింది ఎంత మాత్రం కాదని, తిరిగి చెబుతున్నాను.”

SRI V. V. KRISHNAM RAJU BAHADUR:—“ఇండియా రాజ్యాంగ చట్టం ప్రకారం చూస్తే-సభ్యులుగాని, భారత దేశంలో ఏ వర్గమైన వ్యక్తి అయినాగాని, యీలాంటి నీచమైన పదములను ఉపయోగించటం—

[SRI V. V. KRISHNAMARAJU BAHADUR]

అసభ్యం కాదా, అంటె--జమీందారులవద్ద వుంటూ " వారికి ముండలను తార్చే వారు " అని అంటారు. ఆ పదమును, ఈ సభలో ప్రయోగించుటం బాగుందా? దీనిని ఉపసంహరించుకోవలసిందిగా, కోరుతున్నాను."

CHAIRMAN:—"Sri Pundarikakshacharyulu has said that he has not made any allegations against Members of the Legislature. Therefore I request Sri Krishnamurthy Rao to proceed with his speech without making any allegations against him."

SRI B. KRISHNAMURTHY RAO :—"పుండరీకాక్షాచార్యులు గారు శాసన సభ్యులను, ప్రభుత్వాన్ని ఉద్దేశించి, చెప్పని కారణంచేత నాకు వున్న అనుమానం తీరిపోయింది. కాబట్టి, యిక ఆ విషయాన్నిగూర్చి మాట్లాడదలచుకోలేదు. ప్రభుత్వమును గురించి, యీనాడు ఒక విషయం మాత్రం, ముఖ్యంగా, మాట్లాడవలసిన అవసరంవుంది. High Court ను నిర్ణయించుకున్నాం తాత్కాలికరాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. ఇప్పటికి 6 మాసాలైంది, మన ప్రభుత్వం వచ్చి--ఆంధ్రరాష్ట్ర పరిపాలన జరుపుకుంటూన్నాం. ఇంకా, యీనాడు మద్రాసులో వున్నటువంటి కార్యాలయాలను, అక్కడనే వుంచి--మనం అనవసరంగా--అన్ని విధాలుగా డబ్బు ఖర్చు పెట్టుతున్నామని--అందరికి తెలుసును. ఎంతకాలం అనవసరంగా డబ్బు--మరొక రాష్ట్రంలో ఖర్చు పెట్టతాం ? అక్కడినుంచి, తరలించవలసివుంటుంది--- ఈ విధంగా అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టడం బాగుండలేదు.

"మద్రాసులో వున్నటువంటి కార్యాలయాలను మన ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడికైనా సరే యెంత త్వరగా తరలిస్తే అంత మంచిది. దీనికి అన్ని పక్షాల వారుకూడ సంతోషిస్తారు. ఆ విధంగా చేస్తే మనకు వున్నటువంటి రాజ్యాంగ వ్యవహారాలన్ని జరుపుకొనే విషయంలో వున్న సాధకబాధకాలు అనవసరపు ఆలస్యము ఖర్చు అన్నీ తగ్గిపోతాయి. కాబట్టి మంత్రివర్గము యెంత త్వరగా ఈ విషయంలో నిర్ణయానికి వచ్చి అక్కడి కార్యాలయాలను ఆంధ్ర ప్రాంతానికి మారిస్తే అంత మంచిదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

"తరువాత State Legislature విషయంలో, ఈ తాత్కాలిక రాజధానిలో తాత్కాలికంగా మనము ఇక్కడ అసెంబ్లి భవనాన్ని కట్టుకోడానికి గత పర్యాయము డబ్బు కేటాయించాము. కాని ఆ పని ప్రారంభము ఇంత వరకు కాలేదు. మళ్ళీ ఏప్రిలులోనో, మే లోనో Session పెట్టుకుంటే శాసన సభ్యులకు చాలా యిబ్బంది కలుగుతుంది. ఇక్కడ వారికి కూర్చొనడానికికూడ స్థలం లేదు, చాల కష్టముగా నున్నది. కనుక త్వరగా కొత్త అసెంబ్లీ భవనాన్ని నిర్మించుటకు పూనుకుంటారని విశ్వసిస్తున్నాను. తరువాత యిప్పుడు ఈ శాసన సభ్యులయొక్క హాస్టలులో యే విధమైనటువంటి సౌకర్యములు లేవు. రాత్రి పూట peons గూడ కన్పించరు. ఉదయం

26th March 1954] [SRI B. KRISHNAMURTHY RAO]

లేచి అన్నిటికి మేమే తిరుగుకొవాలి. అక్కడ peons పని చేయరని కాదు నేను చెప్పడం. ఆ peons చాలా కష్టపడతారు. staff చాలదు కాబట్టి ఈ యిబ్బంది యేర్పడుతున్నది. రోజు రాత్రిపూట ఇద్దరుంటారు. వాళ్ళు పని చేయలేరు. మాకు యిబ్బంది. మావద్ద రోజుకు 2 రూపాయల బాడుగ తీసుకొంటున్నారు. కావలసివస్తే యింకొక రూపాయ యెక్కువ తీసికొని మాకు కనీస సౌకర్యాలను కలుగ జేయండని మనవి చేస్తున్నాను. లేకపోతే రేపు నెల మేము మళ్ళీ Session కు వచ్చినప్పుడు 114 డిగ్రీల ఎండలో తల బ్రద్దలు చేసుకొని చాలా కష్టపడవలసి యుంటుంది. ఈనాడు అసెంబ్లిహాలుకు సభ్యులు Hostel నుంచి వచ్చుటకు చాలా కష్టముగా యున్నది. ఏదో కొద్ది మందికి మాత్రము cars వుండవచ్చు. అందరికీ లేవు. చాలా మంది ఎండలో నడచి రావలసి వస్తున్నది. ఏలాటి conveniences లేవు. కాబట్టి ఒక van arrange చేసి Session time లో మమ్ములను తీసుకొనివచ్చి వదలిపెట్టే యేర్పాటు చేయవలసిందని కోరు చున్నాను. పెట్రోలు ఖర్చు కావలసివస్తే మేమే భరించు కొంటామని మనవి చేస్తున్నాను."

SRI VAVILALA GOPALAKRISHNAIAH:—"అధ్యక్షా! ఈనాడు, ఈ రాష్ట్రపరిపాలనలో పెద్ద అధికారులు, white elephants ఉండడంవల్లనే ఎక్కువ ఖర్చు అగుతున్నది. ఈ పద్ధతిని మార్పు చేసే విధము ఆలోచించకుంటే, ఈనాడు ప్రభుత్వ విధానము చాలా విషాద సంఘ టనలకు దారి తీస్తున్నది. ఉదాహరణకు, ప్రభుత్వ పరిపాలనలో ఈనాడు వుంటున్న Secretaries, Joint Secretaries, Assistant Secretaries ఈ పరంపర అంతాకూడ నిజంగా అనవసరమని నా అభిప్రాయము. కారణం, ఒక్కొక్క డిపార్టుమెంటుకుపోయి అక్కడ వున్నటువంటి accommodation చూస్తే, అక్కడవున్న పెద్ద halls అన్నీ మంత్రులకు Secretaries లకు యివ్వడంతో, రికార్డు పెట్టుకొనుటకుకూడ చోటు లేకుండ వుంది. పైగా వీళ్ళంతా అవసరమా అంటే అవసరం లేదని యిదివరకు administration ను గురించి study చేసినప్పుడు నాకు తోచింది. ఈ Secretaries, Joint Secretaries వంటివారిని చాలామటుకుతగ్గించి అవ సరమైతే original work చేసేటటువంటి staff ను అనగా గుమాస్తాలను మొదలగు Superintendent grade వరకుగల వారిని పెంచి నట్లైతే పనిత్వరగాను efficient గాను జరుగుతుంది. కనుక ఆ విధంగాచేస్తే బాగుగా వుంటుందని నా అభిప్రాయము. తరువాత ఈ డిపార్టుమెంట్లనుకూడ ఈనాడు ఒకటితోనొకటి combine చేశారు. దానివల్ల ప్రయోజనమేమో కన్పడడంలేదు. ఇవి combine చేసినపుడు Secretary ఒక్కడు తగ్గు తాడు. కాని Assistant Secretaries ను ఇద్దరు ముగ్గురిని వేస్తారు. కనుక యేవిధంగా లాభకరమో తెలియదు. నిజంగా ఈనాడు administration లో వున్నటువంటి చిక్కులు చూస్తే, top-most గా వుండేవారిని తగ్గించి

[SRI VAVILALA GOPALAKRISHNAIAH]

regular staff ను పెంచితే, పని త్వరితంగాను efficient గాను జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు రాష్ట్రం మొత్తం పైన ఈ విధమైనటువంటి అనవసరమైన అధికారులున్నారు. ఇప్పుడు ఈ పంచాయతి బోర్డు Regional Officers వాళ్ళంతా కూడ వున్నారు. వీరు అనవసరమనుకుంటాను. జిల్లాపంచాయతీ ఆఫీసర్లన్నప్పుడు, వీళ్ళకే ఎక్కువ అధికారాలిచ్చి, checking power అంతా పై అధికారికిచ్చే విధంగా పెట్టుకుంటె సరిపోతుంది. తరువాత రివిన్యూ బోర్డు అనేది ప్రత్యేకంగా అవసరమనేది ప్రతి నిమిషమూ అనిపిస్తుంది. ఇక ఈ వుద్యోగస్తులు tour చేసేది చాలా ఆశ్చర్యంగా వుంటుంది Tour చేయవద్దని నేను చెప్పను. కాని ఒక చిన్న కాగితము కొరకై, సరాసరిగా యితర engagements పెట్టుకొని tour చేస్తూయుంటారు. ఈ ఖర్చు అంతా State మీద పడుతుంది. వీరికి tour చేసే అధికారమున్నదని ప్రతిచిన్న కాగితానికి tour కు పోతూవుంటారు. దీన్ని technical గా object చెయ్యడానికి వీలులేదు. వారికి ఈ విషయములో moral responsibility వుండవలెనేగాని, యే auditor గాని మరెవరుగాని technical గా object చెయ్యడానికి వీలులేదు. ఆ విధంగానే Ministers గూడా చాలాఅనవసరంగా tour చేస్తూయుంటారు. వీరు కూడ tour తగ్గిస్తే బాగుంటుంది. వీళ్లు tour చేయవలసిన అవసరంకూడ చాల తక్కువ. వ్యక్తిగతంగా వెళ్ళితే, యెవరి కేమీ అభ్యంతరములేదు. వ్యక్తిగతంగా తిరగడానికి మాకూ స్వాతంత్ర్యమున్నది, వాళ్ళకూ స్వాతంత్ర మున్నది. కాని State ఖర్చుతోటి చిన్న చిన్న పనులకు వెళ్ళడం అనేది అనవసరం. ఏదో ఒక కారణంచేత, గాంధీగారి బొమ్మను ప్రారంభించడమో లేకపోతే యిదివరకు వున్న రేడియోను బాగుచేయించి ప్రారంభించడమో, ఇట్లాంటి పనులకు పోవుట చాలా అనవసరం. కనుక ఇటువంటి అనవసరపు toursను మానుకోవలసిందని మంత్రులకు మనవి చేస్తున్నాను.

" తరువాత ఈనాడు అన్ని డిపార్టుమెంట్లలోను red-tapism చాల ఉంటున్నది. ఆఫీసులలో ఒక కాగితము ఏనాడు బయటికి వస్తుందో తెలియదు. డిసెంబరులో ఇచ్చినటువంటి ఒక కాగితము, మార్చి మధ్యన బయటికి వస్తుంది, ఒక order వెంటనే చేసి తీరాలి, లేకపోతే lapse అయిపోతుందనేటటువంటి దానినిగురించి వ్రాసుకొనిన, అది 5, 6 నెలలకు ఆకాగితంబయటికి వస్తుంది, ఆ రోజుకు దానిప్రయోజనము lapse కావచ్చు. ఉదాహరణకు Lahore లో Jails Superintendent కు ఒకప్పుడు ఒక telegram వస్తే, ఇప్పుడేమి తొందరవుంది. రేపు ఉదయం చూస్తామనుకొన్నాడు. ఆ ఉదయానికి ఒక మనిషిని ఉరితీయాలి, ఆ విధంగా ఆ telegram చూడకుండా ఉరి తీశాడు. తరువాత ఆఖరులో ఆ telegram orders చూసుకొంటే, ఉరి తీయవద్దు అని వుండింది. ఈ పొరపాటుకు ఫలితంగా దానికి ఆ సందర్భంలో సూపరెంటెండెంటుకు 6

[SRI VAVILALA GOPALAKRISHNAIAH]

సంవత్సరాలు గడిచిపోయాయి. కనుక ఈ విధంగా వుంటుంది పరిపాలన ఇటువంటి ఈ red-tapism వరుసగా అన్నిచోట్ల కనిపిస్తుంది. ఈ పరిస్థితులలో efficient administration యేవిధంగా ఉంటుందని అడుగుచున్నాను. రాష్ట్రం వచ్చినతరువాత ఉద్యోగస్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దానిని నివారణ చేయడం ప్రభుత్వముయొక్క బాధ్యత అయియున్నది. మొత్తానికి పరిపాలనలో ఇప్పుడున్నటువంటి పద్ధతి చూస్తే అది ఎంతమాత్రము బాగలేదు. ఇది యేవిధముగా మారిస్తే బాగుంటుందనే ప్రశ్న వస్తున్నది. Tottenham Scheme అనేది ఒకటున్నది. అది సరిగాలేదన్నారు. దానికిముందు ఒక పద్ధతి ఉండినది. తరువాత అమెరికా పద్ధతి ఒకటి సూచిస్తే, రాజగోపాలాచారిగారు పరదేశములోవున్న పద్ధతి మనకు అక్కర లేదు, మన దేశానికనుకూలముగ మనము పెట్టుకొందాము, అమెరికా పద్ధతి మనకు అక్కరలేదు అని అన్నారు. యేమైనప్పటికి, ప్రస్తుత విధానము, మాత్రంపోవాలి. కనుక ఈ విషయాన్ని సమగ్రంగా ఆలోచించి సవరించడానికి ఒక Reorganization committee వేస్తేబాగుంటుంది. దీంట్లో non-officials అవసరం లేకపోయినప్పటికిని అనుభవమున్నవారిని అయినా వేస్తే అభ్యంతరం లేదు.

"మన ప్రభుత్వములో Education Department లో డివిజనల్ యిన్స్పెక్టర్సు అని యిద్దరు ఆఫీసర్లు వున్నారు. వీరి హెడ్ క్వార్టర్సు ఒకరికి అనంతపూరు, యింకొకరికి కాకినాడ. డైరక్టరు ఆఫీసులు పెట్టేటప్పుడు ఒక ఆలోచన జరిగిందని విన్నాము. అదేమిటంటే, హైస్కూళ్ళు అన్ని ఒక వైపునవుంటే, డివిజనల్ ఆఫీసు మరొక వైపుకు మార్చడం అయింది. దానికి నేను చెప్పేదేమిటంటే, ఎప్పుడుబడితే అప్పుడు tour చేయవలసినవారు, సంవత్సరానికి యిన్నిసార్లు అని, తన jurisdiction లో వున్న High Schools అన్నియు visit చేయాలి. ఈ ఆఫీసువీటి అన్నిటికిమధ్యగా వుంటే, schools అన్నియు ఆయనకు అందుబాటులో వుంటవి. Visit చేయటానికి వీలవుతుంది. T. A. ఎక్కువగా ఖర్చుకాదు. మన ఆంధ్ర దేశములో గుంటూరు జిల్లాలో వున్నన్ని High Schools ఏ జిల్లాలోను లేవు. ఇవన్ని tour చెయటానికి అందుబాటులోవున్న కాకినాడ నుండి ఈ ఊరిని గుంటూరు జిల్లాను అనంతపూరులో కలిపినారని వింటున్నాం. ఇది అబద్ధమైతే ఉపసంహరించుకుంటాను. ఈడివిజన్ ఇన్స్పెక్టరు ఆఫీసు కాకినాడలోనే వుంచండి. లేక ఈ అనంతపూరు నుంచి గుంటూరు జిల్లాలో హైస్కూళ్ళుఎక్కువగావున్న కారణాన ఈజిల్లాలో హైస్కూలురావాలిఅంటే, యెంత time పట్టుతుంది? T. A. ఎంత ఖర్చు అవుతుంది? శ్రమ ఎంత? ఇదంతా ఆలోచించకుండా దీనిని మార్చడమనేది మంచిదికాదు. అందువల్ల ఈ administrative set up మార్చమని ప్రభుత్వాన్ని కోరుతూ యీ కోత తీర్మానమును బలపరచుచున్నాను."

SRI G. C. KONDAIH:—"అధ్యక్షా, ప్రభుత్వమువారు administration లో కొన్ని మార్పులు తీసుకొని రావటానికి చూస్తున్నారు. ఏ మార్పులు చేసినా, administration బాగా వుండడ మనేది, చేసే టటువంటి మార్పుల మీద ఆధారపడి వుంటుంది. ఈ ప్రభుత్వముయొక్క పద్ధతి వరసగా చూస్తూవస్తే, యిది ప్రజలకు ఏ మాత్రము ఉపయోగపడ డములేదని సభ్యుల ఉపన్యాసాలవల్ల తేలుతున్నది. మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడుగాని, తరువాత యిప్పుడు వరసగా రెండు మూడు విషయాలలో కూడా ప్రభుత్వ విదానము ఏ విధంగా జరుపబడు చున్నదంటే, యిది ప్రజలకు ఉపయోగము లేనివిధంగా చేస్తున్నారు. ఇక్కడ మన ప్రభుత్వమువారియొక్క యేర్పాట్లు చూస్తేకూడా ఈ పరిపాలన రెండు భాగాలుగాచేసి నడపవలెనన్నట్టుగా కనబడుచున్నది. ఇది యెంత వరకు ఆచరణయోగ్యమైన చర్య అనేది దాన్నిగూర్చి విచారణ జరపలేదని నేను అభిప్రాయ పడుచున్నాను. కారణమేమిటంటే, ఆచరణయోగ్యమైన సూచనలు అనేకము సభ్యులు చేసినప్పటికి కూడా ప్రభుత్వము సరిగా పనిచేయడములేదని తలంచుచున్నాను. ప్రభుత్వవిధానములో red-tapism ఉంటుందని సభ్యులు సూచనలు చేస్తూ వస్తున్న విమర్శలు తీసుకొని, వాటిని పరిశీలించి, వారు చేసిన సూచనలను అమలు జరపటానికి ప్రభుత్వం ఆలోచించి జరపడములేదని స్పష్టమగుతున్నది. ప్రభుత్వ కార్యక్రమ ములు చకచక పనులు జరిగేటట్లుగాను, యే విధమైన ఆలస్యము జరగ కుండావుండే కొత్త పద్ధతిని అనుసరిస్తే తప్ప, పరిపాలన సక్రమ పద్ధతిలోకి రాదని నా నమ్మకము. ఇదివరకు అంటే, ప్రభుత్వోద్యోగులలో పైనుంచి క్రిందివరకు యెక్కడ చూచినా లంచగొండితనము red-tapisim యెక్కు వైన కారణముచేత, వీటికి యెంతో కాలమునుండి అలవాటు పడినవారై నందున, యిది యిప్పుడు రూపుమాపితేగాని ప్రభుత్వ పరిపాలన బాగుపడ దనే ధోరణిలో ప్రభుత్వము తన విధానము మార్చితే తప్ప, యిప్పుడు ప్రభుత్వమువారు తలపెట్టిన విధానము ఆచరణలోకివస్తే, అది నిరుపయోగ మవుతుందని నా అభిప్రాయము. ఇదివరకువున్న ప్రభుత్వ విధానమును బట్టి, మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు P. W- D. తనకు రెండవ శత్రువు అని శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పారు. అదే విధంగా యిప్పుడు యితర ప్రభుత్వ డిపార్టుమెంట్సు కూడా తనకు యేయే నెంబర్లుగల శత్రువులో, తెలియలేదు. ఈ red-tapism రూపుమాప టానికి ప్రభుత్వము ఒక G. O. ను issue చేసింది. ప్రభుత్వము దిన మునకొక రకమైన G. O. ను issue చేస్తున్నది. కాబట్టి యివన్నీ ఉప యోగము లేదని నా అభిప్రాయము ఈ విషయములో ప్రభుత్వము red-tapism వగైరా ప్రభుత్వ పరిపాలనలో లేకుండాచేసి, సక్రమంగా పరిపాలన అన్ని విధాలా ప్రజలకు ఉపయోగపడేటట్లుగా చేయాలంటే, ఒక Select Committee ని వేసి ఆ కమిటీ సాకల్యంగా అన్ని విష

యాలు ఒకటి, రెండు మాసాలు బాగుగా పరిశీలించి సరియైన పద్ధతిస ప్రభుత్వ పరిపాలన నడపటానికి ఒక నివేదిక తయారు చెయించాలని ప్రభుత్వాన్ని కొరుతున్నాను. ఇదివరకు పరిపాలనలో వున్న అకమకలు యేమిటొ కమిటీ వారు విచారించాలి. ఈ పద్ధతి యిదివరకు ఎన్నిసార్లు ప్రభుత్వానికి సూచించినప్పటికిని, ప్రభుత్వము సభ్యుల సూచనలు పాటించి అనుసరిస్తున్నదా అంటే, అటెమి జరగలేదు.

" ఒక విషయములో మంత్రిగారికి ఒక పిటిషను యిస్తే, అది వారు విచారణ చేయిస్తానని చెప్పి ఆ పిటిషను మీద మా ముందె విచారణ చేసి రిపోర్టు పంపవలసిందిగా మంత్రిగారు వ్రాశారు. ఇప్పటికి అది యిచ్చి రెండు మాసాలు అయింది. దాని సంగతి యేమైందో తెలియలేదు. పిటిషనుగూడా బైటికి రాలేదు. అసలు వుందో, లేక బుట్ట దాకలు అయిందో కూడా తెలియలెదు. కాబట్టి మంత్రిగారువంటి వారు దానిమీద స్వయముగా వ్రాసి విచారణ జరిపి రిపోర్టు పంపమని వ్రాసిన దానికి జవాబు లేకపావడము చాలా విచారకరంగావున్నది. నిజంగా అర్జంటుగా కావలసిన పనులున్నప్పటికిని, ఈ విధంగా మామూలుగా అన్ని కాగితాలతోపాటు పరిపాలనా విధానము జరిపితే, ప్రజలు చాలా నష్టపడే పరిస్థితులువుండే విషయాలు వుంటూవుంటవి. ఈ విధంగా ప్రభుత్వ కార్యక్రమములో అంతులేకుండా, అర్జంటు వ్యవహారాలలోగూడా ఆలస్యము జరుగుతూంటే, దీనికి red-tapism అని చెప్పాలో మరేమని చెప్పాలో అర్థము కావడములేదు. ఈ రకంగా యిం కాఎన్నో విషయాలు వున్నవి

" ఇక రెవిన్యూ డిపార్టుమెంటు సంగతి చెప్పనే అక్కరలేదు. రోజు రోజుకు రకరకాల ఆర్డర్లు రెవిన్యూ బోర్డు నుంచి వస్తూవుంటవి. ఒక రోజు యిచ్చిన ఆర్డరు యింకొక రోజు వుండదు. నిన్న ఆర్డరు రావడము, దాన్ని యివ్వాళ cancel చేశామని రావటము జరుగుచున్నది. ఇక జిల్లాలలో చూద్దామంటే తహశీలుదారు వ్రాసినదానికి మధ్య డిప్యూటీ కలెక్టరు ఒక judgment యిస్తే, దాన్ని కలెక్టరు మార్పుచేస్తూ ఇంకొక judgment యిస్తాడు. ఒకడు ఒక రకంగా ఆర్డరు యిస్తే వారి స్థానములో వచ్చినవారు దాన్ని మార్చుతారు. ఒక ఆఫీసరు ఒక రకంగా ఆర్డరు యిస్తే పై అధికారి దానికి వ్యతిరేకంగా ఆర్డరు వేస్తారు. ఇటువంటిమార్పులు రాకుండా చేయటానికి ప్రభుత్వము ప్రయత్నం చేయవలసి వుంటుంది.

"ఇక Public Works శాఖ ప్రభుత్వానికి, ప్రజలకుగూడచాలా ప్రధానమైన శాఖ అని చెప్పక తప్పదు ఇందులో వున్న విషయాలు యేవిధంగా జరుగుచున్నవో చెబుతున్నాను, వుదహరణకు ఒక చెరువు ఒక గ్రామ సమీపములోనే త్రవ్వితే, 16 అడుగుల లోతున నీరుపడ్డది. గ్రామస్థులు ఆ నీరు వుపయోగించుకోటానికి రోడ్డు వేయమని కోరుతున్నారు. కొంతవేసి నిలుపుదలకాబడ్డది. యిప్పటికి రెండు ఏండ్ల నుంచి దిట ప్రభుత్వవారి పరి

[SRI G. C. KONDAIAH] [26th March 1954

శిలనలో వున్నది. Chief Engineer Executive Engineer, Supervisor వచ్చి యింతవరకు ఆ పని పూర్తిచేయించలేదు. మీరే చేయించుకోవాలని చెబుతారు. రెండు గ్రామాలకు నీరు పారుదల కావలసివున్నది. ఆ tank విషయము P. W. Department వారు ఎత్తుకొవడము లేదు.

"ఇదేవిధంగా minor irrigation works విషయంలో కూడా చాల అలస్యములు జరుగుచున్నవి. సభ్యులు చెసేటటువంటి విమర్శలు అన్నిగూడా వివిధ డిపార్టుమెంట్లకు సంబంధించినవి. ప్రభుత్వ పరిపాలనా విధానము మార్చకపోతే, వీలులేదు. యిప్పటి పరిపాలన ప్రజలకు ఉపయోగముగాలేదు. కాబట్టి యీ విధానమును పరిశీలించి తగిన మార్పులు చేయుటకు ఒక Select Committee ని వేసి ఒకటి రెండు మాసాలలో ఒక నివేదికను తయారుచేయించి ప్రభుత్వము పరిశీలించి తగు మార్పులు చేస్తేనేగాని, ప్రభుత్వముయొక్క డబ్బు ప్రజలకు సక్రమంగా ఉపయోగపడడము లేదని నేను నా అభిప్రాయమును వెలిబుచ్చుచూ, విరమిస్తున్నాను."

* SRI D. RAMABRAHMAM:—"అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ మన ఎదుటవున్న State Administration డిమాండు చర్చించే సందర్భములో నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. పూర్వము బ్రిటిషువారి ప్రభుత్వంలోవున్న పరిపాలనా విధానము యిప్పటికికూడా సాగుతునే వున్నదని తలంచుచున్నాను. ఇప్పుడు మన రాష్ట్రములో వున్న Revenue Board పూర్వంనుంచికూడా మన నాయకులైన శ్రీ ప్రకాశంపంతులుగారు, శ్రీ విశ్వనాథంగారు, వారందరుకూడా అదేపద్ధతిలో జరుగుతున్నదని అన్నారు. Revenue Board లేకపోతేమాత్రం మన State పరిపాలన జరగదని అందరికిని తెలుసును. ఆ పరిపాలనా విధానాలను, మనకు ప్రజాపరిపాలన వచ్చినప్పటికినికూడా మార్పుచేయబడకుండా పాతపద్ధతిలోనే జరుపబడుచున్నవి. కొన్నిBoard's Standing Orders దాన్ని మార్పుచేసే ఏర్పాటుకలుగకుండా ఏ జిల్లాలోనైనా ఏ చిన్నపనిఅయినా కావలసివచ్చినప్పటికికూడా, ఈ Board's Standing Orders కొన్ని ఉంటూనేవున్నవి దానికోసం జిల్లాలలో కలెక్టర్లు I. C. S. చదువుకొన్నవారు వారి దృష్టిలో ఆ పని చేయవలసివచ్చినాకూడా యీ బోర్డుకు రావలసివస్తుంది. అయినప్పటికినీ ఆ రోజులలోగూడా అన్ని చాలా ఆలస్యములు జరుగుతునేవున్నవి. రివెన్యూబోర్డుకుపోతే, ఏ కాగితము ఎక్కడవున్నదో కనుక్కోటానికిగూడా సాధారణముగా కష్టంగావుంటూవుండేది. బహుశా శాసనసభ్యులకేగాక మంత్రిగారికికూడా కనుక్కోవడం కష్టమేనను కొంటాను. ఇటువంటి ఆలస్యాలు జరుగకుండా మార్పుచేయవలసిన అవసరంవుంటుంది. విశ్వనాథంగారికి పార్లమెంటు ప్రొశీజరు తెలుసు. ఏ మార్పులు చేయవలసిందిన్నీ ఆయనకు తెలుసు. ముఖ్యంగా రెవిన్యూబోర్డులోని వ్యవహారాలు చాలాఆలస్యముగా జరుగుచున్నవి. అంతేకాకుండా యిప్పటి రోజులలో పరిపాలనలోని డిపార్టుమెంట్సులో వుద్యోగాలు చాలా ఎక్కువై

పోయినవి. డిపార్టుమెంటులుగూడా పెరిగిపోయినవి. ఒక డిపార్టుమెంటు నుంచి మరొక డిపార్టుమెంటుకు ఒక కాగితము కదిలి వెళ్లాలంటే, దానికి అనేక ఇబ్బందులువుంటున్నవి అందులో ఉద్యోగస్థులలోనే కొన్ని పొరపాట్లు కనబడుచున్నవి. ఇప్పుడు మనకు ఆంధ్రరాష్ట్రమువచ్చింది. ఈ రాష్ట్ర పరిపాలన ఉన్నతస్థాయిలోకి తేవాలనే ఉద్దేశము పెద్ద వుద్యోగస్థులలోనే కనబడుచున్నది. అయితే చిన్నచిన్న ఉద్యోగస్థులలో యీ కార్యముచేతనే గాని అటువంటిది కనబడదు. కార్యక్రమంలోనె ముందు కొంత మార్పు చెయకతప్పదు. దానికి మనము చెయవలసిన యేర్పాటులు చాలా వున్నవి. చిన్న వుద్యోగస్థులలోనే యీ కాగితాలకు ప్రతిష్టంభన జరిగితె, ప్రభుత్వ పరిపాలన సులభంగా జరగడానికి కష్టముగా వుండవచ్చును.

" ఉదాహరణకు గ్రామ మునసబు కరణములకు యిచ్చే జీతాలు బహు కొద్ది అని అందరికి తెలిసిన విషయమె. వీరు ప్రభుత్వ పరిపాలనకు వెన్నెముకవంటివారు. వారికిజీతాలు హెచ్చుచెస్తెనేగాని పరిపాలన సక్రమంగా సాగదు. అదేవిధంగా Elementary Education బోధపరచుచున్న పంతుళ్ళకుగూడా జీతాలు హెచ్చుచెయాలి. వారు పిల్లలకు జ్ఞానబోధ చెయటానికి పునాదులువేసేవారు. వారికి జీతాలు వారికృషికి తగినట్లుగా యివ్వకపోవడం చేతనె Elementary Education చాలా వెనుకబడియున్నది. జమీందారి గ్రామాలలో గ్రామోద్యోగస్థులకు జీతాలు తక్కువగానె యిస్తున్నారు. ఉపాధ్యాయులకుగూడా జీతాలు చాలనందున, విద్య నెర్పడములో ఆ గ్రామాలలోనె కాకుండా, యితరచోట్లకూడా,వారు విద్య నేర్పడములో నిర్లక్ష్యము చేస్తున్నారు. కాబట్టి గ్రామోద్యోగస్థులు,బడిపంతుళ్లు ముఖ్యంగా పునాదులవంటివారు కాబట్టి వీరికి తగిన జీతాలు యివ్వవలెనని నా అభిప్రాయము. డిపార్టుమెంట్లను ఉద్యోగస్థులను తగ్గించవచ్చును కాని, వీరికిమాత్రం తగ్గించకుండా, యింకా హెచ్చు ఇవ్వవలసిన అవసరంవున్నది. నూతనముగా మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత మనము పిల్లలకు విద్యాబోధనవిషయములో ఉన్నతస్థాయికి వారిని ముందుకు తెచ్చుకోవలసి యున్నది గనుక, యీ పంతుళ్లకు జీతాలు వారికుటుంబపోషణకు సరిపోయేటట్టుగా ఎక్కించాలని కోరుతున్నాను. ప్రభుత్వం యీ విషయం గ్రహించాలి. జిల్లాలలో పరిపాలన సక్రమంగా సాగాలంటే, కలెక్టరు, ఆయన Personal Assistant, Deputy Collectors ల విషయములలో వారు వివిధ డిపార్టుమెంట్లకు మారుతూ వుంటారు, గనుక డిపార్టుమెంట్సులో పరిపాలనవిధానములో ముఖ్యంగా పోస్టాఫీసు మాదిరిగా పనిచెసే డిపార్టుమెంట్లుగాని, ఆఫీసర్లనుగాని తగిస్తూ, అత్యవసరముగా వుండవలసిన మార్పులు చేసి, సులభ మార్గమున ప్రజలకుపయోగకరమైన మార్పులతో ప్రభుత్వ విధానము నడిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, విరమిస్తున్నాను."

SRI M. NARAYANASWAMI:—" అధ్యక్షా, ఈ Demand మీద దాదాపు నిన్నటినుంచి మెంబర్లు మాట్లాడుతున్నారు. మా partyతరఫున

[SRI M. NARAYANASWAMI] [26th March 1954

మాట్లాడె మెంబర్ల list ను మొదటనే యిచ్చారు. ఆ list లో నా పేరు మొదటనెవున్నా అప్పటినుంచి పిలవకుండావుండి, యిప్పుడే పిలవటం అనే విషయం చాలా ఆశ్చర్యకరంగావున్నది. అంతేకాకుండా కాలవ్యవధిని తక్కువగా నిర్ణయించి, చివరకు మాట్లాడుటకు అవకాశమునివ్వడం గమనిస్తే యిందులో యేదొ కారణమున్నదని సందేహింపవలసివస్తున్నది. ఈ విధంగా Opposition party తరఫున మాట్లాడేవారికి అనసుకూలంగా అవకాశము కల్పిస్తూ, మాకు మా party కి సక్రమంగా రావలసిన time యివ్వలేదు. అందుచేత యిప్పుడైనా సక్రమంగా మాకురావలసిన time, యీ demand ముఖ్యమైనదికాబట్టి, యివ్వాలని, పూర్తిగా చర్చించుటకు అవకాశం యివ్వాలని నేను మీకు మనవిచేస్తున్నాను. దానియొక్క importance అధ్యక్షులవారు గుర్తిస్తారని ఆశిస్తున్నాను. ఈ "Heads of States, Ministers and other Headquarters Establishments" పద్దుక్రింద యింత పెద్దపెద్ద మొత్తాలను కేటాయించటంలో యీ legislature యేవిధంగానైనా responsibility వహిస్తున్నదా, యీ welfare state లో ప్రభుత్వముగాని, లెజిస్లేచరుగాని యెంతమాత్రమైనా బాధ్యత వహిస్తున్నదా ? అనేది ప్రధాన విషయము. ఇప్పుడు ప్రభుత్వము అనేక కమిటీలను వేస్తున్నారు. ఇక్కడ మనం శాసనసభలో వున్నా, Legislature కు సంబంధము లేకుండా యీ కమిటీల నియామకమునుగూర్చి బయట పత్రికలో ప్రకటనలు, వస్తున్నాయి. ఇంతకుపూర్వంవేసిన కమిటీల అభిప్రాయములను ప్రభుత్వంవారు మన్నించారా ? అయితే ఈ land reforms కు Committee ని వేసి ప్రయోజనం యేమిటి. పార్టీలకు అతీతమైన Prohibition Committee యొక్క సిఫార్సులను సూచనలను అమలు జరుపబోమని శ్రీ సంజీవరెడ్డిగారు సెలవిచ్చారు. ఆ కమిటీ అభిప్రాయములతో మాకు సంబంధములేదని బహిరంగ సభలలో వారు చెపుతూవచ్చారు. ఈ Legislature కు, యీ ప్రభుత్వమునకు responsibility వహిస్తున్న ప్రభుత్వము పరిపాలనా నిర్వహణలో యెట్టి బాధ్యతను వహిస్తున్నదో శాసనసభ్యు లందరూ ఆలోచించాలి. ఇప్పుడు land reforms కు ఒక కమిటీని వేస్తున్నారు. ఇదివరలో, Land reforms విషయంలో కమిటీలుచేసిన సిఫార్సులు వుండగా, ఇప్పుడు అమలుజరపడానికి సిఫార్సులులేవట శ్రీ కోటిరెడ్డిగారికి ఇదివరకటి కమిటీల రిపోర్టులలో అనేక recommendations వున్నాయి. అసలు మీరు వేసిన కమిటీలు అనేకము వున్నాయి. "

THE HON. SRI N. SANJEEVA REDDI:—"The Hon. Member must address the Chair, Sir, "

SRI M. NARAYANASWAMI:—" అధ్యక్షా! Land Reforms Committee ని తిరిగి వేయవలసిన అగత్యం యెందుకు యేర్పడిందో తెలియజేయమంటున్నాను. అనేక కమిటీల రిపోర్టులు ఖాతరు లేకుండా వున్నాయి. ఈ ప్రభుత్వముకూడా అదే విధానమును అనుసరించ చూస్తు

26th March 1954] [Sri M. NARAYANASWAMI]

న్నది. అందుచేతనే, యీ ప్రభుత్వ విధానము remanents of the old British regime అని అధ్యక్షస్థానములో కూర్చున్న మీరు, యింతకు పూర్వము సెలవిచ్చారు. అసలు, Assembly Members ను దగా చేయుటకే, ఇప్పుడు యీ Committee ని వేయజూస్తున్నారా ? ఇటువంటి సాకులతో యీ కమిటీలను వేసి, కాలయాపనజేసి, యీ విధంగా ప్రభుత్వం సభ్యులను, ప్రజలను మభ్యపెట్టజూస్తున్నది. ఆ విధముగా కమిటీలను legislature తో సంబంధము లేకుండా వేయటం పార్లమెంటరీ సాంప్రదాయమా ? దీనికి ఒక procedure అంటూ వుంది. ప్రభుత్వము కమిటీని వేసేటప్పుడు Assembly ఆ విషయమై పూర్తిగా చర్చించటము, ఆ కమిటీ యొక్క అభిప్రాయములను మన్నించడము, యింతవరకు వున్న కమిటీల recommendations ను మన్నించటమూ, యిది ఒక పద్ధతి అని మీద్వారా నేను మనవి చేస్తున్నాను.

"రెండవది మాకు అందజేసి నటువంటి budget copy లో 'Tribunal for Disciplinary Proceedings' అని ఒక item వుంది. ఈ Tribunal for disciplinary Proceedings క్రింద రు. 21,400/- కాక రు. 43,600/- లు అదనంగా ఖర్చు పెట్టారు. ఈ tribunal క్రింద యింత ఖర్చు పెట్టటంలో ప్రయోజనం యేమిటి, యెందుకు అదనంగా ఖర్చుపెట్టవలసి వచ్చిందని ప్రభుత్వమును నేను అడుగుతున్నాను. ఈ Tribunal ను వేయడం unconsttiutional అని Public Service Commission వారు చెప్పారు. ఇది Constitution కు వ్యతిరేకమని వారు చెప్పారు. 230 వ ఆర్టికల్ ప్రకారము, ఉద్యోగులపై corruption క్రింద నేరం మోపబడినపుడు, వారిపై చర్య తీసుకోవలసియున్నపుడు, అటువంటి వాటిని Public Service Commission కు refer చేయాలని వారిపై Commission చర్య తీసికోవాలని వుంది. అందుచేత యీ tribunal ను ఏర్పాటుచేసి,Service Commission ను లెక్కలోకి తీసుకోకుండా, దానిని ప్రభుత్వము ఒక ఆయుధంగా తీసుకొని వుపయోగించుచున్నది. తమకు యెవరిమీదనైనా యిష్టం లేకపోయినా, అయిష్టులుగా వున్నటువంటి వారిని కమ్యూనిష్టులు అని ఆరోపించి వారిపై చర్య తీసుకొనుటకు యీ tribunal ను వుపయోగించి, అవిధంగా వారిపై ప్రభుత్వము చర్య తీసుకొంటున్నది. ఈ Tribunal స్థాపన unconstitutional అని Public Service Commission వారి 1950-51 రిపోర్టులో మనవి చేశారు.

"The Government further amended the Madras Public Service Commission Regulations by which the Commission need not be consulted where the Government propose to revise the orders passed on the advice

[SRI M. NARAYANASWAMI] [26th March 1954

of the Tirbunal. These amendments virtually make the Tribunal not only a body constituted to try cases of corruption but also a duplicate Public Service Commission to advise the Government on disciplinary matters —a function which according to the Constitution is vested in the Commission. This constitutes a most objectionable violation of the Constitution. (Articles 318 and 320 of the Constitution)."

"అని చెప్పి, యీ **Public Service Commission** వారు చెబుతున్నారు. అలాగున **Constitution** కు వ్యతిరేకంగా యీ **Tribunal** ను నియమించారు. అప్పటినుంచి, **Public Service Commission** ను **practical** గా జోక్యము, ప్రమేయము లేకుండా చేస్తున్నది. ప్రభుత్వము తమకు అయిష్టులైన వుద్యోగులు సంజాయిషీ చెప్పుకొనేదానిని ఆలకించకుండా, వారిని **dismiss** చేయడానికిగాని, **suspend** చేయడానికి గాని యీ ప్రభుత్వము **Tribunal** ను వుపయోగించుకొంటున్నది.

"దీనిమీద అసెంబ్లీలో ఆనాడుకూడా చర్చలు జరిగాయి. ప్రభుత్వం దీని మీద **6** లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని మీద వారు ఏమిచేస్తారని అడుగుతున్నాను. **I.L.B. office staff** క్రింద **1953-54** లో **42** వేల రూపాయల ఖర్చు చూపించారు. ఇప్పుడు **59** వేల **5** వందలు చూపిస్తున్నారు. అదేరకంగా **1953-54** లో **district staff** క్రింద **53** వేల **9** వందలు చూపించారు. కాని **1954-55** లో **5** లక్షల **14** వేల **4** వందలు చూపించారు. అదేరకంగా **1953-54 half year** కు **62** వేలు, ఈ బడ్జెటులో **4** లక్షల **7** వందలు చూపించారు. ఆ రకంగా **1953-54** లో మొత్తం **3** లక్షల **3** వేలుంటే అదనంగా **6½** లక్షల రూపాయలు చూపించారు. ఇప్పుడు వచ్చినదల్లా ఎందుకు అదనంగా ఈ శాఖక్రింద ఖర్చుపెడుతున్నారనేదే. **1953-54** సర్వీస్ కమిషన్ రిపోర్టులో ఒక ముఖ్య విషయాన్ని వారు చెప్పారు. ఈ డిపార్టుమెంటులలో ఇష్టులను మాత్రమే వేసుకోడం జరుగుతోందని వారు చెప్పారు. **1952** లో రెండు **vacancies** ను **oral test** పెట్టి నిర్ణయించామని చెప్పారు.

"*Direct recruitment of the Commissioners of First Grade Municipalities.*—By so doing, the Government set at naught the principle of selection by competitive examination by which the successful candidates were entitled to be appointed and selected their own nominees who failed to reach the required standard at the oral test. One of the successful candidates at the oral test had participated in the National Movement and according to the policy of the Government he was enti-

26th March 1954] [SRI M. NARAYANASWAMI]

tled to preference. On other occasions, the Government had raised questions about the proper implementation of their policy of giving preferential treatment to persons who had taken part in the National Movement. In turning down the Commission's selection which included that of a candidate who had taken such part and who moreover had topped the list of successful candidates at the Commission's oral test the Government failed to respect their own policy.
అని వుంది.

"అయ్యా ఈ రిపోర్టులో oral test లో వచ్చిన ఇద్దరినీ కూడా గవర్న మెంటు త్రోసివేసి వాళ్ళకు ఇష్టంవచ్చినవాళ్లను నియమించింది."

MR. CHAIRMAN:—"How is the present Government responsible for what has happened in the previous Government?"

SRI M. NARAYANASWAMI:—ఆ రిపోర్టులో ఇంకా ఇలా వుంది :—

In 13 other cases of disciplinary action, the Government passed orders on the advice of the Tribunal for disciplinary proceedings without consulting the Commission. The Commission in its previous reports has pointed out the unconstitutional aspect of such a procedure. This constitutes a most objectionable and gross violation of the Constitution.

" ఈరకంగా Local Boards తమ మనుష్యులను పెట్టుకో డానికి దాదాపు 7 లక్షల రూపాయలు యిక్కడ కేటాయించుకోడం జరుగు చున్నది. అందుచేత శ్రీ విశ్వనాథంగారిని ఏ డిపార్టుమెంటులో ఎందరెంద రున్నారో చెప్పమని కోరుతున్నాను.'

THE HON. SRI T. VISWANATHAM:— '1953-54 లో ఉన్న వాటికంటె ఇక్కడ హెచ్చు వివరములు లేవు.

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:—"The hon. Member is talking of things relating to 1951-52, for which this House, nor any member of this House is responsible."

SRI M. NARAYANASWAMI:—"అనాడు ఆ గవర్నమెంట్ ఏ రూల్స్ ను నిర్లక్ష్యంచేసి నడుస్తున్నదో ఆ విధంగానే ఈ గవర్నమెంటు కూడా నడుస్తూ దీనిమీద యింత ఖర్చు పెడుతున్నది. అందుచేత నేను ఈ cut motion ను బలపరుస్తున్నాను."

SRI C. SUBBARAYUDU:—" అధ్యక్షా, ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతిలో విధానాలను నిర్ణయించేసే అధికారం శాసన సభది. ఆ విధానాలను అమలుజరపవలసిన బాధ్యత executive ది. అది permanent సిబ్బందితో ఈ విధానాలను అమలుజరపవలసి ఉంటుంది. కనుక ఎంత ఉత్తమమైన విధానం అయినప్పటికి ఆచరణలోకి వచ్చేప్పుడు అనుకున్న ఉద్దేశ్యంకాని, లక్ష్యాలుకాని ఫలితాలు పొందుతున్నాయా అనే దృష్టితో మనం ఆలోచిస్తే, యింతవరకు ఆ పలితాలు మాత్రం సరిగా ఉండటంలేదని అందరూ కూడా అంగీకరించవలసిందే. దానికి ఏమి చెపుతున్నారంటే మానవులు అందరూ ఒకేలాగ ఉంటారా అందుచేత ఈ లోపాలు జరుగుతూంటాయి అని చెపుతున్నారు. అందుచేత administrative set up లో ఉండే ఫలితాలను మనం అనుభవిస్తున్నాం. ఈనాడు ఉన్నవిధానం అంతా కూడా చూస్తే దీనికంతకూ కారణం ఎక్కువ centralization అనే విధానంతో ఈ ప్రభుత్వాన్ని నడిపించడంవల్ల ఆశించిన ఫలితాలను మనం పొందలేక పోతున్నాం. కాబట్టి Decentralization జరిగితేకాని ఈ కష్టాలను, ఈ నష్టాలను, ఈ దుష్ఫలితాలను మనం తప్పించుకోడానికి వీలులేదని నా అభిప్రాయం. ఇప్పుడు జరుగుతున్న విధానం చూస్తే ఈ పెద్దల్లో కూడ యివన్నీ సక్రమంగా జరగవలెనని అంటె ముందు శాసనసభా కార్యక్రమం ఆదర్శప్రాయంగా ఉండేలాగున శాసనసభ్యులు ప్రవర్తించాలి. పవిత్రమైన లక్ష్యాలకు వాళ్లు ఆదర్శప్రాయులుగా ప్రవర్తిస్తే మిగిలినవాళ్ళకు కూడా గౌరవ ప్రపత్తులు కలగడానికి వీలుంటుంది. ఈ విధానాలను నిర్ణయం చేసేప్పుడు దాన్ని నడిపేటప్పుడు ఆదర్శప్రాయులుగా ఉంటె మిగిలినవాళ్ళకు కూడా ఉత్సాహం కలుగుతుంది. అలాచేస్తే మిగిలినవాళ్ళలో కూడా ఉత్సాహం కలిగించినవాళ్ళం అవుతాం. కాబట్టి మంత్రులు కూడా అలా ప్రవర్తిస్తే చాలామట్టుకు సర్దుకుపోతాం. చాలామంది ఉద్యోగస్థులలో చాలా అసంతృప్తి ఉంది. వాళ్ళకు న్యాయంగా ప్రమోషన్లు లేకుండా బాధపడుతున్నారు. ఈ Secretariats యందు B.A. లను తీసుకోవలసినచోట్ల S.S.L.C. లను తీసొక్కచ్చి పెడుతున్నారు. అందువల్ల వీళ్ళలో ఆందోళన ఉంది. జిల్లాల నుంచి వచ్చేవాళ్ళను వాళ్ళు తీసుకుంటున్నారు

" ఉద్యోగస్తులను నియమించే విషయంలో ప్రతి ఉద్యోగినికూడా సర్వీసెస్ కమిషన్ద్వారా పరీక్ష ప్యాసయినవారినే తీసుకుంటె ఈ చిక్కులుండవు. అటువంటివి లేకుండా కొన్ని డిపార్టుమెంట్లలో వారి యిష్టంవచ్చినవాళ్ళను నిర్మించుకుంటున్నారు. Corruption విషయంలో రామమూర్తి కమిటీలో Conclusions అనే Chapter లో చివరిభాగంలో గమనిస్తే administration బాగుపర్చడానికి వీలవుతుంది.

"We realize that no system of administration can carry out its objective unless the personnel are men of honesty and integrity. The extent to which corrup-

tion has been rampant in the working of prohibition must be an eye-opener to the Government as well as the public. We cannot too forcibly urge on the Government the need to take all possible steps for seeing that a high level of integrity as well as energy is maintained by Government officers in their daily tasks of administration."

"దీనినిచూస్తే నా కొకటి జ్ఞాపకం వస్తోంది. ఒక కవి వ్రాశాడు కదా 'I hate humanity but I like individuals'. ఇదే వాతావరణం యిప్పుడువుంది. అంటే మంచివాడని నిరూపణచేసుకునేవరకు వాడు చెడ్డ వాడుగానె భావించి ప్రవర్తించి మొదటినుంచి కట్టుదిట్టాలు చేసుకుంటే యిప్పుడు వుండే లోపాలుగాని దుర్వినియోగంగాని దుర్లక్షణాలుగాని తగ్గించ డానికి వీలవుతుంది. కాబట్టి దినిని గురించి శ్రద్ధ తీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

SRI M. VEERABHADRAM:-Point of information Sir, "దీనిమీద చర్చ 12 గంటలకు ముగిస్తామని చెప్పారు. ఇప్పుడు 11·38 నిమిషాలయింది. ఇంకా Leader of the Opposition ఆ తర్వాత మంత్రిగారు మాట్లాడాలి కదా, కాబట్టి ఈ డిమాండుపై చర్చ ఎంతవరకు కొనసాగించ దలచారో సెలవివ్వ కోర్తాను."

SRI C. PULLA REDDI:—Point of information, Sir, "మనం మధ్యాహ్నం excise డిమాండు తీసుకోబోతున్నాము. ఈ పూట ఈ డిమాండు పూర్తయి Excise Demand ఈ ఉదయమే introduce చేస్తేనే తప్ప మధ్యాహ్నం 4 గంటల లోపల వోటింగ్ తీసుకోవడానికి వీలుండదు.

SRI M. HANUMANTHA RAO:—"అధ్యక్షా, ఈ డిమాండు మీద చాలామంది మిత్రులు services లో జరుగుతున్న లోపాలను గురించి interference ను గురించి చాలా points తీసుకొచ్చి చెప్పారు. నేను వాటికి పోయే ముందు ముఖ్యంగా ఈ రోజున ఈ డిమాండును తీసుకుంటే Heads of State లో గవర్నరుగారిమీద 4 లక్షల రూపాయలు గవర్నరును ఆయన Institution ను maintain చెయ్యడానికి ఆ ప్రతిష్టను 3 కోట్ల నష్టంతో మనం భరించగలమా ? సంవత్సరానికి 4 లక్షలుపైగా ఆయనకు ఖర్చుపెట్టగలమా అనే ఆలోచన లేకుండా ఖర్చు పెడుతున్నాము. అట్లాగే మంత్రుల జీతాలు రెవిన్యూ బోర్డును గురించి మన మిత్రులు చెప్పారు. రెవిన్యూ బోర్డుకు 2 లక్షలుపైగా ఖర్చవుతోంది. మంత్రుల జీతాలు తగ్గించాలనే కోరికను శాసనసభ వెల్లడించింది. అదేవిధంగా Sub-divisions అని చెప్పి జిల్లాలలో వుండే red-tapism ను యెక్కువ చెయ్యడానికి ఉపయోగించి ఒక డివిజనును యేర్పాటుచేసి దానికి కావలసిన యంత్రాన్ని యేర్పాటు చెయ్యడంవల్ల 14 లక్షలు ఖర్చవుతున్నదని ఈ లెక్కలు తెలియ

[SRI M. HANUMANTHA RAO] [26th March 1954

జేస్తున్నాయి వాటిని సర్దుబాటుచేసుకుంటే ఎంతో పొదుపుగా ఖర్చు చేసుకో వచ్చు. దాని మూలంగా ఈ రోజున ప్రభుత్వం తలపెట్టిన పన్నులను వేయ కుండానే యే విధంగా సర్దుబాటు చేసుకోవచ్చునని తెలుస్తుంది. Special Armed Police కు ఖర్చు 25 లక్షలు C.I.D. కు 38 లక్షలు ఈ విధంగా చేస్తే దుబారా ఖర్చు, అనవసరమైన ఖర్చు తగించడానికి అవకాశాలున్నాయి. జమీందార్లకిచ్చె నష్టపరిహారం వాయిదా వేయవచ్చు. ఇవన్నీ తలపెట్టక ప్రభుత్వం ఇదే పద్ధతిని కొనసాగించడానికి పూనుకున్నది. అందుచేత డబ్బు చాలక పన్నులు వేస్తామంటున్నారు. దానికి పూర్తిగా నిరసన తెలియ చెయ్యక తప్పదు. ముఖ్యంగా సర్వీసులలో ప్రభుత్వం అనేక సందర్భాలలో మేము యేవిధమైన జోక్యము కలగజేసుకోవడంలేదు అనిగాని, జోక్యము మంచికోసమే కలగజేసుకుంటున్నామనిగాని సమర్థించుకుంటున్నారు. శాసన సభా వేదిక నుంచి అనేక సందర్భాలలో అనేకసార్లు చెప్పారు. ప్రభు త్వం అనవసరంగా అనేక విషయాలలో జోక్యం కలుగజేసుకుంటోందని ఇది వరకు మేము మంత్రివర్గం దగ్గరకు డెప్యుటేషన్ రావలసివస్తే ప్రభుత్వోద్యో గులను గురించి చెప్పుకోవలసి వచ్చేది. దురదృష్టవశాత్తు ఇప్పుడా పరిస్థితి మారిపోయి ప్రభుత్వోద్యోగులు ఏదైనా మంచి పనులు చేస్తే వాటిని తారు మారుచేసే పద్ధతుల్లో వస్తున్నాము. కొన్ని ఉదాహరణలు చెప్పుతాను. Seniority list ను తారుమారు చేశారు. medical services survey departments కు సంబంధించి అనేక విషయాలు ఇక్కడకు వచ్చాయి.

"నాకు సంబంధించినంతవరకు నా నియోజక వర్గంలో ఒక సంవత్సరం లోనే భట్టిప్రోలు పంచాయతీ యెగ్జిక్యూటివు ఆఫీసరును ఆయన తన బాధ్య తను నిర్వర్తిస్తున్నందుకు, క్రింది ఉద్యోగస్థుల రిపోర్టులను చూడకుండానే ఆయనను వేసిన ఐదు మాసాలకే అక్కడనుంచి అర్జెంటు అర్డర్ల మీద ట్రాన్సుఫర్ చేశారు. మేము అసలు ఈ యెగ్జిక్యూటివు ఆఫీసర్లు అవ సరంలేదు, అధికారం అంతా సంపూర్ణంగా పంచాయతీ బోర్డుకే వుండా లని చెప్పాము. అయినా వీరిని పెట్టారు. అట్లాగే బంజరు భూముల సమస్యలలో అనేక సందర్భాలలో యీ విధంగా ప్రభుత్వం సరియైన నిర్ణయాలు చేయడంలేదని చెప్పాము.

" రేపల్లె తాలూకాలో ఒక భూస్వామి ఒక లంక భూమిని స్వాధీనం చేసుకున్నందుకుగాను రెవిన్యూ అధికార్లు ఆ పని మంచిదికాదని అతనిని ఖాళీ చెయ్యమంటే దానిమీద రెవిన్యూ బోర్డువరకు ఆయన పోవడం, రెవిన్యూ బోర్డు stay orders యివ్వడం, ఆ తర్వాత వాటిని ఉపసంహ రించుకోనడం జరిగింది. దానిమీద మంత్రిగారు, మంత్రిగారి డిపార్టు మెంటు జోక్యము కలుగజేసుకుని ఆ భూస్వామికి ఆ భూమిని పైరుతో సహా యిచ్చారు. general order అని కోటి రెడ్డిగారు చెపుతారు. General orders పేద వాళ్లకు ఉపయోగపడవు. భూ స్వాములకు, గ్రామాధికార్లకు

26th March 1954] [SRI M. HANUMANTHA RAO]

ఉపయోగ పడతాయి. ఇటువంటి జోక్యాలు అనేక సందర్భాలలో జరిగాయి. T. N. వెంకటసుబ్బా రెడ్డిగారుకూడా ఇటువంటివి జరుగుతున్నట్లు చెప్పారు. ఉద్యోగుల విధులలో కలుగజేసుకొకూడదని చెప్పారు. కోటిరెడ్డిగారు చెప్పుతూ మీరు వచ్చి ఫలానిది అలా చెయ్యండని చెప్పుతున్నారు కాబట్టి ఆ విధంగా నిర్ణయాలు చెయ్యవలసి వచ్చిందని, అన్నారు. మేమెప్పుడూ ఎవరి విషయంలోను ఆ విధంగా చెప్పలేదు. మేము వ్యక్తుల క్షేమం కోసం ఇక్కడకు రావడంలేదు. మీ దగ్గర representation చెయ్యడం లేదు అని గమనించాలి.

[At this stage Mr. Speaker resumed the Chair]

"ఈ ప్రభుత్వం Local Boards ను రద్దుచేయాలని చెప్పి తీర్మానించింది. మొట్టమొదట జిల్లా బోర్డులను రద్దుచేయాలని, శాసన సభలో అతి తీవ్రమైన వ్యతిరేకత ఉన్నాకూడా, దానిని ఎలాగో అలాగ అమలు జరపడానికి తీర్మానించారు. ఈ Local Boards లో Municipality లు కొన్ని సక్రమంగా నడుచుకోవడంలేదు. కొన్ని కొన్ని మునిసిపాలిటీలపై ప్రభుత్వం పక్షపాతం వహిస్తున్నది. విజయవాడ మునిసిపాలిటీ చైర్మన్ విషయంలో, మెజారటీ సభ్యులు ఆ చైర్మన్ పనికిరాడు అని అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు. మొత్తంమీద చైర్మన్‌కు మెజారిటీ సభ్యులు వ్యతిరేకంగా ఉన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కలుగజేసుకుని కొంతమంది సభ్యులను ఉపసంహరించుకోమన్నారు. దానితో వారు ఉపసంహరించుకోవడం జరిగింది. ఈవిధంగాప్రభుత్వం మునిసిపాలిటీల నిర్వహణవిషయంలోకూడా కలుగజేసుకోవడం జరుగుతోంది. తరువాత Revenue Board ను రద్దుచేస్తామని చెప్పి కోటిరెడ్డిగారు చాలాకాలంనుంచి చెప్తూ వస్తున్నారు. కాని Revenue Board ను రద్దుచేయడం విషయంలో యింతవరకు యే విధమైన చర్యలు తీసుకోలేదు. ఈ మునిసిపాలిటీలను సక్రమంగా నడపడానికి ప్రభుత్వం చర్యలు తీసికోవలసి ఉన్నది. Revenue Boardను సాధ్యమైనంత త్వరలో రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కొక మనవి చేస్తున్నాను. ఈ విషయమై యేమిచేయడం అనేదే ఈ మంత్రివర్గం దృష్టిలో లేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ Revenue Board ఉన్నందువల్ల అనేక చిక్కులు కల్గుతున్నాయి. రైతాంగం, సామాన్య ప్రజానీకం, అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం ప్రబలిపోతోంది. దీనివల్ల అనేక నష్టాలున్నాయి. అందువల్ల ఈ Revenue Board ను రద్దుచేయవలసినదని చెప్తున్నాను. అంతేకాని దీనిని రద్దు చేయమని చెప్పడంలో ఇంకొకటి వేరే యేవిధమైన కక్షలేదు. తరువాత ప్రభుత్వోద్యోగుల విషయంలో, వారు కమ్యూనిష్టులతో స్నేహంచేస్తున్నారని, తమ కష్టములను కమ్యూనిష్టు నాయకులకు చెప్పుతున్నారని, కమ్యూనిష్టు శాసన సభ్యులకు ఉత్తరములు వ్రాశారని, కమ్యూనిష్టు శాసనసభ్యులకు తమ కష్టనిష్టురాలను చెప్పుకున్నారని చెప్పి ప్రభుత్వోద్యోగులను వారి ఆఫీసర్లు

[SRI M. HANUMANTHA RAO] [26th March 1954

explanation లు అడగడం, వారిని dismiss చేయడం జరుగుతోంది. దీనికి అనేకమైన ఉందంతములు, ఉదాహరణలు ఉన్నాయి. కొన్ని ఉదాహరణలను మీదృష్టికి తీసుకువస్తాను. వారియొక్క కష్టములను ఇంకొకరితో చెప్పుకోడానికి ఇప్పుడు హక్కు లేదా ? ఒకరి కష్టములను ఇంకొకరితో చెప్పుకోడానికి వీలులేకపోతే ఇది ప్రజాస్వామ్యం ఎలాగవుతుంది ? దీనికి మన Constitution అంగీకరిస్తుందా? ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అయినపుడు ఈ విధంగా సామాన్య ప్రజలకు చెందిన ప్రభుత్వోద్యోగులు ఎవరితోనైనా ప్రజా ప్రతినిధులతో తమ కష్టములను చెప్పుకోవడానికి హక్కు ఉంది. మన Constitution ప్రకారంకూడా ఈ హక్కు ఉన్నా ప్రభుత్వోద్యోగులను. ఆఫీసర్లు, ప్రభుత్వం ఈ విషయములలో చాలా హింసించడం, dismiss చేయడం; జరుగుతోంది ఈ విషయమై అనేక ఉదాహరణలున్నాయి. అనేక ఉదంతాలున్నాయి. ప్రభుత్వోద్యోగులు కమ్యూనిష్టు లంటేనే ఎక్కువ భక్తితో, స్నేహంతో ఉంటున్నారని కోటిరెడ్డిగారన్నారు. మా ప్రభుత్వం యెడల కూడా భక్తి కనపర్చడంలేదు, కారణం ఏమిటో తెలియదు అని అననే అన్నారు. ఇలాగ ప్రభుత్వోద్యోగస్థులు కమ్యూనిష్టులకు ఉత్తరములు వ్రాస్తున్నారని, వారిని ప్రభుత్వం suspension లో ఉంచడం dismiss చేయడం జరుగుతోంది. వారిని అక్రమంగా హింసించడం, వారికి అన్యాయంచేయడం జరుగుతోంది. ఈ విధంగా ప్రభుత్వోద్యోగులయెడల వ్యవహరించడం బాగాలేదని మనవి చేస్తున్నాను. విద్యాశాఖా మంత్రి గారు ఇక్కడేవున్నారు. విద్యాశాఖనుకూడా పోలీస్ శాఖకు అనుబంధంగా చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. విద్యాశాఖాధికారులుకూడా వారిక్రింది ఉద్యోగులపట్ల, teachers యెడల చాలా నిరంకుశంగా ఉంటున్నారు. దీనికి ఒక ఉదాహరణ; తెలప్రోలు అనే చోట ఒక స్కూలు ఉపాధ్యాయుడు paper correspondent గా ఉంటున్నాడు. అలాగ వుంటుండగా, అతడు "ఏదో కమ్యూనిష్టుల పత్రికకు correspondent అని ఎవరో D.E.O. కి ఒక report పంపారు. దానితో వెంటనే D.E.O. ఒక తాఖీదు పంపారు. అసలు విషయం ఏమిటో తెలుసుకోకుండా, అతణ్ణి dismiss చేస్తూ తాఖీదు యివ్వబడింది. అధికారం ఉంది కదా అని చెప్పి చాలా నిరంకుశంగా ప్రవర్తించాడు ఆ అధికారి. తరువాత మా వూరిలో ఒక హైస్కూల్ హెడ్‌మాస్టరు M. Ankineedu అనే ఆయననుకూడా ఈ విద్యాశాఖాధికారులు చాలా యిబ్బందిపెట్టడం; suspend చేయడం జరిగింది. ఆయన కమ్యూనిష్టులతో స్నేహంచేస్తున్నాడనే నెపంమీద అతనిని అలా చేయడం జరిగింది. అయన ప్రపంచ ఉపాధ్యాయుల ఫెడరేషనుకు హాజరుకావడానికి అతడు ఇదివరలో స్థానిక ఉపాధ్యాయుల ఫెడరేషన్‌ను కోరాడట. ఆయనకు ప్రపంచ ఉపాధ్యాయ ఫెడరేషనుకు వెళ్లడానికి pass port వచ్చింది. అతడు ఆ Federation సమావేశానికి వెళ్లడానికి అధికారులను అడగవలసి వచ్చింది. అపుడు విద్యాధికారులు ఆయనను

26th March 1954] [Sri M. HANUMANTHA RAO]

ఉపాధ్యాయ పెడరేషనుకు ఎందుకు వెళ్ళవలసివచ్చిందో సంజాయిషీ చెప్పకో మన్నారు. తరువాత అతనిని, ఉపాధ్యాయ పెడరేషను మెంబరు అయినందుకు, ప్రపంచ ఉపాధ్యాయ పెడరేషనుకు వెళ్ళదలచుకొన్నందుకు, ఈ కారణములు చూపించి, suspend చెయడమైనది. స్థానిక ఉపాధ్యాయ పెడరేషనువారు "మీరు ప్రపంచ ఉపాధ్యాయుల పెడరేషను సమావేశానికి హాజరవుతామన్నారు, మీకొరకై pass port తెప్పించాము, అందువల్ల మీరు వెళ్ళవలసినది " అని ఆయనకు తెలియజేశారు. అందువల్ల విద్యాశాఖవారు సంజాయిషీ ఇవ్వవలసినదిగా ఆయనకుతాఖీదు పంపారు. ఈ విధంగా తాఖీదులు చాలా మందికి పంపారు. ఉదాహరణకు కావాలంటే ఎంతమందికి ఈ విధంగా తాఖీదు పంపబడిందో నాదగ్గర వారి పేర్లన్నీవున్న లిస్టువుంది. ఈ విధంగా అనవసరంగా వారికి అపకారం చేయబడుతోంది. ఈ విధంగా చాలామంది స్కూలు మాస్టర్లకు తాఖీదులు పంపబడ్డాయి. ప్రజాస్వామ్యం అంటూ ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరించడం, ప్రజాస్వామికానికే విరుద్ధమని చెప్పకతప్పదు. గవర్నమెంటు ఉద్యోగస్థులు ప్రభుత్వం కంటె కమ్యూనిష్టులంటేనే కొంచెం భక్తిగా, స్నేహంగా వారికి దగ్గరగా వుంటారని కోటిరెడ్డిగారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు యే మంచిపనైనా చేయాలనుకుని చెస్తూంటే వారిని అడ్డు పెట్టి ప్రభుత్వ పక్షంలోని వారికి అనుకూలంగా వుండేటట్లు దానిని చేయమనడం, లేకపోతే ఆ మంచి పనికి అడ్డుపడడం జరుగుతోంది. ఒకోసారి వారిని చెడ్డ పనులు చేయమని చెప్పడం, వారు అందుకు అంగీకరించకపోతే వారిని హింసపెట్టడం జరుగుతోంది. వారు చెప్పిన చెడ్డ పని చేయకపోతే కమ్యూనిష్టులని వారిననడం, లేకపోతే కమ్యూనిష్టులతో స్నేహం చేస్తున్నారని నేరారోపణ చేయడం, వారిని suspend చేయడం యిబ్బందులుపెట్టడం జరుగుతోంది. కమ్యూనిష్టులతో మాట్లాడారని, వారికి ఉత్తరం వ్రాశారని ప్రభుత్వోద్యోగులను నానా యిబ్బందులు పెట్టడం జరుగుతోంది. ఇది ప్రజాస్వామికానికి చాలా విరుద్ధమని, చాలా నిరంకుశంగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం, క్రిందటి శాసన సభా సమావేశంలో Capital విషయమై చర్చ జరుగుతూండగా బయటి ప్రజానీకం "నాగిరెడ్డి చావాలి, పుల్లా రెడ్డి చావాలి " అనే నినాదాలుచేస్తూ ఇంకా తదితర మిత్రులపైన దుమ్ము చిమ్మటం, రాళ్లు రువ్వటం, కొట్టడం మొదలైన అక్రమ చర్యలు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఆనాడేమైనా కమ్యూనిష్టుల రక్షణకు చర్యలు తీసుకున్నారా ? అని నేను అడుగుతున్నాను. ఎందుకు చర్యలు తీసుకోలేదు ? తరువాత ఈ రైతు కూలీయాత్రికుల సంగతి ఇక్కడున్న మిత్రులందరికీ తెలిసున్నదే. వారివారి కష్టములను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి, ఇంకా అనేకమైన విజ్ఞప్తులు ఈ ప్రభుత్వానికి అందజేయడానికి, వారు వేలాదిగా ఈ పట్టణానికి వచ్చారు. కొంతమంది వారిని కమ్యూనిష్టులే రప్పించారు; వారికి బంజరు భూములను ఇస్తామని వాటికి పట్టాలు యిప్పిస్తామని యింకా

[SRI M. HANUMANTHA RAO] [26th March 1954

ఎన్నో సౌకర్యములు వారికి కల్పించుతామని వారిని మభ్యపెట్టి కమ్యూనిష్టులు వారిని రప్పించారుఅని కొంతమంది మిత్రులుఅన్నారు. కాని అదేమీ కాదని నేను చెప్తున్నాను. రైతు కూలీ యాత్రికులు tickets లేకుండా వస్తున్నారని చెప్పి బెజవాడ-కర్నూలు Express నే ఆపివేయడం జరిగింది. అసలు ticketless travellers వారిలో చాలా తక్కువమంది ఉన్నారు. త్రోవలో ticket కొన్నవారినికూడా అక్రమంగా రైలులోంచి దింపేసి వారిని లాటీచార్జి చేయడంకూడాజరిగింది. ఆ సందర్భంలో చాలా మాన, ధన ప్రాణనష్టములు జరిగాయి. ప్రభుత్వం ఈ విషయంలో ఈ విధంగా అక్రమంగా ప్రవర్తించవచ్చునా ? ఈ రైతుకూలీ యాత్రవలననే ఈ Express train ను ఆపివేస్తున్నామని, Railway వారు దానిని ఆపివేశారు. ఎన్నాళ్ళనుంచో అసలు ఈ Expressని ఆపేయాలనుకుంటున్నారు. ఈ సంఘటనను నాందిగా తీసుకొని యీరోజున దానిని ఆపివేయడంజరిగింది. రైతు కూలీయాత్రలో మాన, ధన, ప్రాణనష్టంగురించి ఆలోచిస్తామని, చర్య తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు చెప్పకపోవడం చాలా ఆశ్చర్యకరంగావుంది. కమ్యూనిష్టులు రప్పించారు, కమ్యూనిష్టుల ఆధ్వర్యముననే ఈ రైతుకూలీయాత్ర సాగుతోందని ప్రభుత్వం ఇంత నిరంకుశంగావున్నది. నంద్యాలనుంచి ఒక కారు, రెండువైపులా కమ్యూనిష్టు పటకాలను కట్టుకొనివస్తూంటే, అచట స్టానికి పోలీస్ ఇన్స్పెక్టర్ ఆ కారును 3 గంటలు ఆపివేశాడు. 3 గంటలసేపూ ఆపి, ఆ జెండాలు తీసేసి మరీ, ఆ కారును నడపమన్నాడు. పోలీసులు చేస్తున్న దుష్కృత్యాలు, అఘాయిత్యాలు, ఇన్నీ,అన్నీ కావు. అలాంటప్పుడు ఇది ప్రజాస్వామికరాజ్యం ఎలాగయింది ? కాదు. ఇది పోలీసురాజ్యమే అవుతుంది. ఈ రైతుకూలీల యాత్రను నాందీగా తీసుకొని Express ను ఎపుడో ఆపేద్దామనుకున్నవారు ఈ రోజుననే ఆపేశారు. ఈ Express ను తిరిగి తప్పనిసరిగా ఎల్లకాలం నడపవలసినఅవసరం వున్నది. రైతు కూలీలు యీవిధంగా యాత్రకు వస్తున్నారు, వారి కష్టాలను మీకు విన్నవించుకోటానికి వారు వస్తున్నారని ప్రకాశంగారితో చెప్తే వారు "ఆ రైతు కూలీలను ముందుగానే మేము receive చేస్తా"మని చెప్పి నందుకు చాలా సంతోషం. మా ప్రత్యేక అభివందనాలను వారికి తెలియజేస్తున్నాము.

"ఈ గ్రామంలో వుండడానికి వీలులేదని మంచినీళ్ళుకూడా త్రాగడానికి వీలులేని పరిస్థితులు కల్పించారే ఇది పక్షపాతంకాదా అని అడుగుతున్నాను. ఈ రోజు మిత్రుడు కాసిరెడ్డిగారికి ఒక లేఖ వచ్చింది.

"ఈ జాబు అతి జరూరుగా వ్రాస్తున్నాం. ఈ ప్రాంతంలో కర్నూలు పోయినారని అయిదు మందిని అరెస్టు చేసారు. అరెస్టు అయిన అయిదు మంది నిజంగా కర్నూలు పోలేదు. మునసబుగారు పోయారు అని సర్టిఫికెటు ఇచ్చారట. కంభం S. I. స్కూలుకువచ్చి కర్నూలు పోయిన విద్యార్థులు

ఎవరు అని అడిగారట. దర్శి S. I. గురించి కాసిరెడ్డి అసెంబ్లీలో చెప్పినందుకు ఆయన ఈ విధంగా ఉత్సాహం కలుగచేస్తున్నారని నికరంగా తెలుస్తోంది. " ఇది ఒక లేఖ. రైతు యాత్రీకులు ముందుగా రాకుండా నిరుత్సాహపరచడానికి ఇబ్బందులు కలుగజేయడానికి చేయవలసినవి అన్నీ చేసి, కర్నూలునుంచి వెళ్లిన తరువాత కర్నూలు వెళ్లివస్తారా అని పెడుతున్న harassment పక్షపాతాన్ని, నిరంకుశత్వాన్ని సూచిస్తుందా, మరొకటి సూచిస్తుందా, అని అడుగుతున్నాను. ఈ విధంగా మంత్రివర్గం ప్రవర్తించతగునా? ఇక మాకు వచ్చే లేఖలను గురించి మనవి చేస్తాను. అందరూ M. L. A. లే, అందరికి సమానమైన హక్కులే వున్నాయి. కాని కమ్యూనిస్టు M. L. A. లకు వచ్చే ప్రతి ఉత్తరం censor కు గురి అవుతోంది అని ప్రతిపక్ష నాయకుడు ఇదివరకే తెలియచేసి వున్నారు. నా వద్ద కొన్ని లేఖలు వున్నాయి. అవి damaged condition లో వున్నాయి కనుక Postal వాళ్ల కవరులో పంపించారు. మూడు, నాలుగు రోజులనుంచి 15 రోజులవరకు కూడా ఆలస్యమవుతుంది చేరడంలో. ఇతరులు ఎవరైనా తెలియక, కమ్యూనిస్టు M. L. A. అని తెలియక, ఏదైనా కష్టాన్ని వ్రాసుకుంటే కొంప నిలువునా కూలిపోయిందన్నమాటే. బాపనయ్యగారికి లేఖ వ్రాసినందుకు ఒక Co-operative Inspector ను suspend చేసిన సంగతి గుర్తుకు తీసుకువస్తున్నాను. ఇక్కడ వున్నవాళ్ళందరు సమానమైన హక్కులు వున్నవాళ్లే. కాని వాళ్ల యెడల చూపిన వైఖరి వివక్షతతోకూడినదిగా వున్నది.

"నేను నరసాపురంలో జరిగిన ఉదంతం తీసుకు రావచ్చును. పుల్లా రెడ్డిగారు ఇదివరకే ఒక ఉదంతాన్ని చెప్పారు. నందికొట్కూరుతాలూకాలో Sub-Inspector ను, Circle Inspector ను telegraph orders మీద transfer చేసారు. కొన్నిచోట్ల murders జరుగుతున్నాయి. Presidents గా పంచాయితీలకు కమ్యూనిస్టులు వస్తారనే ఉద్దేశంతో జరిగిన murders వున్నాయి. అక్కడ Congress వారిని arrest చేయలేదు. నరసాపురంలో ప్రభుత్వం చేసినటువంటి ఆలస్యం మూలంగా కార్మికులకు యజమానులకు తగాదాలు వచ్చాయి. అందులో కార్మికులు నిరుత్సాహపడి కొద్దిమంది ఏదో చర్యలు చేస్తే తాలూకా, జిల్లా కమ్యూనిస్టు ఆఫీసులను search చేసి కమ్యూనిస్టు పార్టీమీద ఒక conspiracy case తయారు చేయడానికి పూనుకున్నది ప్రభుత్వం. ఉద్యోగస్థులు ఎవరైనా కాంగ్రెసుతో సానుభూతి కలిగి వుంటే వారి నెవరిమీదనైనా చర్య తీసుకున్నారా, బ్రిటిషు ప్రభుత్వంవారు మినహాయిస్తే, అని అడుగుతున్నాను. ఒక Congress office నైనా search చేసారా? దురదృష్టవశాత్తు time చాలా తక్కువగా వున్నది. అనేక ఘటనలు ఈ అసెంబ్లీలో చెప్పగలము. Handloom Advisory Board ఒకటి పెట్టారు. చేనేత పారిశ్రామికులలో రెండు పక్షాలు వున్నాయి. కమ్యూనిస్టు పార్టీతోపూర్తిగా

సహకరించి పనిచేస్తున్న సంఘం ఒకటి వున్నది. ఆ సంగతి ప్రభుత్వానికి తెలుసును. కాని Handloom Advisory Committee లో ఒక పక్షం వారి ప్రతినిధులే వున్నారు; రెండవ పక్షంవారికి ప్రాతినిధ్యం లేదు. అటువంటప్పుడు ఆ కమిటీ ఇచ్చే సలహాలు అందరికీ సంతృప్తికరంగా వుండవు అని కార్యక్రమం సక్రమంగా సాగించడానికి వీలువుండదని తెలియదా? ఆంధ్రదేశంలో అందరి సహకారాన్ని అర్థిస్తున్నాం; అందరం కలిసి పనిచేద్దాం అని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారే—ఈవిధంగా చేస్తుంటే ఎల్లా కలిసి పని చేయగలం? యాత్రికులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఉద్యోగస్థులు కమ్యూనిష్టులతో మాట్లాడితేనే కూడదు అంటున్నారు. ఉద్యోగ విధులను సరిగా నిర్వహించకపోతే తప్పని సరిగా శిక్షించండి. మేము ఒప్పుకుంటాము. కాని ఈ విచక్షణా విధానంతో పరిపాలన సాగడానికి మంత్రి వర్గమునకు బాధ్యత వున్నది--సరియైన పద్ధతుల్లో పరిపాలన కొన సాగాలి అని చెబుతూ విరమిస్తున్నాను.”

THE HON. SRI T. PRAKASAM:—“ ఈ డిమాండుమీద చాలా తీవ్రమైన చర్చ జరిపించారు మీరు. ప్రతివారు చెప్పినటువంటి ఆక్షేపణలకు జవాబు చెప్పడానికి సాధ్యం అవుతుందా అనే సందేహం నాకు ఎప్పుడూవుంది. ఈవేళకూడా అదే సందేహం వున్నది. ఇందులో ముఖ్యంగా మొదటి భాగంలో పుండరీకాక్షాచార్యులుగారు ఏదో కొంత సంభాషణచేస్తె దానిమీద తీవ్రమైన జవాబు కృష్ణమూర్తిరావుగారు చెప్పారు.

“ఆఖరుకు ఒక మాటకు అర్థం ఎట్లా వస్తున్నది అన్నదానికి Tuni రాజా సాహెబుగారు వచ్చి దాని వ్యవహారం కొంతమట్టుకు పరిష్కారం చేశారు. మీరెవరైనా మాటలాడినపుడు ఆక్షేపణలుచెప్పి ఆటంకం చేయవలెనని వుద్దేశం నాకు మొదటి నుంచీలేదు కాని ముఖ్యంగా ఆక్షేపణ చేసిన వారిలో T. N. వెంకట సుబ్బా రెడ్డిగారు మన కందరకు ఒకటి చెప్పారు. అసలు ఎక్కడ వున్నది లోపం. ఈ system లో సవరణలు కావాలని చాలామంది చెప్పిన సంభాషణలలో కనబడుతూవున్నది. స్పష్టంగా చెప్పినా చెప్పకపోయినాకూడా వారు చెప్పిన సంగతులనుబట్టి అసలు విధానం మారితేనే గాని ముందు కార్యక్రమం జరుగదనీ, ప్రజలందరికీ కష్టాలు తీర్చే ప్రభుత్వం స్థాపించడానికి వీలుకాదని చెప్పడంవలన నాకు చాల సంతోషంగా వుంది. నేను కూడా చాలాకాలంనుంచి ఆలోచించి వస్తున్నాను. ఈ విధానం ఎట్లా తప్పుతుందిరా? యెట్లా మారుతుందిరా? యే విధంగా మారిస్తే యీ దేశాన్ని బాగుచేయడానికి వీలవుతుందిరా అన్నసంగతి మొదటి నుంచీ ఆలోచిస్తూ వున్నాను. అది మీరుకూడా యే form లో వుండాలో చెబితే ఆచరించడానికి సిద్ధంగా వున్నాం. ఈ విధానం బాగులేదని అందరూ చెప్పారు. గాని ఇది ఎట్లా బాగుచెయ్యాలో ఒక్కరూ చెప్పలేకపోయారు. అసలు system అంతా కూడా మార్చవలసి వుంటుందని, సిద్ధన్న

26th March 1954] [SRI T. PRAKASAM]

గౌడు గారు చెప్పారు. ఆయనను నేను చాలకాలం నుంచి ఎరుగుదును. System అంతా మార్చివేయాలంటే ఏ విధంగా మారుస్తాం? వారు చెప్పిన దానిలో top-heavy expenditure వున్నదని చెప్పే point వున్నది. ఈ విషయం వారు క్రొత్తగా చెప్పినది కాదు. నేను సృష్టించినది కాదు. ఎప్పటి నుంచో యీ top-heavy expenditure తగ్గిపోవాలనీ, యీ system మారితే గాని ప్రయోజనం లేదని పుస్తకాల్లో వ్రాశారు. ఇప్పటికి కూడా చెబుతూనే వున్నారు. ఈ రోజు కూడా యీ system మార్చాలని ప్రపంచ reformers బయలుదేరి వున్నారు. ఈsystem అంతాతప్పు. దానిని మారిస్తేనేగాని ప్రజలకు లాభం చేకూర్చలేము అన్నారు ఈ reformers. పై నుంచి జరుగవలసినవి జరుగుతవి. లోపల నుంచి కూడా మనం పని చేస్తున్నాం. ఇవ్వాళ అంతా తీవ్రంగా ఖండించి మాట్లాడారు. గట్టిగా మాట్లాడారు. మాట్లాడండి. కాని పట్టి మాటల వల్ల యే పనీ కాదు. అసలు ఈ system మారాలంటె మనసు మారాలి. ఎవరికైనా సరే, పార్టీకైనా సరే, సిద్ధాంతానికైనా సరే, మనసు మారాలి. ప్రభుత్వాన్ని బాగు చెయ్యాలంటే మనల్నిమనం బాగుచేసుకోవాలి. Top-heavy expenditure తగ్గించాలని మాట్లాడడం ఏ విధంగాతగ్గించాలో కాగితంమీద practical గా యీ మోస్తరుగా చేస్తే బాగుంటుందని చెప్పివ్రాసినవారు కనబడరాయె! హనుమంతరావు చాలా బుద్ధిమంతుడు. తెలవైనవాడు వారంతాకూడా తెలివైనవాళ్లు, అందుకు నాకు సందేహమేమీ లేదు. Point of order వెతుకుతూ ఆక్షేపణచేసుకుంటూ వున్నాం గాని ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఒకరూ చెప్పలేదు."

SRI K. RAJAGOPALA RAO :—" Revenue Board రద్దు పరచండి."

THE HON. SRI T. PRAKASAM:—"Revenue బోర్డు కాట్రగడ్డ రాజ గోపాలరావు గారు పుట్టక పూర్వము నుంచీ రద్దుచేయాలనే వాదన వుంది. మీరు వచ్చిచెప్పిన కొత్తమాట కాదు. మీరు చేసినటువంటి సూచనలలో Revenue Board రద్దుకు యేదయినా మార్గం చూపించారా?"

SRI K. RAJAGOPALA RAO:—"ఒక కమిటీ వేయండి."

THE HON. SRI T. PRAKASAM:—" ఇంతాచేసే ఒక కమిటీ వేయడం?—ఈ సవరణలు యేవిధంగా చేసుకోవాలి అన్నదానిమీద తీవ్రంగా ఆలోచిస్తున్నారు. అసలు రెవిన్యూ బోర్డు కావాలని తీర్మానంపెట్టిన రోజులలో అది వద్దని తీర్మానం పెట్టినవారు ఆమంచర్ల కృష్ణ రావు గారు. ఆయన moderate. ఆయన శాసన సభలో వున్నప్పుడు ఈ తీర్మానం తెచ్చారు."

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—" ఆ తీర్మానము పెట్టినవారు యిప్పుడు చనిపోయినారుకూడా."

Mr. SPEAKER:—"Is it good on the part of the Members to talk across the table ? It is very bad."

THE HON. SRI T. PRAKASAM ;—" కాని గోపాల కృష్ణయ్యగారు నేనుకూడా బ్రతికే వున్నాం. రెవిన్యూ బోర్డు రద్దు చేయాలని మన రాష్ట్రం మొదటి శాసనసభ సమావేశంలో గోపాల కృష్ణయ్యగారు ఒక తీర్మానము ప్రవేశ పెట్టారు. రెవిన్యూ బోర్డు ఎత్తివేస్తే పని యెట్లా జరుగుతుందో చెప్పలేక పోయినాము. దేశములో గవర్నమెంటు విధానము మారిపోవాలనే వారుకూడా, పైనుంచి వచ్చే ప్రపంచ రిఫార్మర్సుకూడా ఈ విషయము ఆలోచిస్తూ వున్నారు.

"బంజరుభూములను సాగుచేస్తాం అన్నతరువాతకూడా టైముఅంతా పాడు చేసుకుంటారా అందరుకలసి పని ఏలా జరుగుతుందో యోచించవలెను. వెంకటేశ్వర్లుచాలా బుద్ధిమంతుడు. గట్టివాడు, మెత్తపడలేదు. మెత్తపడవలసిన సమయం వుంది, అందుచేత ఇపుడు మీరుచేసే ఆక్షేపణలు పోలీసువాండ్లను గురించి చేస్తారు. అలాగే ప్రతి item తీసుకొని ఇది దండగ అంటారు. దానిని follow చేసి ఒక మార్గము చూపవలెను. మీరు ఏమో అతట్టు చెప్పవలసిన సంగతి చెపుతూ ఉన్నారు. ఈ తట్టువారు ఏమీ లేనిదానికి ఎందుకు ఇంత ఆవేశం అని అంటున్నారు. వాస్తవంలో పోలీసువాండ్లు అవసరంలేదు. పైవాండ్ల సహాయం లేక ప్రజలు అక్కడక్కడివారు అక్కడ స్వయం శిక్షణక్రింద కార్యక్రమం అంతా నడిపించుకొనవలసిన సమయంలో అన్ని వదలివేసి ఈ విధముగ టైము అంతా వృధాగా పాడుచేసుకొంటూ ఉన్నాము. ఇది ఉపయోగంగా పనిచేయడంలేదు. ఈ ఖర్చులు అంతా తగ్గించవలెనంటే నేను అన్ని విధముల తగ్గించవలెనని అనే వాడనే. ప్రజలు వాండ్ల ఇండ్లలో కూర్చొని, వాండ్ల గుడ్డలను వాండ్లు నేసుకొని, వాండ్ల తిండిని వాండ్లు పండించుకొంటూ సుఖజీవనం చేయవలెననే వాండ్లలో నేను ఒక్కడను. అందుచేత ఇపుడు మీకు చెప్పవలసినది ఏమి లేదు. గాని అన్ని విషయాలలోకూడ మాతో ఏకీభవించి అందరు కలిసి ఒక మార్గం ఏర్పరచి, ఈ ప్రజల కార్యక్రమమును నడిపించవలెననే వాడిని నేను. ఇపుడు అనేక విధములు అయిన ఆక్షేపణలు చెప్పారు. మారుటేరు, నర్సాపురం పొయ్యాను. అచ్చట నాకు అర్జీలు ఇచ్చారు. నేను ఏమి ప్రోత్సాహము చేయలేదు. పోలీసువాండ్లను యెవరికి వ్యతిరేకముగ ప్రోత్సాహము చేసేవాణ్ణుకాదు. పబ్లికుగా ఏమనిషినైనా దౌర్జన్యంగా ఎందుకు పనికిరాని వాణ్ణిగ చేస్తే, ఆత్మశక్తి ఉండవద్దా అని బహిరంగంగా చెప్పాను. అదే పాయింటును ఇప్పటికిని తీసుకొనివస్తారు. ప్రత్యేకంగా కూర్చొని, ఆలోచించుకొని, బ్రహ్మాండంగా ఒక శాసన సభ్యుడు అదేపాయింటు ఎత్తి చెప్పితే ఏమి చేస్తాము.? అదే మళ్ల మీరు పాడుచు కుంటూ ఉంటే ఏమి ప్రయోజనం ? అందుచేత మిమ్ములను నేను కోరేది ఏ కారణంచేతనైన ఏమి, దైవీకం వల్లనైతనేమి మనుష్యయత్నం వల్లనైతేనేమి బ్రహ్మాండంగా కట్టుకొని

26th March 1954] [SRI T. PRAKASAM]

వస్తున్నాము. ముందు జరుగవలసిన కార్యక్రమం అందరు పూనుకొని జాగ్రత్త చేస్తేగాని ఎవరికి ఉపయోగముకాదు.

"నేను యీ మధ్య పోయివచ్చి చూచిన స్థలములలొ రెండు బావులున్నాయి. ఒక బావిలో నీళ్లు తోడెందుకు ఏర్పాటు చేశారు. రెండవబావికి పాచిపట్టి ఎందుకు పనికి రాకుండా పోయింది. రెండవ బావి వద్దకు పొయ్యాము. ఏదో పంపు తెచ్చుకొని ఎలక్ట్రిసిటితో పనిచేస్తూ ఉన్నారు. నీళ్ళు ప్రవాహంగా వస్తుంది. దానితో అతను సద్దలు మిగిలినవి అన్ని పండించుతాడు. నీకు కుటుంబానికి ఎంతకావలెనని అడిగాను. పదముగ్గురకు కావలసిన పంట పండించుకొంటూఉన్నానని చెప్పాడు. మీరు నేను వ్యర్థులైపోతూఉన్నాము.

"గందరగోళం పడి పాడుచేసుకొంటామా అనే ఆలోచనలొ ఉన్నప్పటికిన్ని ఇంత దూరము కట్టుకొని వచ్చాము. కొద్ది కాలం చేసుకొంటాము అనే ఉద్దేశమే. ఏమి బేదములేకుండా అందరు ప్రజలకు సేవచేసి వాండ్లు వచ్చే నమ్మకం నాకు ఉన్నది.

"అందుచేత, మనకు అనేక విధాలైన బుద్ధి, విశెషాలు వున్నాయి. ఇవి ఎవరికీ లోపంలేదు. ఇటొ, అటొ, పనులన్నీ ఇంతవరకు చేసుకుంటూనే వస్తున్నాం. ఈ demand విషయంలో, నేను ఇంతదూరము చెప్పుతానని, అనుకోలేదు. కొంచెము జాగ్రత్తగా, చూచుకొని, ఒకరికొకరు, తోడ్పడటానికి చేస్తే, ఏవిధమైన కష్టాలు లేకుండా, ఒక దారికి వస్తాం. Time గూడ అయిపోయింది. దీనికి ఆక్షేపణ పెట్టకుండా demand ను pass చేయండి."

SRI P. VENKATESWARLU:—"Point of order Sir, ఉపాధ్యాయులను గురించి జరిగిన పూర్తి వివరాలు మాదగ్గర వున్నవి. చూడవచ్చును. ఈ ఉపాధ్యాయులకు, ఎలాంటివీ ఏమీ, జరుగకుండా—వారి ఉద్యోగాలు వుంటాయని—ప్రభుత్వం, హామీ యివ్వగలదా ?"

THE HON. SRI T. PRAKASAM:—" ఇప్పుడు చెప్పినదంతా, వృథా అయిపోతుందని—వెంకటేశ్వర్లుగారు, అనుకుంటున్నాడా ? ఎక్కడ అన్యాయం జరుగుతుందో, అక్రమం జరుగుతుందో తెలుసుకొని, లొంగ తీయడానికి ప్రయత్నించాలి. ఇప్పుడేచెప్పు ఇప్పుడేచెయ్యి–అనిఅంటే, తేలేపని గాదు మీరు చెప్పింది. నేను విన్నాను. ఎప్పటికప్పుడు చెబుతూనే వున్నాను. విచారణ చేయవలసిన సంగతులు ఎన్నో వున్నాయి. Time పెట్టుకొని పని చెయ్యాలి. అందుకు మీరు అంతా తోడ్పడాలి. లేకపోతే ఒక విచారణా కాదు. ఒక అర్థరూ రాదు. ఫలితమూరాదు. ఇప్పుడు చెప్పిన మాటలన్నీ వృథా అయిపోతవని, మామూలు ప్రకారమే, పనులు జరిగిపోతూవుంటాయని, అనుకోకూడదు."

MR. SPEAKER :—"I am now putting the cut motion to the vote of the House."

The question is :—

"That the allotment of Rs. 40,59.000 under Demand IX—Heads of States, Ministers and Headquarters staff, be reduced by Rs. 100"

The motion was lost.

MR. SPEAKER :—"The question is :—

"That the Government be granted a sum not exceeding Rs. 40,59,000 under Demand IX—Heads of States, Ministres and Headquarters Staff."

The motion was carried, and the grant was made.

DEMAND II—STATE EXCISE DUTIES.

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO :—Sir, on the recommendation of the Governor, I move:—

"That the Government be granted a sum not exceeding Rs. 38,16,700 under Demand II—State Excise Duties."

అధ్యక్షా ! " **1954-55** బడ్జెట్ సంవత్సరానికి రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీల డిమాండ్ క్రింద రూ **38,16,700** ల మొత్తాన్ని ప్రభుత్వానికి మంజూరు చేయ వలసిందిగా గౌరవనీయులైన సభ్యులను సవినయంగా కోరుతున్నాను.

"మద్యపాన నిషేదం మన జాతీయ ఉద్యమంలో ముఖ్యమైన కార్య క్రమం. మన జాతీయ ఉద్యమం కేవలం రాజకీయమైనదే కాదు. సమా జంలో చెలామణీ అవుతూవస్తున్న అనేక అరిష్టాలను నిర్మూలించటం మన ఉద్యమపు విశిష్టత.

"**1937** లో కాంగ్రెసు మొదటిసారిగా, మద్రాసురాష్ట్రంలో అధికారంలోకి రాగానే-ముందు ఒక జిల్లాలో మద్యపాననిషేధాన్ని అమలు జరిపింది. తర్వాత నిషేధం మూడు జిల్లాలకు విస్తరించబడింది. కాని కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా నిచ్చాక **1944** లో నిషేధం ఉపసంహరించబడింది. **1946** లో మళ్ళీ కాంగ్రెసు ప్రభుత్వం యేర్పడ్డాక—**1946** వ సం॥ అక్టోబరు **1** వ తేది. నుండి **8** జిల్లాల్లో తిరిగి మొత్తంమీద నిషేధం క్రమేపి యితరజిల్లాలకు విస్త రించబడింది. విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల యేజెన్సి ప్రాంతాల్లో తప్ప మిగతా జిల్లాలన్నిటిలో నిషేధం సంపూర్ణంగా **1948** వ సం॥ అక్టోబరు **2** వ తేదికి అమలు జరుపబడింది.

26th March 1954]

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

వైద్యకారణాలకు, మందుల తయారీకి, పారిశ్రామిక, మత అవసరాలకు మాత్రం "లైసెన్సు" మీద మద్యం అనుమతింపబడెడి. చాలా ప్రాంతాల్లో బెల్లం తయారీకి, కొన్ని ప్రాంతాల్లో పానీయానికి తీపికల్లు గీతకు అనుమతి ఇవ్వబడింది. అంతర్జాతీయ ఒడంబడిక ననుసరించి, నల్లమందును పూర్తిగా నిషేధించాలని నిర్ణయించబడింది. కాని ఇందువలన చాలా యిబ్బందు లున్నవని అనేకమైన విజ్ఞప్తులు రాగా, ఆంధ్ర ప్రభుత్వం ఆ విధానాన్ని నిలిపి వేసింది. 1952 వ సం॥ అక్టోబరు 1 తేదిన ఉన్న కోటా ప్రకారమే నల్లమందు వినియోగం అనుమతింపబడింది. "

SRI C. V. K. RAO:—"Sir, there is a rule in parliamentary procedure that a written speech should not be read. "

THE HON. SRI N. SANJEEVA REDDI:— "It is a right of a Minister to make a statement of facts and figures. Evidently the hon. Member does not know it."

THE HON. SRI. S. B. P. PATTABHIRAMA RAO.— " Not that I am not aware of the existing rules and the rights a Minister has. I thought I would be safe if I read. In fact I have written what I feel and I am reading it.

నీరా:—నీరా పానీయంగా మంచిది. దానితో బెల్లం తయారు చేయ వచ్చు. దీనికి అనుమతిస్తే, మాజీ గీత పనివాండ్రకు మళ్ళీ జీవన వసతులు యేర్పడుతాయి అనే ఉద్దేశ్యంతో కొన్ని ప్రాంతాల్లో కొన్ని షరతులనుపెట్టి ప్రభుత్వం నీరాకు అనుమతించింది. ఇప్పుడు రాష్ట్రంలో అన్ని ప్రాంతా ల్లోనూ నీరాకు ప్రభుత్వం అనుమతిస్తోంది. మాజీ గీత పనివాండ్రు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేస్తారని, ప్రభుత్వం చేసినది పొరబాటు అనే విమర్శకు తావివ్వరని ఆశిస్తున్నాను.

మద్యపాన నిషేధానికి సంబంధించిన కొత్త విధానంలో ముఖ్యంగా చెప్ప వలసిన విషయం, యికనుంచి పంచాయితీలు అంటే గ్రామ ప్రజలే ఈ విధా నాన్ని అమలు జరుపుతారు. మద్యపాన నిషేధం అధికారుల ప్రమేయంవలన పూర్తి ఫలాన్నివ్వలేదని కొందరు విమర్శ చేస్తున్నారు. ఇక అట్టి విమర్శకు వీలులేదు. ఈ కొత్త విధానం నిజానికి మనకందరకూ పరీక్షాసమయం. మద్య పాన వ్యతిరేకులకు ముఖ్యంగా యిది బాగా యోచించాలసిన సమయం. కొత్త విధానాన్ని యిక అమలు జరిపేది ప్రజలే కాబట్టి, ఆ విధానం నెగ్గేట్టు చూడాలి. చిత్తశుద్ధితో పనిచేస్తే, యిది దుస్సాధ్యం కాదు.

గ్రామ పౌరులపై గ్రామ ప్రజలకుండే ప్రాబల్యం వేరు. వారిపై అధికారి కుండే ప్రాబల్యం వేరు. అధికారం పరస్పర గౌరవాన్ని, విశ్వాసాన్ని, నెల

[26th March 1954

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

కొల్పదు. ఈ అవరోదం యిప్పుడు తొలగిపోతుంది. కాని అదికార ప్రవృత్తి ఒక్క అధికారులకె కాదు ఉండేది. ఈ అవకాశాన్ని ప్రజలు తమ అధికారానికి విని యోగించుకొకూడదు.

ప్రజలు యిక ప్రభుత్వాన్ని పదే పదే విమర్శించే కుతూహలాన్ని తగ్గించుకొని, నిజమైన బాధ్యత వహించగలరని, అధికారులు విఫలమైనచోట వారు విజయవంతులు కాగలరని నేను నమ్ముతున్నాను.

ప్రజాభిప్రాయానికి మించిన బలం యే అధికారానికి లేదు. ప్రజల నైతిక వుత్తేజానికి, స్వయం శక్తికి. కార్యదక్షతకు, ఇది గొప్ప అవకాశం. ఎవడు త్రాగుబోతో, యెవడు అక్రమంగా కల్లు తయారు చేస్తున్నాడో, పల్లె ప్రజలకు తెలియకుండా ఉంటుందా? కాబట్టి ఇదివరకులాగా అదేదో త్రాగుబోతుకు, అధికారికి మధ్య సమస్య, మన కెందుకు అనే నిర్లిప్తతకు యిక ప్రజలు అంటిపెట్టుకొని ఉండకూడదు. ఏమూల పగులువున్నా, గోడకంతకూ ముప్పే. అలాగే యే వ్యక్తి పతనమైనా, సమాజపు ఔన్నత్యం యావత్తుకూ భంగమే అని గ్రహించాలి. ప్రజా స్వామ్యమంటే, అధికారులు నిర్వహించే ప్రాతినిధ్య వ్యవస్థ కాదు. ప్రత్యక్షంగా ప్రజలు నిర్వహించుకొనగలిగిన ఉత్తమ సంస్థ అని ప్రజలు నిరూపించాలి. అదీగాక, ఈ యేర్పాటువలన పంచాయితీల ఆదాయము ఎక్కువవుతుంది. ఇంతవరకు నిషేధ కార్యక్రమాన్ని కొన్ని ప్రాంతాల్లో పోలీసు శాఖ, కొన్ని ప్రాంతాల్లో సహకార శాఖ, మరి కొన్ని ప్రాంతాల్లో మద్యనిషేధశాఖ నిర్వహిస్తున్నాయి. త్రాగుడలవాటు పడ్డవారికి పునరావాసానికి, ఉద్ధరణకు, వినోదానికి, విజ్ఞానానికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు జరుపుతోంది. నిషేధ కార్యక్రమం పూర్తిగా జయప్రదం కాక పోయినప్పటికి మొత్తంమీద ఫలితం ప్రజలకు శ్రేయోదాయకం అనే విషయంగురించి అనుమానం లేదు గదా. పల్లెల్లో గృహకల్లోలాలు సమసిపోయినాయి. దుబారా ఖర్చు తగ్గింది. స్త్రీలపట్ల పురుషుల గౌరవం హెచ్చింది. ఆర్థికస్తాయి పెరిగింది. ఋణభారం తగ్గింది. అక్కడక్కడ కొద్ది పొలం, పుట్ర, నగ, నాణ్యం, వగైరా ఆస్తులు సంపాదించుకుంటున్నారు. మంచి ఇలా వుంది. చెడూ విశేషంగానే వుంది. అధికారుల్లో లంచ గొండితనం విపరీతమైంది. అక్రమంగా మధ్యపానీయాన్ని తయారుచేయటం, తాగటం అలవాటైంది. శాసన గౌరవం సన్నగిల్లింది. ప్రభుత్వాదాయం తగ్గింది. ప్రభుత్వ ఖర్చు పెరిగింది. ఇవన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇటీవల ఒక కమిటీని నియమించింది. రామమూర్తి కమిటీ రిపోర్టు అందరకూ తెలిసిందే, దాన్నిబాగా పరిశీలించిన పిమ్మటగాని, ప్రభుత్వం అభిప్రాయాన్ని వెలిబుచ్చ జాలదు. యిప్పుడు జాగ్రత్తగా పరిశీలుస్తున్నాం. యిక్కడ నేను స్వయంగా ఒక మాట చెప్పాలి. వారికిచ్చిన స్వల్ప వ్యవధిలో ఎంతో కష్టించి పనిచేసి ఒక నివేదికను తయారుచేసి యిచ్చిన శ్రీ రామమూర్తి కమిటీ సభ్యులకు, శ్రీ రామమూర్తి

26th March 1954]

[Sri S. B. P. PATTABHIRAMA RAO]

గారికి నా ధన్యవాదములు. వారిచ్చిన సూచనలలో ప్రజలలో వివాదగ్రస్త మయిన వాదోపవాదాలు చెలరెగిన వనుకొండి. అయినా, మనమంతా జాగ్ర త్తగా, ఓపికతో పరిశీలించాలని మనవి చెస్తున్నాను. దీనికోసం, ప్రత్యేకం వచ్చే సెషన్సులో ఒక రోజు ప్రత్యేకించుతాం. ఓపెన్ మైండ్‌తో సమగ్రంగా చర్చించవచ్చు. నిర్ణయాలు చెయవచ్చు. ఆ అవకాశం వుంది.

మద్యపాన నిషేధం సరిగా సాగటం లేదనటం ఒకటి. అది ప్రజకేమీ వుపయోగపడేటట్లు లెదనటం వేరొకటి. **1944—45** లో తెలుగు జిల్లాల ఎక్సైజ్ రివిన్యూ సుమారు రూ. **3,84,82,349** లు. **1952—53** కు సుమారు రూ. **11,02,755** లు. ప్రజలకు ఆర్థికంగా మేలు కల్గిందా, లెదా అను శంకలు, నిజం గ్రహించాలనె ఆశక్తి లెకపోవటంవల్లనె అని ఈ అంకెలు నిరూపించగలవు.

మద్యపాన నిషేధాన్ని అమలు జరిపే విధానాలు, పరిస్థితులబట్టి మార వలసి వచ్చినా, అసలు లక్ష్యాన్నే మరచిపొకూడదు. ఈ సందర్భంలో వాద వివాదాలు, పోటీలు అంతగా అవసరం లేదు. వాదాసక్తులు, తర్క పండి తులు, యింకా ఒక నిర్ణయానికి రాలేక పోవచ్చుగాని, మద్యపానం యెంత చెడో అనే విషయంగురించి ప్రజలకు మటుకు శంకలేదు. యేది యెలా వున్నా, కల్లు గీత పనివాండ్రకు కలిగే యిబ్బందులను నిర్లక్ష్యం చేయ కూడదు. వారికి తగిన జీవన వసతులను చూపాలి. ఆ బాధ్యత అందరిపై వున్నది. కాని వారికిబ్బంది కలిగిందని, మద్యపాన నిషేధాన్నే రద్దుచేయ మనటం న్యాయం కాదు. వీరికి యిటువంటి, జీవికకోసం మద్యపానంలో లక్షలాది కుటుంబాల సుఖ శాంతులను ముంచేయటం ధర్మంకాదేమో బాగా ఆలోచించండి. కార్యక్రమాలవలన కొంత మందికి లాభం, కొంత మందికి నష్టం. మొత్తం సమాజ శ్రేయస్సే మనకు త్రాసుగా వుండాలి. నష్టపడే వారికి మరొక గౌరవ ప్రదమైన జీవికను చూపాలి. లేకపొతే అనేక సంఘ ర్షణలకు దారితీస్తున్న నేటి శిథిల సమాజాన్ని మనం యెన్నటికి సంస్కరించ లేము. కొత్త సమాజాన్ని ఎప్పటికి నిర్మించలేము. ఈ సత్యాన్ని అందరం గమనించి, శాంతి సహనాలను అలవరచుకొని, వుద్రేకాలను తొలగించు కుందాం. చిత్త శుద్ధితో ముందుకు సాగిపోదాం.

అందుకనియే గీతపనివారికి వృత్తి కల్పించేందుకు యిప్పుడు ప్రభుత్వం బాగా యోచనచేసి "నీరా" పానీయాన్ని చెట్లనుంచి తీయడానికి అనుమతించింది. దీనివల్ల గీత పనివారి కందరికీ వృత్తి కల్పించాం. అయితే దీనిని దుర్వినియోగం చేయవద్దని వారిని కోరుతున్నాను. ఆ ప్రకా రము నాకున్న నమ్మకాన్ని వారు క్రియా రూపంలో ధృవపరుస్తారని ఆశిస్తు న్నాను. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. ఇటీవల బహుశః మద్యపాన నిషేధంగురించి చెలరేగినంత తీవ్ర వివాదం యింకే విషయం

[26th March 1954

[SRI S. B. P. PATTABHI RAMA RAO]

గురించి రాలేదనుకుంటాను. అంతటితో ఆగక కొంతమంది తీవ్ర చర్యలకు కూడా పూనుకుంటున్నారు. ఇదేదో మనం సిద్ధాంత రాద్ధాంతాలతో గల్లంతు చేయవలసిన విషయం కాదు. ఇది కేవలం ప్రభుత్వాదాయానికి సంబంధించిన సమస్య కాదు. మన ప్రజాస్వామ్యానికి కూకటి వేరైన గ్రామ వ్యవస్థ బాగోగులకు, జీవన్మరణాలకు సంబంధించిన సమస్య. తిండికి, గుడ్డకు చదువుకు, నోచుకోనటువంటివారు త్రాగుడును విడనాడలేకుండా వున్నారంటేనూ, త్రాగేవాళ్లను కల్లు త్రాగనీయండి అని నినాదాలు చేస్తున్నారంటేనూ మన విలువలు ఎంత భయంకరంగా, వికృతంగా వుంటున్నవో తెలుస్తుంది. త్రాగుడు కొందరికి విలాసం, కొందరికి నిషేధం. కాని చాలా మందికి అలసటను, అశాంతిని మరచిపోవటానికి త్రాగుడు సాధనం. ఈ సందర్భంలో అత్యంత ముఖ్యమైన విషయం యిదే. సాయంకాలమయేసరికి పాటక జనం, కల్లు పాకల చుట్టూ యెందుకు ముసురుకుంటారు ? త్రాగుబోతులని మనం ఖండించవచ్చు. త్రాగుడు వారి స్వేచ్ఛ అని కొందరు నాదం చేయవచ్చు. ఈ ఖండన, సమర్థనల్లో నిజం కాస్తా మరుగుపడిపోతోంది. నిజాన్ని గ్రహించనంతవరకు సమస్యలు యెలా పరిష్కరింపబడగలవు ? త్రాగుబోతు జీవితం ప్రతి క్షణం పెనుగులాట, దారిద్ర్యం, అజ్ఞానం. ఈ దుర్భరవేదనను చల్లార్చుకొనటానికి అతను ముంత కోసం పరుగెత్తుతాడు. నిజానికి ఈ విష వృక్షానికి ఆవేదన తల్లి వేరు. దానిని నిర్మూలించాలి. ఆర్థికంగా అభివృద్ధి తేవలసిందే. కాని అంత మాత్రాన చాలదు. ఆర్థికంగా బాగా వున్న దేశాల్లోనూ త్రాగుడు పాతుకుపోయివున్నది. కాబట్టి కేవలం జీవనసాయి పెరిగినంత మాత్రానే, సమస్యలు పరిష్కారం కాగలవు అని నమ్మేవారుమటుకు మానవ ప్రకృతి అనే సమస్యను సంపూర్ణంగా చూడక, ఏదో ఒక భాగాన్నే చూడగలుగుతున్నారని చెప్పాలి. ఇలా యెవవారు సమస్య యొక్క యేదో భాగాన్ని చూసి, నిర్ణయాలకు రావటం అలవాటు కాబట్టే, అడుగడుగున సంఘర్షణలు తప్పేటట్లు లేదు. వ్యక్తి యొక్క అంతరస్థాయి వృద్ధి చెందాలి. అందరకు అనుకూలంగా వుండాలి మన కార్యక్రమాలు. కాబట్టి మద్యపానాన్ని నిషేధించటమా, సమ్మతించటమా అనే దానికన్న యెక్కువ ముఖ్యమైనట్టి దారిద్ర్య అజ్ఞాన సమస్యను పరిష్కరించటానికి మనం పూనుకోవాలి. దానికే ఈ ప్రభుత్వం కృషిచేస్తున్నది. మీ సహకారముంటే లక్ష్యాలు సాధ్యం అవుతాయి.

సమస్యలలో సంక్షోభ పడుతున్న మనుష్యుని సంగతి కాదు, నిజానికి మన మనస్సుకు పట్టేది. మన సిద్ధాంతాలు నెగ్గుతాయో లేదో అనేదే ముఖ్యంగా మన లక్ష్యం కాకూడదు. ఈ దృష్టిని మనం త్యాగం చేయగలిగితే, దానికి మించిన త్యాగం లేదు. అప్పుడు మనం యేమి చేయగల్గినా, చేయలేక పోయినా, వున్నదైన్యానికితోడు కొత్త దైన్యాన్నిమట్టుకు ప్రజలపై కురిపించం.

26th March 1954]

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

మీ సహకారాన్నిచ్చి, మనం అంతాకలసి నూతన రాష్ట్రాన్ని పటిష్ఠంగాను, ఉత్కృష్టంగాను చేయడానికి ప్రయత్నించుదాం. మీ పూర్తి సహకారాన్ని యండి. సమగ్రంగా చర్చించి డిమాండును బలపరచమని కోరు తున్నాను."

SRI T. NAGI REDDI:—" మంత్రిగారు తమ ఉపన్యాసములో, ఒక చిన్న విషయము చెప్పారు. దీనికొరకు ప్రత్యేకంగా ఒకరోజు కేటా యించి, ఆ రోజు దీనిని సమగ్రంగా చర్చించి నిర్ణయించుకొందామని అన్నారు. అయితే, ఆ విధంగా ఒక రోజు కేటాయించి, ఆ రోజున అసెంబ్లీచేసినటువంటి నిర్ణయాన్ని ప్రభుత్వము తప్పకుండా అమలు పరుస్తుందనె హామీ ఇస్తారా ? ఆ రోజు ఎప్పుడు నిర్ణయించాలని అనుకొన్నారో తెలుపుతారా ?"

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:— " రిపోర్టు పరీక్ష చేసిన తరువాత నిర్ణయం చేస్తాము."

SRI T. NAGI REDDI:— " బహుశా ఏప్రిల్, మే ప్రాంతములో మనము మరల meet కావచ్చును. అప్పుడు రామమూర్తిగారి కమిటీ రిపోర్టును మనము చర్చిస్తాము. చర్చించి, అసెంబ్లీ ఒక నిర్ణయము ఇస్తుంది. ఏదో ఒక నిర్ణయానికి రాక తప్పదు. ఆ నిర్ణయాన్ని ప్రభుత్వము తప్పకుండా అమలు పరుస్తామనే హామికూడ మంత్రిగారి ఉపన్యాసములో ఇచ్చారా ? ఎందుకు అడుగుతున్నానంటే, సాధారణంగా non-official day నాడు అసెంబ్లీ ఒక తీర్మానము చేస్తే, ఆ తీర్మానాన్ని ప్రభుత్వము recommendation గా తీసుకోవడం అలవాటుగా నున్నది. కనుక ఆవిధముగా కాకుండా, ఇది ఒక ప్రధానమైన సమస్యకాబట్టి, దీనిమీద ఒక రిపోర్టు వచ్చింది కాబట్టి, ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించుటకు ప్రభుత్వము ఒక తేదికూడ కేటాయిస్తున్నది కాబట్టి, అసెంబ్లీ దీనిని చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వము తప్పకుండా అమలు పరుస్తామనే హామీ ఇవ్వవలసియున్నది. కనుక మంత్రిగారు చెప్పినది హామీగా తీసుకో వచ్చునా ?"

THE HON. SRI T. PRAKASAM:—"హామీగా మీరు యేదీ తీసు కోకూడదు. ఒక మాట చెప్పుతున్నాను. మంత్రిగారు చెప్పవలసిన విషయా లన్ని చెప్పారు. ఆఖరుకు వచ్చినప్పుడు ఆ మంత్రిగారు హామి ఇస్తారా అంటే ఇంతమంది మేము ఇక్కడ కూర్చొని ఉంటే ఆ హామి ఎట్లా ఇస్తాడు? మీరు ఎట్లా తీసుకొంటారు? అన్ని విషయాలు చెప్పి ఎక్కడ అగవలెనో అక్కడ ఆగాడు."

[26th March 1954

SRI K. GOVINDA RAO:—"అద్యక్షా, ఆంధ్ర దేశములో కొన్ని కొన్నిచోట్ల నిరా ప్రవేశపెట్టినవిషయం అందరికి తెలిసినదే. అటువంటప్పుడు, అక్కడ successful గా పనిచేస్తున్నదా, లేదా, ఆంధ్ర దేశమంతటా ఇది introduce చేయడానికి ఆధారాలు యేవి అని చెప్పితే బాగుంటుంది."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"ఇదిచాలా confused question. ఇదివరకు ఈమద్యపాన నిషేదమును అమలు జరుపుటలో అధికారులు పనిచేశారని, దానివల్ల సరిగా పని జరగలేదన్ని, అందువల్ల ఈ విధానాన్ని ఇప్పుడు అవలంబించదలచామనే విషయాన్ని విశదముగా చెప్పాను అని గోవిందరావుగారికి నేను మనవి చేస్తున్నాను."

MR. SPEAKER:—"I have selected the cut motions of Sri T. Nagi Reddi and Sri P. V. G. Raju. The hon. Members will move their cut motions."

SRI T. NAGI REDDI:—"Sir, I move:—

"That the allotment of Rs. 38,16,700 under Demand II—State Excise Duties, be reduced by Rs. 100."

SRI P. V. R. GAJAPATHI RAJU:—"Sir I move:—

"That the allotment of Rs. 38,16,700 under Demand II—State Excise Duties, be reduced by Rs.100."

MR. SPEAKER:—"The cut motions are formally moved and discussion on the Demand and the cut motions will be taken up at 2 p.m."

THE HON. SRI N. SANJEEVA REDDI:—"Sir, we have been sitting here continuously from 9 a.m. It is impossible for us to come by 2 p.m."

SRI T. NAGI REDDI:—"Mr. Speaker, you will please excuse me for my interruption at this stage. I did not want to

ఈ దినం మనము సాయింత్రము అయిదవ గంటలోగా పూర్తిచేయాలని అనుకున్నాము. దురదృష్టవశాత్తు యీ రెండు రోజులు, చర్చల సందర్భములో పోయినవి. అందువల్ల మనము యిదివరకు అనుకొన్నట్లుగా చేయలేకపోయినాము. ఈ రోజున Excise Duty మీద మాట్లాడటానికి వీలవుతుందని ఆశించాను. కాని దురదృష్టవశాత్తు వీలు కాలేదు. అటువంటిది రెండు గంటలు Excise Demand కుగాను, ఒక గంట Education Demand కుగాను పెట్టారు. ఈ రెండు గంటలలోగా పూర్తి చేయడము సాధ్యము కాదు కాబట్టి, సాయింత్రము తొందరగానే కూర్చుని ముగిస్తే

26tn March 1954] [SRI T. NAGI REDDI]

మంచిది. నేను అన్ని డిమాండ్లమీద మాట్లాడుటకు పూర్తి చెయాలి గనుక నాకు యింకను కొంచెము టైము జాస్తిగా యివ్వాలని విజ్ఞప్తి చెస్తున్నాను."

SRI M. HANUMANTHA RAO:—" మధ్యాహ్నము రెండున్నర గంటకు సమావేశము కావటానికి మంత్రులు కూడా అంగీకరించుచున్నారు కాబట్టి, మధ్యాహ్నము 2-30 గంటలకు మరల సభ సమావెశము కావటానికి నిర్ణయించమని కోరుతున్నాను."

MR. SPEAKER:—" The House will now adjourn for lunch and meet again at 2-30 p. m."

(The House then adjourned for lunch.)

(After lunch, 2-30 p. m.)

SRI S. VEMIAH:—" అధ్యక్షా, మనముందరవున్న ఈ డిమాండును పురస్కరించుకొని నెను కొత తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలను చెప్ప దలచాను. ఈ త్రాగుడు అనేది మన దెశములోనె కాకుండా, యితర దెశాలలోకూడా వున్నదని తెలుస్తున్నది. 20 వ బి. సి. లలో ఐరొపాలో చేపలు పట్టువారు వైను, వగైరా, తయారుచేసి త్రాగెవారని చెప్పేవారు. తరువాత 13 బి. సి. చైనాలొనూ; యింకను యితర పశ్చిమ దెశాలలోగూడా యీ వాడకము మొదలుపెట్టి తరువాత సార్వభౌములు యీ మత్తు పదార్థాలను ఎక్కువగా ఉపయోగించేవారని చరిత్రలవల్ల తెలుస్తున్నది. మొగలాయి రాజులు వచ్చినప్పుడుకూడా వారు త్రాగుడు అభివృద్ధి చేశారే కాని, దానియొక్క నష్టాలనుగురించి తెలుసుకోలేదు. తరువాత ఋగ్వేదకాలంలో దొంగతనము చేయువారు యితరులు వైను మొదలైన మత్తు పదార్థాలకు అలవాటుపడి బ్రాహ్మణ హింస చేసేవారు. ఇవన్నీ త్రాగుడువల్లనే జరుగుచున్నాయని తెలుసుకోవటము ప్రజలకు అనవసరమని చెప్పినట్లు తెలుస్తున్నది. వేదయుగంలోకూడా దానిని "సోమ" అని కొంత అభ్యాసముగా వాడేవాళ్లని మన హిందూదేశ చరిత్రవల్ల తెలుస్తున్నది. హిందూదేశపు శాస్త్రవేత్త అయిన మనువు త్రాగుడుకు అలవాటు పడినవాడని, ఒక రాక్షసునిగా ప్రవర్తించాడని యింకా అనేక విధాలుగా చెప్పారు. ఇక శుక్రాచార్యులుకూడా యీ త్రాగుడు అనేక కష్టాలు తెచ్చిపెట్టిందని, చెడ్డ అలవాటు అని, చెప్పారని తెలుస్తున్నది అందువల్ల త్రాగుడు మొదట్లో మంచిది కాదని, అలవాటు పడినవారు కూడా దానిని నిషేధించాలనే తీర్మానానికి వచ్చారు. తరువాత యీ త్రాగుడువల్ల వచ్చే నష్టాలు యింకా అనేక విధాలుగా వస్తాయని మనం గుర్తించడం జరిగింది. దాన్ని రూపుమాపుకోటానికి తగిన ప్రయత్నాలు జరిగినవి. దీనిని హిందూ దేశములో, యింకా యితర దేశాలలో ముఖ్యంగా ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్లండు, వగైరా దేశాల్లోని వారందరుకూడా గుర్తించడం జరిగింది. దాన్ని రూపు మాపుకోటానికి వారు ప్రయత్నించడము జరిగిందనికూడా యిటీవల వచ్చిన రిపోర్టులవల్ల మనము చూచాము. ఇతర దేశాలలో ఎంతో

[SRI S. VEMIAH] [26th March 1954

చదువుకున్న వారు గూడా దానికి లొంగిపోయి, దాని నిషేధము అమలు పరచలేక పోతున్నారని చెప్పడము చూస్తున్నాము. మనం విద్యావిధానములో వెనుకబడిన వారము. మనము నిషేధం కొనసాగించ గలమనే నమ్మకము నాకు లేదు. అది చాలా యిబ్బందులతోకూడిన చిక్కు అని తెలుస్తున్నది.

మొట్టమొదట కాంగ్రెసువారుకూడా యీ మద్యపాననిషేధము అమలులోకి తీసుకురావాలని అన్నారు. **1890** వ సంవత్సరములో ఇంగ్లాండు దేశములోని మద్యపానాన్నినిషేధించటానికి ప్రయత్నించారు కాని, దానివల్ల ప్రయోజనము లేకపోయింది. ఇక మన దేశంలోకూడా మద్యపాన నేరాలు నానాటికి విపరీతంగా పెరిగిపోతున్నాయి. గ్రామాలలో ఈ నిషేధముయేమైన ఉపయోగించిందాఅంటే, అదేమి కనబడలేదు. గ్రామాలలో ముఖ్యంగా ఈ నిషేధము అనేది అమల్లోకివచ్చినతరువాత చాటునమాటున త్రాగడం పెచ్చుపెరిగింది. గ్రామాలలో యిదెంతవరకు ఉపయోగించిందంటె, ఈ నిషేధం లాభంలేదని తేలింది. ప్రభుత్వమువారి రిపోర్టులలో కేసులనుగురించి అంకెలు బొమ్మలు మాత్రము కనబడుతున్నవి. దీన్నిబట్టి త్రాగుడు యేవిధంగావున్నదని తెలుసుకోటానికి **83** పేజీలు బొమ్మలతో కూడిన పుస్తకము మాత్రము కనబడుతున్నది. **1950** వ సంవత్సరములో వెయ్యి కేసులు వుంటే, **1953** వ సంవత్సరములో **12** వేల కేసులు కనబడుతున్నవి. తరువాత దొంగతనంగా త్రాగటానికి తెచ్చుకున్నవారినిగురించిన కేసులు **1953** వ సంవత్సరములో దరిదాపు **16** వేల కేసులవరకూ పెరిగింది. ఈ మద్యము దొంగతనంగా కాపు కాచుకొని తెచ్చుకునే కేసులు **1951** వ సంవత్సరములో **17** వేల కేసులుంటే, **1953** వ సంవత్సరములో **33** వేల కేసులవరకు పెరిగింది. అట్లాగే యీ త్రాగేవారియొక్క సంఖ్యను పరిశీలిస్తే **1949** వ సంవత్సరంలో **20** వేల కేసులుంటే యీ సంవత్సరములో యిప్పటికి **34** వేల కేసులు వరకు పెరిగింది. గనుక యీ మద్యము వుపయోగించడము రోజురోజుకు పెరిగిపోయిందే కాని, అరికట్ట సాధ్యపడలేదని ప్రభుత్వము గుర్తిస్తారనుకుంటున్నాను. మద్యపాన నిషేధమువల్ల ప్రజలుబాగుపడతారు, వారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతవని ప్రభుత్వం ఆశించినట్టే నేను మొదట ఆశించాను. నాస్వంత అభిప్రాయము చెప్పాలంటే, నేను మొదటలో నిజంగా రెండు సార్లు కల్లు త్రాగేవాండ్లవల్ల నా చిన్నతనంలో దెబ్బలుకూడా తిన్నాను. ఆ రోజులలో జరిగిన అన్ని విషయాలు యిప్పుడు నేను జ్ఞాపకము చేసుకుంటే, గుండె దిగజారి పోతున్నది. ఇప్పుడు ప్రజలలో యీ నిషేధము మేలుచేసిందా అంటే, అదేమి కనబడలేదు. ముఖ్య పట్టణములోనే ఎక్కువగా వుంటే, యిక జిల్లాల సంగతి నేను చెప్ప నక్కరలేదు. నేను నా మనస్సులో పెట్టుకోకుండా నిజమైన అభిప్రాయము చెబుతున్నాను. కొంతమంది యీ నిషేధాన్ని scrap చేయటానికి పూనుకోరాదని అన్నట్లుగా తెలుస్తున్నది.

ప్రజల్లోకి పోయిచూస్తే దీన్ని scrap చేయాలని చెప్పడం జరుగుతున్నది. నా చిన్నతనంలో మా పెద్దవాళ్ళందరూ త్రాగేవాళ్లే. అదంతా నాకు

తెలుసు కాని, నేను ఆదంతాకూడా మరచిపోయాను. కాని మా కుర్రవాడు మొన్న కల్లునుగురించి చెప్తె నేను విని ఆశ్చర్యపడిపోయాను. యేమంటే వాడికి ఈ కల్లు సారాయి అనే వాటినిగురించి తెలియదని భ్రమపడి ఉన్నవాడిని. యేమీ తెలియనివాళ్ళకుకూడా యిప్పుడు దీని విషయంలో తెలుసుకోడానికి వీలౌతున్నది కాని ఈ చట్టంవల్ల యేమీ లాభం లేదని చెప్పుతున్నాను Prohibition Enquiry Committee వారు మా జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు త్రాగి కుండలు బద్దలుకొట్టి పారిపోవడం వాళ్లుచూచారు. పోలీసులు కూడా వాళ్ళకు తోడ్పడుతున్నారని చెప్పుతున్నారు. గూడూరులో ఒకచోట వాళ్ల కారు ఆపి అక్కడ యేమైనా కల్లు దొరుకుతుందేమో తెలుసుకోడానికి గాను 3 రూపాయలిచ్చి డ్రైవరును పంపించారు. వెంటనే నిమిషాల్లో ఒక బాటిల్ సారా పట్టుకొచ్చాడు. కాబట్టి దీన్ని యింకా యిలా ఉంచడం వల్ల ప్రజలను దివాళాస్థితిలోకి తీసుకొస్తామని భయపడుతున్నాను. నేను మా ఊళ్ళోనె రెండు మూడు కేసులు చూచాను. వాటినిగురించి చెప్పుచున్నాను. స్థానిక కాంగ్రెసువారు శిక్షలు పడతాయని పోలీసుకు చెప్పవద్దని చెప్పేవారు. కేసులు పోలీసుతో చెరి త్రోసివేసినట్లు చెప్పి కొంత కాలము ఆపేవారు, కాని 3 నెలల కాలం అయిపోయిన తరవాత, అక్కడ ఉండే తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పోలీసుతో చెప్పి మాఫీచేసితే నేను కేసులు పెట్టించి సమన్లు తెప్పించానని వాళ్ళువచ్చి నన్ను అడిగితే నేనేం చెప్పవలెనో నాకు బోధపడేదే కాదు. ఆ పోలీసు స్టేషను ఎలాంటిదో నాకు తెలియదు అని చెప్పాను. ఆ పోలీసువాళ్ళతో ఈ ప్రెసిడెంట్‌గారు యేకమై కేసులు పెడుతున్నారు, కొన్ని పెట్టకుండా దామాషాలు పుచ్చుకొని మాఫీ చేస్తారు. కేసులు అన్నీ వస్తే లక్షలు, వేలు ఉంటాయి. వీటన్నిటినీ కోర్టులుకూడా భరించలేవు. కాబట్టి ప్రజల్లో సహకారం ఉంటే కాని యేదీ నడవదు. ప్రజల్లో చదువుండి యిది తప్పువని వాళ్లంతటవాళ్ళు తెలుసుకోవాలి. చట్టాలు చేసినంత మాత్రాన అది ఆచరణలో పెట్టబడదు. ఇప్పుడు యిది పేద వాళ్ళకు సహాయం చేయడానికి బదులు డబ్బున్నవాళ్లు వ్యాపారం చేసుకోడానికి, సారాయి కాపించడానికి ఉపయోగపడుతోంది. యేమీ తెలియని వాళ్ళను కేసుల్లోకి లాగడం జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం దీని విషయంలో వెంటనే ఆలోచించకపోతే దీనిని అమలు పరచడం సాధ్యంకాదు. కాబట్టి Prohibition ను యీ committee report ప్రకారం రద్దు చేయాలని కోరుతున్నాను."

SRI P. V. R. GAJAPATHI RAJU:—"Mr. Speaker, Sir, I would have liked to speak when there was a fairly larger House. One of the reasons is that my friend, Mr. Sanjeeva Reddi is not here. I would have liked him to be here so that the remarks which I propose to make and which are directed to him could be addressed to him directly. But unfortunately he is

[P. V. R. GAJAPATHI RAJU] [26th March 1954

not here and therefore I would like the answer to be given by my friend Mr. Pattabhi Rama Rao

"I would like to remind the Treasury benches that at a particular point of time last year in May when the Praja Socialist Party was coming to some arrangement with the Congress Party over a minimum programme, Mr. Prakasam, as Leader of the Party, wrote to Mr. Sanjeeva Reddi, as President of the Congress Party, and suggested that in the event of co-operation between that party and the Congress Party in the future Andhra State, prohibition should be one of the items which should be cancelled, that the Prohibition Act should be cancelled. On this letter of Mr. Prakasam as leader of the Praja Socialist Party, Mr. Sanjeeva Reddy, the then President of the Congress Party, wrote to us saying that he agreed that prohibition was a complete failure, but that he would not like it to be put as one of the items of common programme. He said, 'kindly delete that condition. I, on behalf of the Congress Party, will agree to the appointment of a Committee whose recommendations we will accept'. Accepting this suggestion, Mr. Prakasam on behalf of the Praja Socialist Party deleted that item from the minimum programme between the Praja Socialist Party and the Congress Party. That programme was to be the basis for a kind of agreement which was to come into operation after the 1st October 1953. Somehow or other, the two parties have not coalesced. To-day, Mr. Prakasam has ceased to be a member of the Praja Socialist Party. Mr. Viswanatham who was Chairman also of the Praja Socialist Party at that time is no longer in that party. But I assume that both Mr. Prakasam and Mr. Viswanatham accepted that view point as an integral part of their own opinions on the well-being of the State as well as on behalf of the Praja Socialist Party. A political party may have certain parochial view points, certain concepts, in respect of social programme, for implementing certain policies. However, in a matter like prohibition, Mr. Prakasam and Mr. Viswanatham expressed their view points at that time and said that prohibition should be completely abolished in the State as it was a failure. Mr. Viswanatham as Leader of the Union Democratic Front Party in the Madras Assembly asked for the

26th March 1954] [Sri P. V. R. GAJAPATHI RAJU]

appointment of a Committee and criticised the friends in the Congress Party. If we go through extracts of speeches made by Mr. Kot Reddi in the Madras Assembly, we find him saying that prohibition was a failure as far back as 1952. Therefore today I do not know which policy the Treasury Benches propose to put forward. Is it the Congress Party policy? If so, is that policy the policy of the past President of the Congress Party in the Andhra State namely, Mr. Sanjeeva Reddi, or is it the policy of Mr. Gopala Reddi, who is the President of the Congress Party today? Whose policy or which policy will be put through? Some sort of definite position has to be taken. As far as Mr. Prakasam is concerned, I suppose having joined the Congress Party, he is subject to the Congress Party discipline. But while Mr. Viswanatham has formed a separate political party and its viewpoint will therefore be enforced, I presume that as he is in the Ministry with the Congress Party, he would fulfill the Congress Party policies to the exclusion of policies of his own party, if it has policies of its own.

"Apart from this, I would like to examine the question of prohibition itself. As a political party we are keen on temperance work, but not on the present prohibition policy. The Act is a failure, though prohibition in itself may be a good thing. By this I mean that excessive addiction to liquor should be controlled by society. No kind of society will tolerate it But what is the Government doing to-day? They do not face the problem squarely. If they do not want people to drink, let them enforce the law irrespective of loss of revenue. Let them enforce it irrespective of the cost, for the good of the society, and irrespective of a few thousands of toddy tappers who would be without work. Instead of that, Government propose to allow drink today under the guise of neera. I think the Finance Minister, in a statement speaking to pressmen, said that the present policy of leasing out neera would get an income of nine crores for all the panchayats. He is supposed to have made that statement."

THE HON. SRI T. VISWANATHAM:—"It is only supposed. He has not said. It depends on the number of trees."

[26th March 1954

SRI P. V. R. GAJAPATHI RAJU:—"I think the Finance Minister concedes that he expects some income. It may be less. But it is some amount because it is mathematical calculation on the number of trees. Let us say, it is only a lakh or even Rs. 30,000. There are, let us say, 3,000 panchayats, and let us suppose that there will be one tree for each panchayat and at one rupee per tree, there will be an income to the panchayats. I accept that proposition. It is therefore conceded all round that the releasing of neera will augment the income of the panchayats. If that is the case, what is it that the people are paying for and what is this neera? Toddy sap. Toddy sap can be termed neera if it is consumed within 12 hours of tapping the tree. Longer than that, it becomes toddy. Let us see what happened in the Composite Madras State. As you know it is difficult for me to tell you things about the Madras State, but we were part of that State till six months ago. In the Government House Estate they allowed a neera parlour. Till 4 or 5 in the evening neera used to be consumed and Government suddenly discovered that such neera which was kept overnight and sold next morning attracted a great rush. For neera kept over-night there was greater demand than for neera drawn the same day. Therefore Government came to the conclusion that even at a loss the neera drawn on a particular day should be distributed the same day to the staff and should not be kept till the next day. "Don't worry about the cost, but do not allow neera to go to the next day." That happened in the Government House Estate in Madras.

"Now in 3,000 panchayats in our State, it may be there will be two trees per panchayat and two tappers for each tree. I do not think it will be possible for the panchayats to enforce the rule that the tree sap should be consumed within 12 hours. To do that more police force may be needed. Therefore the income from neera to be made available to panchayats means that you are allowing toddy. If that is the case, why does not the Government honestly accept the recommendations of the Ramamurthi Committee? Control drinking. I have already said that we should do temperance work. Supposing the income is 3 crores

—I think it was said that in 1948 our income was 3·86 lakhs—collect it and distribute it to the panchayats again. Set apart a certain portion of the collections for temperance work. Start a new Department if you want in the Government, a temperance Department. Let them go round and preach. Let there be professional preachers to preach about the evil of drink. I do not think my friends in the Opposition will disagree with it. The Communist Party in Russia have professional teachers on behalf of the Government who go about officially and express their view points. They are supposed to give facts. In the same way when you have these 3½ crores, or whatever it is, have a separate department and spend say a crore of rupees on temperance work. If you also want political parties to start temperance work, we will ask our workers to take up the work. The test of success of your policy will be your falling revenues. If you collect a certain amount of revenue in a particular year and if after four or five years you collect less, assuming that the same number of trees are tapped, you may assume that there is less of drinking.

"There is another method also that the State could employ. Talking with various friends, before the Committee was appointed, I was told that to-day if the Government were to introduce taxation once again even on the same level which existed before prohibition policy was commenced, you would find that it would not be possible to get as much revenue because people have become used to illicit distillation. Therefore illicit distillation would stand in the way of revenue. It is true that this may be a temporary phase. Therefore allow the Excise Department to enforce its rule strictly over a period of 2 or 3 years and you will find that illicit distillation will disappear from the country. After that stage had been reached, slowly raise the cost of liquor, but not too much when it would be easier for people to distil illicitly than buy it openly. Raise it gradually to such a stage where drunkenness will be outside the pocket of any man. That should be the aim. In western countries, in England, in 1880 or 1870, in the slums in Manchester, Lancashire and other places, a man could be drunk for a penny. Then Parliament took up the question and

[Sri P. V. R. GAJAPATHI RAJU] [26th March 1954

gradually raised the cost of beer to such an extent that today drunkenness has practically disappeared. Apart from that, temperance movement was taken up. The Church supported it, the women's organisations supported it and gradually today drunkenness is frowned upon in that country. Today in this country it is the rich who support drunkenness. I might remind the Congress Party that much of its funds in past elections used to come from toddy tapping contractors who were Congressmen.

"I can only repeat that this evil of drunkenness can only gradually disappear and it is only the temperance work over a period of time that can make prohibition a success. The present attempt is a total hypocrisy and will further demoralise the public society in the State."

THE HON. SRI T. VISWANATHAM :— "Hypocrisy అనేది పార్లమెంటరీ పదం కాదు. దాన్ని వారు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను"

SRI P. V. R. GAJAPATHI RAJU :—"It is not unparliamentary."

THE HON. SRI T. VISWANATHAM :—" It is unparliamentary. I ask for a ruling from the Chair."

SRI R. LAKSHMINARASIMHAM DORA :—"Sir, after hearing the arguments put forward by the Raja of Vizianagaram in support of the abolition of prohibition I was tempted to speak (Hon. Members: Speak in Telugu). Just to provide you some relief and to break the monotony I would like to speak in English. (Interruption) I do not mean to say that Telugu is a bad language to speak but I am talking in English only by way of relief.

"Prohibition has been attacked by several people on several grounds and we have had very acrimonious speeches in season and out of season, not only in this House but outside this House. I had occasion several times to spend some time over the subject and I have some set views on the subject. Prohibition has been introduced, not as a hasty expedient, but after a very careful thought and as a thing which any country should be proud of. No doubt it is not successful in

26th March 1954]

[SRI R. LAKSHMINARASIMHAM DORA]

the sense in which some of us understand it. It is not at [illegible] because we feel that several people still drink and because the State has sustained a loss of revenue from the drink evil. People put it on ethical grounds and also on academic grounds that prohibition is a bad thing. But I am a person who thinks differently. My friend said that last year in a particular area he found some 30 or 40 thousand people having been drunk. If he had known how many millions of men were drunk at the time when this prohibition was not introduced he would have said that the present number is after all nothing. He was quoting the figures of the composite Madras State whose population was 5 crores and 30 or 40 thousands of that is a very small percentage. That is nothing. So, that cannot be an argument in favour of those persons who say that prohibition should be abolished.

"I think those people who are against prohibition are obsessed by the feeling that prohibition evil, in spite of a huge department at the control of the Government, is still prevailing. Certainly anybody would be staggered to hear that people are still blatantly abusing the law which has been enacted by the Government, by manufacturing and drinking arrack, and much worse the persons who are employed to enforce law have become so badly corrupt. Certainly anybody would be sorry to hear it. But that is not the way in which we should approach the subject. The fault is not that of the people who have administered the law. The fault may be levelled at the gates of the Government that is in charge of it. We should not say that prohibition is bad because the persons who are to administer the law have become corrupt. We should see it from a different angle. I think that it is only because they have seen it from a wrong angle, they have received a wrong perception. We must see how this drink evil is allowed to continue when the State itself trades in drinking and selling arrack to the people in shops in all towns and villages and thereby making gains and I cannot imagine the state of things which it will ultimately lead to. Everybody is agreed on the question that drink is an evil and it should be

[26th March 1954

[Sri R. LAKSHMINARASIMHAM DORA]

condemned. How are we to condemn it if the State itself goes on selling it? Arrack can be sold at the gate of every shop and the person to enforce prohibition should approach the man who has come to drink and tell him, "Don't drink too much; don't get too much intoxicated." I think that is not the proper way of enforcing prohibition. Why should we sell arrack and then say 'Drink less'? Why should we not condemn it as an evil? How long can we go on with it if ultimately every man becomes drunk or 50 per cent of the population becomes intoxicated? Then I think we may have to revise our policy because this is a State where the majority view prevails and people's will has to be carried out." (At this stage, Mr. Speaker rang the bell).

"Sir, I have not finished even one-fourth You will please give me five minutes more. I have got a lot to say and I will try to minimise it.

"There are some others who believe that it is a good source of revenue. Nobody thinks that if a certain tax is not levied, the State is losing that tax which is not levied. If the State taxes this arrack and really gets a large amount of money, my friends may say that may be utilized for the purpose of ameliorative work or for the purpose of welfare work. But, how are we getting it? Is it from any enterprise which is productive? We are taxing the people who have to pay out of their hard earnings. Let us take the case of a poor man who works the whole day and earns one rupee and spends half-a-rupee for arrack. The man who earns a rupee and the man who earns a hundred rupees will have to pay the same amount of tax and would my friends like the Raja of Vizianagaram of the Socialist Party agree to such a tax as this, because both the persons have to consume the same quantity to get intoxicated? Even if we consider it from the stand point of equitable tax, we can never accept it. Would my friends who swear by Socialism agree to this? No. They will never accept it. This tax will be levied irrespective of the status of the man, his ability to pay and the quantity he consumes. Everyone has got to

[SRI R. LAKSHMINARASIMHAM DORA]

consume certain quantity of arrack to get intoxicated. Even from the ethical point of view we cannot support the theory that prohibition is bad. Another argument has been advanced by our friends and that is public opinion as if public opinion has given the mandate for this measure. Did any of these friends mention in their election mandate that they were going to bring this measure and sell arrack in the shops, making it available to one and all? As far as I can understand, the Congress, the Praja Socialist Party, the Socialist Party and some of our Independents never mentioned this to the public. Then where is public opinion? If really our friends want public opinion, let them go to the polls next time and receive a mandate from the public and if the public says, "We will drink to our heart's content", I have no objection and nobody can raise any objection. I am very sorry for the decision the Government have taken for the sale of Neera, for Swamiji to break his fast, and to forestall a Satyagraha in another place. I am afraid if Neera is permitted, the Minister for Prohibition will become the Minister for Neera and then the Minister for Toddy. We have been hearing that the Panchayat Boards and the District Boards will have control over the sale of arrack and then the Minister for Local Administration, who is now not here, will ultimately become the Minister for Toddy. Sir, I do not think the principle of selling Neera or Toddy through the agency of Panchayats will do good to the country. The Government must think well before they introduce a measure of this kind. Thank you, Sir."

SRI K. VARADACHARI :—Mr. Speaker, Sir, " ఈ మద్య నిషేధం విషయంలో దేశంలో అన్నిరాష్ట్రాలకు ముందు మద్రాసు రాష్ట్రంలో ఈ నైతిక, సాంఘిక క్రొత్త సంస్కరణ ప్రవేశ పెట్టారు. సంఘ క్షేమానికి చేసిన ఈ పనిని మహాత్మాగాంధిగారి యొక్క ప్రబోధం వల్ల అందరి మనస్సుకు చాలా నచ్చిన విషయంగా ఎంచి ప్రజలలో నైతిక సాంప్రదాయాన్ని ప్రవేశ పెట్టాలనే ధోరణిలో ఈ నిషేదాన్ని ప్రవేశ పెట్టారు. దేశమంతా ఈ మద్య నిషేదాన్ని ప్రవేశ పెడుతుంటే మన రాష్ట్రంలో తీసెయ్యాలని ప్రారంభించారు. అంటే భారత దేశములో ఆంధ్ర రాష్ట్రం ఏ పనికికైనా అది మంచిదయినా చెడ్డదైనా మొదటివాళ్ళం మనమే

[SRI K. VARADACHARI] [26th March 1954

అని చెప్పడం తీవ్రంగా కన్పడవచ్చు. ప్రతి పక్షంలో వున్నటువంటి కమ్యూనిష్టు ఇది ఒక issue గా ఎలెక్టరెట్ క్రిందపెట్టి దానిమీద ముంద డుగు వేసిన వాళ్ళు కాదు."

An HON. Member.—పెట్టాం.

SRI K. VARADACHARI:—"పెట్టలేదు. మొదటనుంచి ఈ issue ను manifesto లో పెట్టి వచ్చినవాళ్ళం మేము. మీరు యిప్పుడు ఈ issue మీద వచ్చినట్లు చెపితే అది అతిశయోక్తిగా వుంటుంది. కాని వేరే పద్ధతుల మీద ఏదో ప్రవేశం కలిగింది యిక్కడ. ఆ ప్రవేశం క్రింద వచ్చి మేము ఈ issue మీద ఎలెక్షనులో వచ్చాం అని చెపుతున్నారు. మేము కూడ మా manifesto లో పెట్టి వచ్చాం. నిజమైన ప్రజాస్వామిక పద్ధతి ప్రకారం ఆడవాళ్ళు మొగవాళ్ళు ప్రజలందరి దగ్గరకు వెళ్ళి వాళ్ళను అడిగి యే విధంగా చేయాలో తెలుసు కోవడం మంచిది. యిప్పుడున్న ఎలెక్ట్రోరల్ పద్ధతిలో ఆడవాళ్ళు 50 పర్సంటు వుంటున్నారు. ఆడవాళ్ళు మొగవాళ్ళు సమానంగా వున్నారు. మొగవాళ్ళ సమాచారం తరువాత చూచుకుందాం. ఎలెక్షనులో ఆడవాళ్ళ ముందు ఈ సమస్యను పెట్టి మీరు ఓటు తెస్తే అప్పుడు మీరు చెప్పేదాన్ని శిరసావహిస్తాం. తప్ప త్రాగి రెండ ణాలు కూడా భార్యకు ఇవ్వకుండా యింట్లోకి అన్నం పెట్టమని వస్తే వాడిని చూసి పిల్లకాయలుకూడా ఏ మారుమూలలోనో, కొడతాడనే భయంతో దాక్కునే పరిస్థితిలో ఈ పాన పిశాచిని తీసుకొచ్చి పెట్టాలని మీరంతాచూస్తు న్నారు. కాని ప్రజాభిప్రాయము యెలావుంటే అలా చేయడం మంచిది. రామమూర్తి కమిటి రిపోర్టు వచ్చింది. దానిమీద పర్యవసానం ఏమీ తేల కుండానే మేము ఈ cut motion ను పెడతామని మీసాలు దువ్వడం బాగా లేదు.

SRI G. LATCHANNA;—అధ్యక్షా, ఈ ప్రొహిబిషన్ సమస్యను గురించి సిద్ధాంతం విషయమై అనేక మంది పెద్దలు వ్యాఖ్యానాలు చేస్తూ వున్నారు."

Mr. SPEAKER.—ఐదు నిమిషాల కంటె యెక్కువ తీసుకోకూడదు.

SRI G. LATCHANNA:— "అప్పుడే మీరొక నిమిషం తీసు కున్నారు. కాబట్టి అదనంగా మరొక నిమిషం యివ్వాలి. సిద్ధాంతం గురించి యెన్ని విమర్శలు వచ్చినా ఈ పెద్దలందరూ ఇది దేశంలో జయ ప్రదంగా కొనసాగిందని గాని మన దేశానికి మన సంఘానికి దీనివలన లాభం కలిగిందని గాని ఇదమిద్ధంగా చెప్పడం లేదు. ఎక్కువ మంది మాట్లాడడం లో manifesto ల సంగతి ఎత్తుకొని యిక్కడ చెపుతున్నారే గాని హృద యాలలో మాత్రం ఈ పీడ బాగా వదలి పోయిందని అనుకుంటున్నారు. ఇది బహిరంగ రహస్యము. వీరి సిద్ధాంతాలు యెట్లా వున్నాయో నిన్న సాయంత్రం ఈ రొజున మన అసెంబ్లి మెంబర్ల హాస్టలులోను, అసెంబ్లీ

భవనం సరిహద్దుల్లోను చూస్తె తెలుస్తుంది. సిద్ధాంతాల విషయంలో మాకు పట్టింపులేదు, ఇప్పుడు ఓటివ్వండి, ఆ తర్వాత ఒక non-official day యిస్తాము, అప్పుడు రామమూర్తి కమిటి రిపోర్టు మీద మీరు చర్చించ వచ్చు. అని అడుగు తున్నారు. ఎట్లాగో అట్లాగ ఓటివ్వమని అడిగే అగత్యం ఈ సిద్ధాంత పరులకు ఎందుకు కలిగింది ?"

SRI K. VARADACHARI.—"ప్రతి పక్షులకు కూడా అట్లాగే జరుగు తోంది గదా. ఆ అవస్థవారి కెందుకు వచ్చింది. (నవ్వు).

SRI G. LATCHANNA.—"ప్రభుత్వం పోయినాసరే మా రాష్ట్ర కాంగ్రెసుసంఘ తీర్మానం ప్రకారం మనోవాక్కాయకర్మలా సత్యాహింసలనే సిద్ధాంతం ప్రకారం నడుస్తున్నామని బల్ల గ్రుద్ది చెప్పకుండా ఈ రోజున వెంకట్రావుగారు ఉపాధ్యక్షపదవికి రాజీనామా చేసినట్లు ప్రకటన చేసివుండి రేపుప్రొద్దుట ఇంకా ఏంజరుగుతుందనే భయంచేత ఈరోజున యీప్రభుత్వం చేసిన తీర్మానానికి Cabinet కట్టుబడి వుంటుందని, దీనిని ఆచరణలోపెడు తుందని నావంటి మెంబరెవడూ నమ్మలేడు. ఈ మద్యనిషేధాన్ని కొనసాగించడానికి మా మాట యిచ్చాము. మా ఎలక్షన్ మానిఫెస్టోలో చెప్పామని చెప్పుకుంటున్నారు. ఒక ప్రక్క నీతి అనీ, ఒక ప్రక్క సిద్ధాంత మనీ డొంక తిరుగుడు వాదముచేసి మేము తర్వాత అనధికార రోజు ఇస్తామని ప్రచారము చేసుకోవడము సత్యాహింస సిద్ధాంతంతో పని చేస్తున్న వారికి, ప్రత్యేకంగా పంతులుగారికి, వారు యే పార్టీలోవున్నారో తెలియదుగానీ, వారికి నా ప్రాధేయపూర్వకంగా హెచ్చరిస్తున్నాను. ఈ పరస్పర విరుద్ధమైన, ఆత్మవంచనతోకూడిన, ప్రచారం చేసుకునేకంటే, ఈ డొంకతిరుగుడు వాదం, కుర్చీలు జారిపోతాయనే భయంతో, చేయడం ప్రజాక్షేమము, ధర్మము కాదు, ఈ డిమాండుకు వోటు చెయ్యడంలో అర్థం ఏమిటి ? సభ్యులు వారివారి సిద్ధాంతాల ప్రకారం చెయ్యవచ్చు. Prohibition విధానాన్ని ఆచరణలో పెట్టడానికి కావలసిన ఖర్చును ఆమోదించమని ఒకప్రక్క వోటు అడుగుతూ రెండో ప్రక్క దానిని మీరు ఎత్తివెయ్యమంటే ఎత్తివేస్తామని చెప్పడంలో అర్థం ఏమిటి ? ఇటువంటి వాగ్దానాలు పోయిన నవంబరు శాసన సభలోను, డిశంబరు శాసన సభలోను, ఈ ఫిబ్రవరి, మార్చి శాసన సభలలో ఎన్ని చేయలేదు. ఎంతకాలం ఈ నాటకం, ఈ బూటకం కొనసాగిస్తారు. ఇది వారికి సరైన పద్ధతికాదు. రామమూర్తి కమిటీ రిపోర్టు ఫిబ్రవరి 17 వ తేదిని ప్రభుత్వానికి అందింది. ఎందుకు ఈ మంత్రివర్గం, కమిటీవారిచ్చిన రిపోర్టుమీద, ఒక నిర్ణయం చేసుకోలేని దుర్భర పరిస్థితుల్లో పడింది ? తమకున్న విధానం స్పష్టంగా చెప్పిందా ? దానిని అవు పెయ్యకాక అధ్వాన్నపు పెయ్య కాకుండా అడవిలో పారెయ్యడం ఎందుకని అడుగుతున్నాను. కాంగ్రెసు తీర్మానం ప్రకారం ఒక శాసనం ఇక్కడ ప్రవేశపెట్టడానికి వాదోప వాదాలు, అసమ్మతులు సాగుతుండగా, రెండవ ప్రక్క మాకు సిద్ధాంతాలు మాటపట్టింపులు లేవని చెప్పడంవల్ల ప్రజలకు మీరు సేవచేస్తున్నారో ఏమి

[SRI G. LATCHANNA] [26th March 1954

చేస్తున్నారో ఎవరికీ తెలియదు. ఈ సిద్ధాంతాలను గురించి ఒక మనవి చేస్తున్నాను. మానవునికి ఎంత బలమైన ఆహారం పెడితే దానిని జీర్ణం చేసుకుని బలం సంపాదించుకుంటాడో చూచుకుని మనకు అచరణ యోగ్య మైన సిద్ధాంతాలనే తీసుకోవాలిగాని దేశాన్ని అరాచకంపాలు చేస్తున్నారు. ఢిల్లీలో లేని సిద్ధాంతాలు ఆంధ్ర రాష్ట్రంలో కావలసి వచ్చిందా ? ఢిల్లీలో ప్రతి మంగళవారం Dry day గా ప్రకటించి ఆరోజున మాత్రం హోటళ్ళ లోను యితరత్రాను బ్రాంది బుడ్లు open చెయ్యవద్దని తీరా Republic Day మంగళవారం వస్తే నెహ్రూ ప్రభుత్వంవారు ప్రజలకు అసౌకర్యం కలుగజెయ్యకూడదనే ఉద్దేశ్యంతో ఆ రోజున dry day ని wet day గా మార్చి Constitution కు గాంధీగారి సిద్ధాంతాలకు భంగము కలిగేటట్లు ప్రవర్తిస్తే ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఆ సిద్ధాంతాల పేరు చెప్పుకుని నాటకం ఆడడం సిగ్గుచేటు.

"మరొక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. యిది వ్యక్తిగతంగా ఎవరిని ఉద్దేసించి చెప్పడంలేదు. యెన్నికలలో ఈ బ్రాంది కాయలకు కల్లు కుండలకు డబ్బివ్వకుండా ఎవరు వచ్చారు ? ఒకవేళ వుండవచ్చునని ఎవరైనా అంటే ఆ సంగతి వారి నియోజకవర్గంలో పనిచేసిన ఏజెంట్లకు తెలియాలి. డబ్బు ఖర్చుపెట్టిన అభ్యర్థులకు తెలియాలి. దేనికి ఖర్చుపెడు తున్నారో నాకు మాత్రం చెప్పకండి—మీయిష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టుకోం డని చెప్పిన సంగతి మీకు జ్ఞాపకం లేదా ? సత్యాహింస సిద్ధాంతం పేరుతో లేనిపోని ప్రతిష్టకు ప్రాకులాడుతూ దీనిమీద పరిస్థితులు మరింత వికృత రూపం దాల్చకుండా ఈ డిమాండుకు వోటు కావాలంటే ఇప్పుడున్న Prohibition Committee రిపోర్టును యధాతదంగా, అనుసరిస్తేనే బల పరచమని, అదికాకుండా అనధికార దినాన్ని యిస్తామున్న వట్టి వట్టి వాగ్దానా లను నమ్మి గంగలో దిగవద్దని సభ్యులను హెచ్చరిస్తూ, దేశంలో Prohibition ను రద్దుచేసి సక్రమ పరిపాలన చెయ్యమని పంతులుగారిని కోరుతూ లేకపోతే ఈ పదవినుంచి విరమించమని కోరుతున్నాను."

SRI L. LAKSHMANA DAS :—" ఈ మద్యనిషేధ చట్టం విషయమై అనేకమైన వివాదాలు, వాదోపవాదాలు చెలరేగుతున్నాయి. అనేక సార్లు యీ విషయం చర్చకు వచ్చినది. యిపుడుకూడా ఈ మద్యపాన నిషేధంగురించి చర్చించి యేదోవొక నిర్ణయానికి రావలసిన అవసరం ఉన్నదని కొంతమంది సభ్యులు అంటున్నారు. యీ మద్యపాననిషేధ మనేది అసలు కాంగ్రెస్ పార్టీ ఆశయము దానిని మొట్టమొదట దేశం అంతటా అమలు జరిపినది ఒక కాంగ్రెస్ పార్టీయే అని చెప్తున్నాను. అసలు ఈ మద్యపానంవల్ల దేశంలోని ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారు. పేద ప్రజానీకం ఈ మద్యపానంవల్ల శారీరకంగాను, మానసికంగానూ, ఆర్థి కంగాకూడ చాలా హీనస్థితికి వచ్చుచున్నారు. అందువల్ల దీనిని కాంగ్రెస్ పార్టీ వారు అమలు జరపడం అయినది. ఈ మద్యపాన నిషేధ చట్టం అమలు

లోనికి వచ్చిన తరువాత దేశంలోని పేద ప్రజానీకం చాలా సుఖపడ్డారు. కాని ఈ Prohibition విషయంలో కొంచెం కట్టుబాట్లు తక్కువై అవినీతి లంచ గొండితనం ప్రబలాయి. మన ఆంధ్ర రాష్ట్రం యేర్పడినపుడు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రదేశంలో ప్రభుత్వాన్ని స్థాపించడానికి మొట్టమొదట ప్రజా పార్టీ లచ్చన్నగారి పార్టీ అనగా కృషికార్ లోక్ పార్టీలు కాంగ్రెస్ పార్టీతో సహకరించ డానికి ఒప్పుకున్నాయి. అప్పుడు కాంగ్రెసు పార్టీ యేవిధమైన నిర్ణయం చేసినా దానిని విరు వొప్పుకుంటామనిఅన్నారు. కాంగ్రెస్ ఈ Prohibition తీసివేయకుండా ఉంచాలన్న నిర్ణయంతోనేవున్నది అయితే ఈ prohibition ను అమలు జరపటంలో ఎంతవరకు కాంగ్రెస్‌వారు దీనికి కట్టుబడి ఉన్నారు. వారు, వారి నిర్ణయానికి యెంతవరకు కష్టబడి ఉన్నారు అని ఎవరైనా అడగవచ్చు. చాలామంది యీ prohibition సరిగా సాగడం లేదని, దేశంలో అనేకమైన అవినీతి, లంచగొండితనం ప్రబలి పోతోంది అని అంటున్నారు. దీనివల్ల చాలామంది నిరుద్యోగులై పోయారని, అందుచేత దీనిని రద్దు చేయాలని అని అంటున్నారు. యీ మద్యపాన నిషేధచట్టం విషయమై విచారించుటకుగాను ఒక Committee ని వేయడమైనది. ఆ కమిటీవారు పరిశీలించి ఒక సమగ్రనివేదికను సమర్పించారు. దాని నను సరించి మద్యపాన నిషేధమును రద్దుచేయాలని చెప్పి యిక్కడ యిపుడు రాద్ధాంత సిద్ధాంతములు జరుగుతున్నాయి. యీ మద్యపానంవల్ల దేశంలోని ప్రజలు చాలా హీనస్థితిలోనికి వచ్చుచున్నారు. చాలాచోట్ల యితర దేశము లలోకూడా యీ మద్యపానమును రద్దుచేయాలని చెప్పి ప్రయత్నములు చేశారు. అమెరికా, మొదలైన దేశములలో కూడా యీ మద్యపానమును రద్దు చేయడానికి ప్రయత్నించారు. కాని విఫలులై పోయారు. మన రాష్ట్రంలో యీ మద్యపాన నిషేధం యెలాగ అమలు జరుగుచున్నది యీ కమిటీవారు తెలియజేశారు. ఈ కమిటీ రిపోర్టుపై మనం అందరము చర్చించి యీ prohibition విషయంలో ఒక నిర్ణయానికి రావలసి వున్నది. దీనిని గురించి వచ్చే శాసన సభా సమావేశంలో చర్చించి ఒక తీర్మానానికి రావచ్చును. prohibition Committee వారిచ్చిన reportలో prohibition ఖచ్చితమైన పద్ధతిలో సక్రమంగా నడవడం లేదు. అందు చేత వారు, యేవిధంగా యీ prohibitionను యిపుడు యీ పరిస్థితిలో అమలు జరపాలో సూచించారు. దీనిపై వచ్చే సమావేశంలో సమగ్రమైన చర్చ జరిపి ఒక నిర్ణయం చేసుకోవలసిన అవసరం వున్నది. దీని విష యమై నిర్ణీతమైన విధానం సరిగా ననుసరించవలసియున్నది. యీలోపుగా యేవిధంగా యీ Prohibition ను అమలుజరపాలనీ ఒక నిర్ణీతమైన అభి ప్రాయానికి మనమంతా రావలసియున్నది. దీనికి మంత్రివర్గం కూడా అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం యీ Prohibition Committee నివేదికను అటుంచి, ప్రస్తుతం, నీరాను తీయడానికి మాత్రం అనుమతివ్వడానికి మాత్రం యీ ప్రభుత్వం నిశ్చయించింది. యీ నీరాను అనుమతించినంత మాత్రం చేత ప్రభుత్వానిక అంతఎక్కువగా రాబడిరాదు. వృత్తిలేని tappers కి

[SRI L. LAKSHMANA DAS] [26th March 1954

మాత్రం నిరుద్యోగం దొలగిపోయి వారికి జీవనోపాధి కలుగుతుంది. తరువాత వచ్చే సమావేశంలో యీ కమిటీ రిపోర్టుపైన సమగ్రమైన చర్చచేసి ఒక నిర్ణీత అభిప్రాయానికి తప్పకుండా రావాల్సివుంది. అసలు మద్యపాననిషేధం ప్రజానీకం యొక్క అభివృద్ధికి తోడ్పడలేదు. పేద ప్రజానీకం కూడా చాలా యిబ్బంది పడ్డారు. ప్రస్తుతం మంత్రి వర్గం అనుమతిచ్చిన నీరాకు అంగీకరించవలయునని కోరుతున్నాను. ఈ మద్యపాననిషేధాన్ని రద్దుచేస్తే దేశంలో పేద ప్రజానీకంయొక్క దుస్థితి ఇంకా ఎక్కువై పోతుంది. యీ మద్యపాననిషేధమును రద్దు చేసినట్లైతే ప్రభుత్వానికి రాబడి యెక్కువగా వస్తుంది. కాని అదంతా పేద ప్రజానీకం వద్ద నుంచే వసూలు చేయబడుతుంది. అందుచేత యీ మద్యపాననిషేధాన్ని రద్దు చేస్తే రాగల పరిస్థితులను గమనించాలని ఇప్పుడు అకస్మాత్తుగా మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తే రాగల పరిస్థితులను గమనించాలని హృదయపూర్వకంగా సభ్యులందరినీ కోరుతున్నాను. ఈనీరా అనుమతికి మీరంతా ఇపుడు ఒప్పుకొవలసించని హృదయపూర్వకంగా కోరుతున్నాను. మద్యపానమును నిషేధించడానికి ఇతరపాశ్చాత్య దేశాలలో కూడా ప్రయత్నించారు. అమెరికా దేశంలో కూడా యీ మద్యపానమును అరికట్టాలని ప్రయత్నం చేశారు. ప్రపంచంలోని ప్రతి దేశంలోనుకూడా త్రాగుడు మంచిది కాదనే అభిప్రాయం వున్నది. త్రాగుడు మానసికంగాను, శారీరకంగాసు అనర్థదాయకమని ప్రతి దేశస్థులు ఒప్పుకుంటారు. తరువాత త్రాగుడువల్ల మనిషికి కలుగు హానిని, రాజగోపాలరావుగారు వారి విశాలాంధ్ర పేపర్లొ దినదినము వ్రాస్తూ వచ్చారు. అయనే యీ రోజున యీ మద్యపాననిషేధం రద్దుకావాలని అంటున్నారు. అయితే దీనిని యేవిధంగా అమలు పర్చాలి అనే విషయమై ఇపుడు మనం ఒక నిర్ణీత అభిప్రాయానికి రావాలి. యీ మద్యపాన నిషేధమును యీ పరిస్థితులలో ఏ విధంగా అమలు పర్చాలో పరిశీలించడానికి యీ Prohibition Expert Committee ని వేయడం జరిగింది. వారు కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలన్నింటిని పరిశీలించి ఇప్పటి పరిస్థితులనుబట్టి దానిని యే విధంగా అమలు జరపాలో ఆలోచించి ఎదోవిధంగా చేయడానికి ప్రభుత్వానికి కొంచెం వ్యవధి యిస్తే బాగుంటుంది. ఈ విషయమై వచ్చే సమావేశంలో చర్చించి ఒక నిర్ణీత అభిప్రాయానికి రావలసియున్నది. ప్రస్తుతం దీనిని పాస్ చేయాలని సభ్యులంచరిని హృదయపూర్వకంగా కోరుతున్నాను. వచ్చే సమావేశంలో దీనిని చర్చించి ఒక నిర్ణీత అభిప్రాయానికి వద్దామని మనవిచేసుకుంటున్నాము."

SRI G. LATCHANNA:—"వచ్చే సమావేశం వరకు, అంతవరకు ఈ బడ్జెట్ అగుతుందా అండి ? బడ్జెట్‌ను వాయిదా వేయవచ్చా ?"

SRI L. LAKSHMANA DAS:—"లచ్చన్నగారు కొంతకాలం మంత్రిగా ఉన్నారు. బడ్జెట్‌ను వాయిదా వేయవచ్చునో వేయకూడదో వారికి బాగా తెలుసు. అప్పటివరకు బడ్జెటు వాయిదా పడదు అని నేననుకుం

26th March 1954] [SRI L. LAKSHMANA DAS]

టాను. అందుచేత ఈ బడ్జెట్‌ను అంతవరకు వాయిదా వేయవలసిన అవసరం వుండదు. ఇంతకు ఈ విషయమై వచ్చే సమావేశంలో చర్చించి ఒక నిర్ణీత అభిప్రాయానికి రావచ్చు. ఈలోగా యీ డిమాండును support చేసి యీ బడ్జెటును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈలోగా ప్రభుత్వం కూడా ముమ్ముందు చేయవలసిన కార్యక్రమం గురించి ఒక అభిప్రాయానికి వస్తారనుకుంటున్నాను. దీనిని గురించి అంత తీవ్రంగా ఆలోచించి దీనిని కేవలం ఒక ప్రభుత్వాన్ని పడగొట్టాలి అనే తలంపు లేకుండా ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఆలోచించి పాస్ చేయాలని, ప్రజా క్షేమాన్నీ, ప్రభుత్వం యొక్క మంచితనాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను."

SRI M. VEERABHADRAM:—"నాలుగు గంటలకు ఓటింగు తీసుకుంటామని చెప్పారు. టైమ్ చాలదు. ఇంకా ప్రతిపక్షనాయకుడు మాట్లాడాలి. తరువాత మంత్రిగారు జవాబు చెప్పాలి. కాబట్టి చర్చ ఎప్పుడు ముగించవలచారో తెలియజేయగోర్తాను—

"నాలుగు గంటలైన తరువాతకూడా చర్చ జరపాలని మీరు అభిప్రాయపడుతున్నారా? అని అడుగుతున్నాను. ఎపుడు మీరు ఓటింగుకు వస్తారో నిశ్చయంగా తెలియపర్చండి."

SRI PRAGADA KOTAIAH :—"అధ్యక్షా! ఇంతకుముందు మాట్లాడిన సభ్యులంతా మద్యపాననిషేదం రద్దుచేయాలని, దీనివల్ల అనేక మంది నిరుద్యోగులై ఉన్నారని, చెప్తూవచ్చారు. మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, అనగా దాదాపు 7 సంవత్సరములుగా ఈ మద్యనిషేధ చట్టము అమలులోవున్నది. ఈ మద్యపాన నిషేధంవల్ల చాలమంది దేశంలో సుఖంగా ఉంటున్నారు. అసలు సారా త్రాగడంగాని, కల్లు త్రాగడంకాని మంచిదికాదు. ఈ త్రాగుడువల్ల ప్రజానీకమునకు అనేకమైన దుర్వ్యసనములు అలవడి, వారు ఆర్థికంగా, చాలా యిబ్బందిపడడం జరుగుతుంది. మొత్తంమీద ఈ మద్యపాననిషేధం వచ్చినందువల్ల ప్రజలు చాలా సుఖపడ్డారనే చెప్పవలసివుంటుంది. అందువల్ల ఈ మద్యపాన నిషేధమును ఇంకా గట్టిగా, అమలుజరపాలని నేను మనవిచేస్తున్నాను. ఈ మద్యపాన నిషేధ చట్టం అమలుజరుపుటలో కొంచెంలోపం ఉండుటచేత దేశంలో అవినీతి, లంచగొండితనం పెరిగిపోతోంది. కాని ఈ పరిస్థితులలో ప్రకాశంపంతులు గారుకూడా ఈ మద్యపాననిషేదమును రద్దుచేయాలనే ఉద్దేశ్యంలో ఉన్నట్లు కన్పిస్తోంది. ప్రతిపక్ష సభ్యులు ఈ మద్యపాన నిషేధాన్ని రద్దుచేయాలనే ఆందోళన చేస్తున్నారు. కాబట్టి వారు ఈ అభిప్రాయానికి వచ్చారేమో అనుకుంటాను. మొట్టమొదట ఉమ్మడి మద్రాస్‌రాష్ట్రంలో ఈ మద్యపాన నిషేధాన్ని రాష్ట్రమంతటా ఒక్కసారిగా ప్రవేశపెట్టినది వారే. వారే తిరిగి దీనిని ఈ రాష్ట్రంలో రద్దుచేయాలనే అభిప్రాయంతోవున్నట్టు కన్పిస్తోంది. ఈ మద్యపాన నిషేధంవల్ల ప్రభుత్వానికి రాబడితగ్గింది, ముఖ్యంగా అనేక

[SRI PRAGADA KOTAIAH] [26th March 1954

మంది గీత పనివారు నిరుద్యోగులై చాలా బాధపడుతున్నారంటున్నారు. గీత పనివారికి వేరెపని కల్పించవచ్చు, కాని ఈ కొద్దిమంది గీతపనివారి వృత్తి కొరకు ఈ మద్యపాననిషేధాన్ని రద్దుచేస్తే దేశంలో ఈ త్రాగుడువల్ల చోరత్వం, జారత్వం, పెరిగి అవినీతి దేశంలో ఎక్కువైపోతుంది. ఈ త్రాగుడువల్ల దేశంలో అనేక దారుణములు జరుగుతాయి. ప్రజానీకం చాలా యిబ్బందుల పాలవుతారు. ఇప్పుడు ప్రభుత్వం నీరాను అనుమతించడానికి నిశ్చయించారు. దీనిలో వారి ఉద్దేశ్యం ఏమిటంటె, గీతకార్మికులకు పని కల్పించబడుతుందని, రెండవది, ప్రభుత్వానికి రాబడి హెచ్చుతుందని, మరొకటేమిటంటే దీనిని సులువైన పద్ధతిలో అమలుజరుపవచ్చునని, ఈ నీరాను అనుమతించడం వల్లకూడా చాలా నష్టాలున్నాయి. ఈ నీరాను అనుమతించినందువల్ల నీరా పేరుమీద కల్లును అనుమతించడం దేశంఅంతట కల్లుదుకాణాలు తెరవడమే అవుతుంది తప్ప అంతకన్నా ఏమీలెదు. ఈ నీరాను ప్రవేశపెట్టడంవల్ల ఈ నీరానె పుల్లకల్లుగా తయారుచేసి అమ్మటం జరుగుతుంది. యించు మించు మద్యపాననిషేధమును రద్దుచేసినట్లెఅవుతుందని మనవిచేస్తున్నాను. ఇంతకన్నా మద్యపాన నిషేధచట్టములో వున్నటువంటి లోపాలను సవరించి దీనిని అమలుజరుపటమే బాగుండెడిది. ఇపుడు నీరాను ప్రవేశపెట్టడంవల్ల గీత పనివారికి పని కల్పించుచున్నాము అనుకోవడం భ్రమ. యీవేళ రాష్ట్రంలో మొత్తం 18 లక్షల ఎకరముల బంజరుభూమివుంది. దానిని సక్రమంగా సాగుచేసుకొడానికి గీత పనివారికి, పెదప్రజానీకానికి ఇచ్చినట్లైతే గీత పనివారు ఇంకా లక్షలకొలది పేదప్రజలకు నికరమైన పని కల్పించినట్లవుతుంది. అపుడు ఈ మద్యపాన నిషేధమును రద్దుచేయవలసిన అవసరం వుండదు. వారికి పని కల్పించినట్లవుతుంది. లక్షలకొలది పేదవారికి వసతి యేర్పడుతుందని మనవిచేస్తున్నాను.

"తరువాత త్రాగుడు నిషేధించడం వ్యక్తిస్వాతంత్రాన్ని అరికట్టడం లాంటిది అనికూడా కొంతమంది వాదిస్తున్నారు. అది కేవలం యుక్తివాదం తప్ప సరియైనవాదం కాదు. మనిషి తప్ప త్రాగితే పతనం చెందుతాడని అందరూ అంగీకరించారు. మనిషి తానుచేసె చర్యవల్ల తాను మాత్రమే కాక తన కుటుంబంఅంతా పతనం అవుతూంటె అది వ్యక్తిస్వాతంత్ర్యంకాదు. మద్యపాననిషేధం కట్టుదిట్టంచేసి అమలుపరచడం అవసరంగా కన్పిస్తుంది. దీని అమలులోవుండే సాధకబాధకాలవల్ల దీనిని తిరిగి ప్రవేశపెట్టాలి అని చెప్పడం చాలా అన్యాయం. ఇక్కడవున్న శాసనసభ్యులలో త్రాగుడు కుటుంబానికిచెందిన శాసనసభ్యులు సాధారణంగా ఎవ్వరూ వుండకపో వచ్చును. నా కుటుంబంలో మద్యపాననిషేధం ప్రవేశపెట్టకపూర్వం నా సోదరులు కొందరు త్రాగుతూవుండేవారు. నేనుమాత్రమే ఆ దురలవాటుకు లోనుకాలేదు. ఈ నిషేధం అమలులోనికివచ్చాక వారంతా మానుకోడం జరిగింది. మా గ్రామంలో 64 చేనేత కుటుంబాలు వుంటే 40 కుటుంబాలకుపైగా ఈ అలవాటునుంచి బైలుపడినాయి 10, 12 కుటుంటుంబాల్లో ఇంకా త్రాగుతున్నారు. జాగ్రత్తగా పరిశీలనచేస్తే యావత్తు ఆంధ్రదేశంలో

26th March 1954] [SRI PRAGADA KOTAIAH]

త్రాగుడు చాలావరకు నిర్మూలించబడుతోంది. రామమూర్తి కమిటీవారు ఒక్క ప్రక్క పరిశీలించినారేకాని రెండవ ప్రక్క పరిశీలన చెయలేదని మనవి చేయుచున్నాను."

SRI T. NAGI REDDI:—"అధ్యక్షా, ఈమద్యపాననిషేధం గురించి చర్చలు చాలా జరిగినాయి. ఈ చర్చలో మనం చర్చించే కొన్ని విషయాలు అనేకసార్లు వచ్చినవే. క్రొత్తగా చెప్పడంవల్ల వుండబోయేదిలేదని నేను అనుకొంటున్నాను. అయినా కొన్ని విషయాలు మాత్రం చెప్పక తప్పదు. మొదటి విషయం మంత్రిగారు దీనిని ప్రవేశపెడుతూ రాజకీయోద్యమంలో చాలా ప్రధానమైన భాగంగా వుండిన మద్యపాన నిషేధాన్ని రాజకీయోద్యమానికి నాయకులుగా వుంటున్న కాంగ్రెసు పార్టీ ప్రవేశ పెట్టింది; దీనిని అమలు చేస్తాము అన్నారు. రాజకీయ ఉద్యమంలో చాలా ప్రధానమైన భాగాలు ఉన్నాయి. కాని వచ్చినటువంటి ప్రధాన లోపం యేమిటంటే రాజకీయ ఉద్యమం ఏది చేయమని కోరిందో, వాటిలో దేనిని చేయలేకపోయింది 7 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వం. వాటన్నింటికి ఏదో కారణం చెబుతూనే వున్నాం. రాజకీయ ఉద్యమంలోని ప్రధానమైన ఇతర భాగాలను అమలులో పెట్టక దీనిమీదనే ఇంతగా చెప్పడం భావ్యం కాదని గుర్తుకు తెస్తున్నాను. దీనిని అమలు పరచడం ఎట్లా అనే విషయానికి తరువాత వస్తాను. ఇది వుండాలి—ఎట్లా ? బలవంతం చేతనా ? ప్రభుత్వం త్రాగేవారిని జైలులో వేస్తారని బెదరించడం చేతనా ? లేక మరొకమార్గం ఏమైనా వున్నదా ? దీనిని ఒక చట్టం ద్వారా అమలు చేయాలనుకోడం చారిత్రక సత్యాన్ని దూరం చేయడం అవుతుంది. చారిత్రక అనుభవాన్ని అంగీకరించకపోవడం అవుతుంది. ఈ విషయాన్ని మంత్రివర్గం గుర్తించకపోతే మంత్రివర్గం ఈ విధానంలో వుండే లోపాలనే గుర్తించలేదని చెప్పవలసియున్నది. రాజ్యాంగ చట్టం గురించి ఎత్తారు మిత్రులు. ఉచిత విద్య చెప్పించాలి అని కూడా వున్నది రాజ్యాంగంలో. నిన్ననే elementary education మీద వచ్చిన report చదువుతున్నాను. ఉన్న కొద్ది పథకాలు తీసివేయడానికి కారణం డబ్బు లేక పోవడం. అందుచేత ఉచిత విద్య చెప్పించడం మానుకొన్నాము. దానిని మాత్రమే నొక్కి నొక్కి అమలు పరచాలి అంటున్నాము. అవసరమయితే గ్రామాలమీద సమిష్టిగా జరిమానాలు వేసి అయినా క్రొత్త ధోరణిలో నిర్బంధ విధానం అమలుపరచి అయినా అమలు చేస్తాం అంటున్నాము. ఈ పేరుతో ప్రజలమీద నిర్బంధవిధానం అమలుజరపడమే అవుతుంది కాని మద్యపాన నిషేధాన్ని అమలుపరచడం కాదు. లక్ష్మీనరసింహం దొరగారు మాట్లాడారు. ఆయన లాయరు. చాలా బాగా మాట్లాడారు. Reasoning కూడా బాగా వున్నది. పన్నుల సంగతి కూడా బాగా చెప్పారు. ప్రభుత్వానికి ఇపుడు నీరా మీద కొంత ఆదాయం వస్తుంది అని, అది పంచాయితీలకు ఉపయోగపడుతుందని అంటున్నపుడు పేద ప్రజలమీద పన్నులు వేయకూడదు అనే సిద్ధాంతం వదలిపోయింది. ప్రభుత్వ విధానంలో పేద ప్రజలమీద వేసే

[SRI T. NAGI REDDI] [26th March 1954

పన్నులే ఎక్కువ కాబట్టి దానికి ఆలోచించవలసింది ఏమీ లేదు. విధిలేని పరిస్థితుల్లో నీరా ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. మీరు అందరు దానిమీద పన్ను వేయాలి అనే విషయం అంగీకరించారు. ఇక రష్యాలో త్రాగుడు మాన్పడానికి ప్రయత్నం చేయలేదా అన్నారు. ఆ విషయమే చెప్పదలచుకున్నాను. దీనిని అమలుపరిచే విషయంలో, చరిత్రలో కొన్ని చోట్ల చేసిన experiments ఫలించాయి. ఎందుకు ఫలించాయి; యెక్కడ ఫలించాయి అనే విషయం ఆలోచించకుండా దీనిని అమలు పరచలేరు. 1922 కు పూర్వం రష్యాలో మద్యపాన నిషేధం అమలు పరచడానికి ప్రయత్నం చేశారు. కాని అది విఫలమైనది. అది రద్దుచేసి తిరిగి ఆచరణలో పెట్టారు. విప్లవం వచ్చిన తరువాత రష్యాదేశంలో మద్యపాన నిషేధం అమలు జరిపే చట్టం లేకపోయినా, నిషేధం రావడం, అమలు జరిగింది. ఎందుకు జరిగింది ? దేశంలోవున్న ప్రజలయొక్క ఆర్థిక, సాంఘిక, సంస్కృతికస్తోమతు ఎక్కువచేస్తే తప్పకుండా ప్రజల్లో వుండే దురలవాట్లను తప్పించడానికి సాధ్యమవుతుంది. అది జరగనంతవరకు అసాధ్యమవుతుంది.

ప్రోహిబిషను అమలు పరచడానికి చేసిన experiment వలన వచ్చిన ఫలితాలనుబట్టి evaluate చేసి జాగ్రత్తగా చూస్తే తేలిన ప్రధానమైన సత్యం యేమిటంటే, ప్రజలలోనున్న సాంఘిక దురలవాట్లను ప్రజలయొక్క ఆర్థిక స్తోమతు పెంచినట్లయితే సాధ్యమవుతుంది. అంతేగాని చట్టములు చేయడం వల్ల సాధ్యంకాదు. ప్రభుత్వం గుర్తించవలసిన విషయం యింకొకటి వున్నది. ప్రజలకు ప్రభుత్వం చేసిన జాతీయ వుద్యమ వాగ్దానాలు నెరవేర్చి ప్రజల ఆర్థిక స్తోమతును పెంచినట్లయితే యీ ప్రొహిబిషనును క్రమంగా అమలు పరచడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను. తక్కిన జాతీయ వాగ్దానాలసంగతి తలపెట్టకుండా ప్రొహిబిషను మాత్రం అమలు జరపడం సాధ్యంకాదు.

తరువాత యింకొక విషయం యేమిటంటే దొంగతనం చేయరాదని శాసనం వున్నప్పటికీ దొంగతనాలు జరుగుతున్నాయి కదా అని ఆ శాసనమును రద్దుచేయమంటారా అన్న వాదన గురించి ఒకమాట చెప్పాలి. ఇక్కడ ఒక వ్యక్తికి సంబంధించిన, సంఘానికి సంబంధించిన సంగతిక వున్న తార తమ్యము మరువరాదు. దొంగతనం అనేది ఒకరు మరొకరికి చేసేది. త్రాగుడు అనేది తనకు తాను చేసుకున్నది. ఈమాత్రం చిన్న తేడాను మనం ఆలోచించకపోవడం లెజిస్లేటర్సుగా వున్న మనం యీ బేధంను గమనించకపోవడం చాల పొరపాటని చెబుతున్నాను. ఇక పోతే యింకొక విషయం యేమిటంటే నగలు చేయించుకున్నారు అని చెప్పారు. Rural indebtedness పై experts వ్రాసిన రిపోర్టులు చూస్తే ఏ వర్గం అయితే మద్యపానానికి అలవాటుపడి వున్నదో ఆ వర్గం అయిన రైతులు, కౌలుదారులు rural indebtedness చూచినట్లయితే వారి అప్పుల బాధ్యత

26th March 1954] [SRI T. NAGI REDDI]

లేదని స్పష్టంగా కనిపిస్తుంది. ఎవరన్నా ఎక్కడన్నా సగలు చేయించు కున్నారన్నా, యిదివరకు త్రాగుటకు అలవాటుపడినవారు యిప్పుడు మాను కున్నారన్నా అది నూటికి ఒక వంతు లేక నూటికి .00001 వంతే వుంటుంది గాని పెద్దదికాదు. దీనిని బట్టి generalize చేస్తే సత్యానికి దగ్గరగా రాలేము. చిన్న మార్పును చూచి మద్యపాన నిషేధం అమలు విజయ వంతం అయిందని భావిస్తే అది ఆత్మ సంతృప్తి, ఆత్మద్రోహం self deception అవుతుంది కాని ప్రజల క్షేమం కాదు.

నీరా యిస్తున్నాం అన్నారు. చేస్తే మద్యపాన నిషేధం కట్టుదిట్టంగా అమలు పరచండి. లేకపోతే మద్యపాన నిషేధం తీసివేయండి. అంతే కాని నీరా తీయడానికి అనుమతిస్తే చెట్టుకు ఒక పోలీసు చొప్పున కావలా పెడతారా ? దీనిని ఎట్లా అమలు పరుస్తారు ? ప్రొహిబిషను Enquiry Committee రిపోర్టు చూస్తె నీరా తీయడం fail అయినట్టు, బెల్లం తయారు చేయడం లేదని వ్రాశారు. సవ్యంగా జరుగుతున్నదని అసత్యపు రిపోర్టులకు దారి తీస్తుంది యీ నీరా అనుమతించే విధానం. ఇది ఎట్లా తయారవుతుందంటే మద్రాసులో new education అమలు జరుపు తున్నట్టు తప్పుడు రిపోర్టులు వ్రాసిన అయ్యవారి report ల వలె వుంటుంది. నీరాను కల్లుగా మార్చకుండా చేస్తారని చెబితే అభ్యంతరం లేదు. అమలు పరచడానికి సాధ్యంకాని చట్టం వుంచితే self-deception తప్ప ప్రభుత్వం యిది చాల న్యాయంగా చేశాం అని చెప్పకోడానికి తప్ప వేరే ప్రయోజనం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను. Last లో ఒకరోజు కేటాయించి ప్రొహిబిషనును యెంక్వేయిరీ కమిటీ రిపోర్టు చర్యకు అవకాశం యిస్తామని చెప్పారు. అప్పుడు నేను ఆ చర్యలో దాని గురించి అసెంబ్లీ వచ్చిన నిర్ణయాన్ని అమలు పరుస్తారా అని అడిగితే రూల్సు ప్రకారం వీలుంటే చేస్తాం అన్నారు గాని సూటిగా వాగ్దానాలు నిలుపుకుంటాం అని చెప్పలేదు. Prohibition enquiry కమిటీ రిపోర్టు యింతవరకు చర్చకు పెట్టలేదు. ఒకవేళ పెట్టినా అసెంబ్లీ నిర్ణయం ఆచరణలో పెట్టగలమని చెప్పలేదు. ప్రొహిబిషను ఆచరణలో సాధ్యం కాదని ప్రతిపక్ష సభ్యులు చెప్పడమే కాకుండా ప్రభుత్వ పక్ష సభ్యులు కూడా ఒప్పుకున్నారు. ఇప్పటి వరకు తమ అభిప్రాయాలు తెలిపిన ప్రభుత్వపక్ష సభ్యులు యీ కోత తీర్మానాన్ని బలపరుస్తారనీ అదే విధంగా ప్రతిపక్ష సభ్యులుకూడా ప్రజాభిప్రాయంకు అనుగుణంగా యీ కోత తీర్మానాన్ని బలపరుస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వం వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.''

MR. SPEAKER:—the Hon. Minister will please reply.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— "అధ్యక్షా, మహాశయా, ఇంత వరకు యీసమస్యపైన యీ demand పైన ఎనిమిదిమంది గౌరవనీయులైన సభ్యులు దయతో మాటలాడినారు, ప్రతి పక్ష

[SRI S. B. P. PATTABHIRAMA RAO] [26th March 1954

నాయకులతో కలిసి. అయితే నేను demand మొట్ట మొదట ప్రతి పాదించినపుడు నాకు కలిగిన ధైర్యము కంటె వారి వారి యొక్క వాద ప్రతివాదములను విన్నతరువాత ధైర్యము హెచ్చుగాకలిగింది అని మనవిచేస్తున్నాను. నాకు సందేహం కలిగింది, ఏ ఒకరైనా మద్యపాన నిషేధం మంచిదికాదని చెబుతారేమోనని. మద్యపాన నిషేధం మంచిది కాదని అనడంలేదు. వున్న complaint అది ఆచరణ సాగలేదని మాత్రమే."

Sri T. NAGI REDDI:—"అసాధ్యము అని."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"అసాధ్యమో దుస్సాధ్యమో మాటలు యేవైనా మద్యపాన నిషేధం మంచిది కాదని యే ఒక్కరూ చెప్పలేదు. అందువలన నాకు ధైర్యం కలిగింది ప్రజలకు వుపయోగకరమైన పని న్యాయమైన పని అని నమ్మకం కలిగింది. అయితే నేను మనవిచేసేది యేమిటంటే వాద ప్రతివాదములకు సమయము కాదిది. ఆలోచించి చేయవలసిన సమయమిది. 8 మంది గౌరవనీయులైన సభ్యులు చెప్పినది సమగ్రముగా చర్చించారు. ప్రతి విషయంలోనూ కొంత మంచి కొంత చెడు వుంటుంది. మంచి హెచ్చుగా వున్నపుడు మంచి పని అంటాం. చెడు ఎక్కువగా వున్నపుడు చెడ్డపని అంటాం. మంచి హెచ్చుగా విన్నపుడు మంచి పని అనకతప్పదు. మద్యపాన నిషేధచట్టము మంచిదని మనవి చేస్తూ వున్నాను. అనుమానం లేదు. అందుచేత ధైర్యం వచ్చింది. అయితే ప్రభుత్వము యొక్క వుద్దేశ్యం తెలిపాము. ఆయా సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. వాటిలో ఒక్కొక్క అభిప్రాయానికి జవాబు నాచిన్న బుద్ధికి తోచినంత వరకు మనవి చేస్తూన్నాను.

వేమయ్యగారు త్రాగుడు విషయం B. C. నుంచి మొదలుపెట్టారు. ఈ త్రాగుడు చేపలు పట్టేవాండ్ల త్రాగుడుతో మొదలుపెట్టారు. త్రాగుడు ఋగ్వేదంలో చెడుగా గుర్తించారు. అయితే యజ్ఞ యాగాదులలో సురాపానము మంచిదన్నారు. సురాపానానికి నా definition 'నీరా'. నీరా త్రాగకుండా కూడ మత్తు ఎక్కుతుంది. త్రాగడంవల్ల మత్తు ఎక్కుతుంది అన్నది వేరే సంగతి. ఏమైనప్పటికీ ఇంతకు ఋగ్వేదము మొదలు త్రాగుడు చెడ్డ అన్నారు. ఐరోపాలో త్రాగుడు సంగతులు చెప్పారు. ఇతర దేశాలకు నేను వెళ్లలేదు. అందుకు అక్కడి సంగతులు నేను చెప్పలేను. రామమూర్తి కమిటీ రిపోర్టును చదివితే మీకు నాకు తెలుస్తుంది. మొదటినుంచి హిందూ దేశమునకు ఒక విధమైన విశిష్టత ఉందని, మన అభిప్రాయాలు ప్రపంచంలో ఏ ఇతర దేశాలతో సరిపోల్చడానికి వీలులేదని, అతీతమైనదనే నమ్మకం నాకుఉంది. అందువల్ల సురాపానం చెడుఅన్నవిషయం ప్రజాబాహుళ్యంలో చెడు అన్న అభిప్రాయంగానే ఉన్నది. త్రాగినవానియందు ఇతర దేశాలలో గౌరవం చూపుతారు. మనదేశంలో త్రాగినవానికి ఎంత దూరంలో వుంటారో మనకు తెలియకపోలేదు. వాండ్లు చేసే గలభా మన పల్లెలలో ఉన్న వారికి తెలుసును. అయితే ఇతర దేశాలలో, యూరపులో త్రాగుడు అలవాటు

26th March 1954] [SRI S. B. P. PATTABHIRAMA RAO]

వచ్చింది గనుక, మనదేశంలో యెందుకు రాకూడదని అంటే ప్రజలకు నష్టం కలుగజేస్తుంది అని నా అభిప్రాయం. ఆ అభిప్రాయంప్రకారం యే విధంగా త్రాగుడును నిర్మూలం చేయడానికి వీలు అవుతుందో చూడాలి. ఎంత చెప్పినా మద్యపానం చెడ్డదని వేమయ్యగారుకూడా చెప్పారు. ఆయన త్రాగడానికి ఇచ్ఛ గించినట్టు చెప్పలేదు. చిన్నప్పుడు ఒకటి రెండుసార్లు త్రాగినట్లు చెప్పారు. సంతోషం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నాను. నన్నే వేసుకుంటూఉన్నాను ఈ ప్రశ్న. ఎవరిని అడిగినా మన పిల్లలు త్రాగుతూఉంటే మనం చూస్తూ కూర్చుంటామని అనరు. నా పిల్లవాడు త్రాగుతూ వుంటే చూస్తూ వూర కుంటానా, ఇచ్చగిస్తానా? ఎవరికి అయినా సలహా ఇచ్చేముందు మనం ఆలోచించుకోవాలి. ఈ ప్రశ్నకు జవాబు వస్తే నేను వేరే చెప్పనవసరం లేదు. హిందూ దేశంలో బ్రతుకుతున్న మనం విశిష్టత ఉన్న ఆంధ్ర దేశంలో ఉంటున్న మనం—విశిష్టత అని ఎందుకు అంటున్నానంటే, ఆంధ్ర దేశమంతట మద్యపాన నిషేధం యిదివరకే అమలు చేయబడింది. ఈ మద్యపాన నిషేధాన్ని యే విధంగా సరిగా, ప్రజలకు లాభం కలిగేటట్టు చేయవలెననే విషయం ఆలోచించాలి. ఇది కేవలం సరిగా అమలు జరుగుతుందా, ప్రజలకు ఎంతవరకు కష్టం కలుగచేస్తుందనే విషయం మనకు తెలుసు. అది సరిగా పనిచేస్తుందా అంటే, సరిగా పని చేస్తు న్నట్లు లేదని ఒప్పుకోక తప్పదు. ఇది సరిగా పనిచేస్తూవుంటే యింత హడావిడి వచ్చేదికాదు. అందువల్ల ప్రజాసామాన్యానికి వీలుఅయిన పద్ధతు లలో పెట్టాలని చూస్తున్నాను. అందువల్ల ఈ డిపార్టుమెంటులో వివిధమైన మార్పులు పెట్టాలనేది మనము ఆలోచించుకొనవలసిన విషయం. ఆనాడు నామీద ఎంత గాలిదుమారము లేచినది, ఎంత విమర్శ చెలరేగినది ఇంకా మరచిపోలేదు. ఎంత విమర్శచేశారో వెనుకటి పుటలు తీసిచూస్తే మీకే కనిపిస్తుంది. అందుచేత ఉద్రిక్తులు కావద్దు. రాజగోపాలరావుగారు, విశా లాంధ్ర ఎడిటరు యింతలోనే ఉద్రిక్తులైతే ఎట్లా? సావధానంగా విని చేయ వచ్చు. ప్రతిపక్ష సభ్యులందరు యింతలోనే ఎందుకు కంగారుపడాలి. ఉన్నమాటఅంటే వులుకు ఎక్కువట. గుమ్మడికాయదొంగ అంటే బుజాలు... అన్ని మీరే చెపుతున్నారు. సామెతలకేమి నిన్న రాత్రి రేడియోలో చాలా విన్నాను. అందువల్ల నేను మనవిచేసేది రామమూర్తి కమిటీ ఆనాడు పెను గాలిలో వేసిన కమిటీ యేవిధంగా పనిచేసిందో మీకుతెలుసు. ఈ ఉదయమే నేను మీకు మనవిచేశాను. రామమూర్తి కమిటీవారు చాలా కష్టపడి పని చేశారు. స్వల్పకాలంలో పెద్దరిపోర్టు సమర్పించారు. దానిని మనం సమ గ్రంగా పరిశీలించవలసివుంటుంది. కమిటీ ఎంత దుమారం లేవదీసిందో అంతకంటే దుమారం లేవతీసింది కమిటీ రిపోర్టు. ఈ గాలిదుమారాలకు జడిసే ప్రభుత్వంకాదు ఇది. ప్రజాబాహుళ్యానికి యేది మంచిది అనే విష యమే మా దృష్టిలో వుంటుంది. గాలిదుమారాలకు భయపడేవాండ్లం కాదు."

An hon. Member:—"రిపోర్టు దుమారానికి కొట్టుకొనిపోయిందా?"

[26th March 1954

THE HON. SRI S B. P. PATTABHIRAMA RAO:—
"చూదురుగాని ఏమైంది. ఆ రిపోర్టు మీకు అందించి 10 రోజులు అయింది. నాకు వచ్చి 15, 16 రోజులు అయింది. దీనిని సమగ్రంగా పరిశీలించడానికి నాకు అవకాశం లేకపోయింది. అక్కడక్కడచూశాను, బడ్జెటు హడావిడిలో వున్నాము. విషయాలన్ని సమగ్రంగా యిచ్చినందులకు కమిటీవారికి నా కృతజ్ఞత తెలుపుకున్నాను. జాగ్రత్తగా చాలా విషయాలు తెలిపారని చెప్పాను. ప్రభుత్వ అభిప్రాయం యేమి prejudice కాలేదు. open mind open heart తో మేము అన్నీ పరీక్షచేస్తాము. మీరు తొందరపడవద్దని మనవి చేస్తున్నాను. ఇంతపెద్ద విషయంమీద యే రాష్ట్రానికి దక్కని గౌరవం మనకు దక్కిందని సంతోషించవలసిన సమయంలో దీనిని యే విధంగా సమన్వయపరచాలనే విషయం ఆ రిపోర్టును సమగ్రంగా పరిశీలించిగాని, ఒక నిర్ణయానికి వచ్చేందుకువీలుగా, వచ్చే సమావేశంలో ఈ రిపోర్టును పెడతాం. ఒక రోజు కేటాయిస్తాం. సమగ్రంగా చర్చించి, ఒక నిర్ణయానికి వస్తామని చెప్పాం. లిఖితపూర్వకమైన హామి యివ్వాలంటే మేము యేమిచెప్పేది? High Court decision మీరు చేస్తే మేము అమలుపరచడం లేదా? నిర్ణయం ప్రతిపక్షంవారిదిఅయినంతమాత్రాన వేరేరకంగా చేశామా? ఈ అనుమానం మీకు ఎందుకు కలుగవలెను. నేను చాలా బాధపడుతూఉన్నాను. మీరు మేము కలసి ఆంధ్రరాష్ట్రాన్ని బాగుచేయాలని మేము అంటే, అన్నింటికి శంఖలు తెచ్చి, యేవొ ప్రశ్నలపరంపరలు కురిపిస్తే దేశం ఎక్కడికి పోతుంది? మనం ఎక్కడికి వెళ్ళుతాం అని అడుగుతున్నాను. ఎంత ఓపిక ఉన్నప్పటికీ; నాగిరెడ్డిగారు అప్పుడప్పుడు లేస్తూవుంటారు. ఏమైనప్పటికి ఒక విషయం మనవిచేస్తున్నాను. మేము హామియిచ్చినా మీరు నమ్మకపోవచ్చు. మేము మద్యపాననిషేధం రద్దుచేయాలంటే మీరు ఉంచాలని, మేము వుంచాలంటే, మీరు రద్దుచేయాలనే కక్షతో వున్నారు. ప్రతిపక్షం అంటే కమ్యూనిస్టుపార్టీతో మాట్లాడుతున్నాను. శ్రీ వేమయ్యగారు, కొంత బీదలకు మేలు చేసిందని ఒప్పుకున్నారు. కాని మొత్తంమీద దీనికి వ్యతిరేకించారు. హరిజనులకు ఇది ఎంతవరకు ఉపకరిస్తుంది, హరిజనుల, కష్టాలు ఎంతవరకు తొలగిస్తుంది; షెడ్యూలు Caste యొక్క మంచిని కోరేవాడిని గనుక, వారి అభివృద్ధిని కోరినవాడిని గనుక ఈ మద్యపాన నిషేధం, కోరుతున్నాను. అట్లాగాకుండా, ఈ మద్యపాన నిషేధం తొలగిస్తే—వీరంతా త్రాగి, తైతక్కలాడుతుంటే, వీరి జనవాడలన్నీ ఎట్లావుంటాయో వూహించండని నేను హృదయావేదనతో అడుగుతున్నాను. విజయనగరం రాజాగారు మాట్లాడారు. నా దురదృష్టముకొద్దో ఏమో వారు చెప్పిన విషయాలు, నా తలకు మించినటువంటి పై స్థాయిలోకి పోయినాయి. అందులో, మద్యపాన నిషేదమునకు సంబంధించినంతవరకు కొద్దిగా మాత్రం వుంది. నా పై స్థాయికి పోయిన విషయాలను వారికే వదలిపెట్టుతున్నాను. నీరా, అంటే ఏమిటని, అడిగారు. మద్రాసులో చేశారట. సాయంకాలం అయ్యేసరికి మద్యంగా మారిందని అన్నారు. ఈ నీరా

హెచ్చుకాలము వుంటే, కల్లు అవుతుంది. అందుకోసం—ఈ నీరానుండి, బెల్లం, పంచదార, చేయవచ్చును. శ్రీ అప్పారావుగారుగూడ, నీరానుండి బెల్లం, చక్కెర తయారుచెసే, ఒక Factory ని, తమ తాలూకాలోగాని, పశ్చిమ గోదావరి జిల్లాలోగాని పెట్టమనిచెప్పారు. తప్పకుండా, ఆ విషయం ఆలోచిస్తామని చెప్పాను. అది, ఇప్పటికి నా దృష్టిలోవుంది. నీరాలోనుండి, బెల్లం వస్తుంది, చక్కెర వస్తుంది. దీనికి ఒక Factory నిజంగా, అవుసరమే. నీరాను తయారుచేసినప్పుడు అందులోనుండి, బెల్లం, చక్కెరను తయారుచేయించి, దేశంలో అందరికీ లాభం గలుగచేద్దామని, ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము. ఒక్క విషయం చెబుతున్నాను. మద్య పాన నిషేదం, సరిగా పనిచేయటంలేదనే — ఒక్క నీరాకు పర్మిట్ యివ్వాలని చెప్పాను. రామమూర్తి కమిటీవారు, సమాధానం చెప్పారు. ప్రొహిబిషన్ కో-ఆపరేటివ్‌వారి చేతులలో వుండటం మూలంగా, యిదిసరిగా పనిచెయలేదని అభిప్రాయం వెలిబుచ్చారు. అందుకనే గ్రామ పంచాయతీలకు వదలి పెట్టాము నేను చెప్పింది, సరిగా అర్థము చేసుకోలేదెమో అని, నా అభిప్రాయం. ఇది ఇకముందు సరిగా జరగాలనే పంచాయితీ చేతులలో వదలిపెట్టుతున్నాము. నీరాను వుపయోగిస్తే సత్ఫలితంగా వుంటుంది. గీత పనివారికి, పనివారికి—మళ్లీ గీత గీసుకునే అవకాశం వస్తుంది. కమ్యూనిస్టు పార్టీవారు చెప్పింది నేను వదలివేయలేదు. గ్రామాలను ఏవిధంగా బాగుచేయాలని కొంచెము ఆలోచించి – సరిగా చేయటానికి ప్రయత్నిస్తారని నేను నమ్ముతున్నాను. పంచాయితీలలోమాత్రం, దెబ్బలాటలు-అల్లరులు వుండవా, వారుమాత్రం సరిగా చేస్తారా అంటే,—ఎక్కడైనా, అట్టివి, వుంటే వుండవచ్చును. కాని, గ్రామాధికారి, పలుకుబడిగలవారె ఎన్నుకోబడుతాడు గనుక జరుగుతుందని యిచ్చాము. గ్రామాలలోని ప్రజలకు లాభం చేయటానికే, పంచాయితీబోర్డు ప్రెసిడెంటు ఎన్నుకోబడతారు. కనుక తప్పకుండా యిది సరియైన పద్ధతిలో, నడుస్తుందనే అభిప్రాయం వుంది. గ్రామాల మంచికోసం, తలంచినప్పుడే మంచి జరుగుతుంది. శ్రీ దొరగారు చెప్పిన ప్రతి వాక్యంతోటి నేను ఏకీభవిస్తున్నాను. వీరు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా వుండి, అనేక విషయాలు పరిశీలించిచెప్పారు. నీరా యివ్వటం ఏమిటి ? అదిగూడ యివ్వగూడదని చెప్పారు. గీత పనివారికి లాభం కల్గుతుందని, అవిధంగాచేయాలనే వుద్దేశ్యమునకువచ్చామని చెప్పుతున్నాను. శ్రీ వరదాచార్యులుగారు సరిగా చెప్పారు. చివరికి తిరుపతి వెంకటేశ్వర స్వామికిగూడ, దణ్ణము పెట్టారు. రామమూర్తి కమిటీని ఎందుచేత అమలు చేయలేదని విమర్శించారు. యిది వచ్చింది 15 వ తారీకున, దీనిమీద చర్చించి, ఒక నిర్ణయానికి రావడానికి అవకాశం వుండాలి. అది పెద్ద రిపోర్టు. వచ్చే శాసన సభలో ఒక తారీకు పెట్టుకుందాం. అంతేగాని, తొందర తొందరగా, కావాలనటం, మంచిదిగాదని నా అభిప్రాయం. నా Area లో ఒక్కబొట్టు సారాయి వాడలేదు."

[26th March 1954

SRI G. LACHANNA :—"మంత్రిగారి యేరియాలో సారాయి వాడకం గురించి ఋజువుపర్చడానికి ఒక Enquiry కమిటీని వేయించండి."

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:— "తప్పకుండా చేస్తాను. అల్లా జరుపవలసినదే? లక్ష్మణదాస్‌గారు పేదవారిమీద వచ్చిన సొమ్మునుగురించి చెప్పారు. కోటయ్యగారు మధ్యపాన నిషేధం గురించి అందులోని కష్టాలనుగూడ చెప్పారు. ప్రతిపక్షం నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు, జాతీయ ఉద్యమము ప్రధానమైనదని చెప్పారు. జాతీయ ఉద్యమాలు చాలా వున్నాయి. దీని విషయమై, మాత్రమే ప్రాధాన్యానికి, యెందుకురావాలి ? యింకా చాలావున్నాయిగదా, అని చెప్పాను, యేమైనా లోటువుంటే సరిచేసుకోవచ్చును. ఉచిత విద్యను గురించి చెప్పారు. Land reform గురించి చెప్పారు. దీనికి ఒక కమిటీని వేశాం. కొత్త రాష్ట్రంవచ్చి 5 నెలలు అయింది ప్రభుత్వం, యెంతవరకు పేద ప్రజానీకమునకు మంచి చేయటానికి అవకాశం వుందో, అంతవరకు త్వరగానే చేయాలని ప్రయత్నిస్తున్నాము. యెక్కువ మొత్తమును, అడగటం లేదు. ఇది వేరొకటి ఖర్చునే అడిగాం. రామమూర్తి కమిటీ రిపోర్టును పరిశీలనచేసి, మరొక రోజు నిర్ణయం చేసుకోవచ్చును. కాబట్టి cut motions with draw చేసుకొని యీ demand ను, బలపర్చవలసినదిగా, కోరుచున్నాను."

SRI C. V. K. RAO:—"point of informaton; sir. అధ్యక్షా, నెల 15 రోజులు క్రితము తయారు చేసినటువంటి ఈ Prohibition Enquiry report మంత్రిగారు చదువుకోలేదని చెప్పారు. Time సరిపోక ఉండవచ్చు. కాని కనీసం ఒక పేజి మాత్రమే ఉన్నటువంటి recommendation అయినా చదవలేదా ?"

THE HON. S. B. P. PATTABHIRAMA RAO:—"నేను చదివాను గాని, పూర్తిగా, సమగ్రంగా పరిశీలన దృష్టితో ఈ రిపోర్టులో ఉన్నటువంటి maps diagrams ఇవన్నీ study చేసి చదువలేదు. తరువాత నెల 15 రోజులైందన్నారు. అది తప్పు information అంటున్నాను. అసలు అది మా చేతికి ఫిబ్రవరి 17 వ తారీఖు వచ్చింది. వెంటనే Press కు పంపించాము. అక్కడనుంచి మార్చి 15 తారీఖున వచ్చింది. వచ్చి ఇప్పటికి 11 రోజులే అయింది. ఈ 11 రోజులలో దీనిని సమగ్రంగా పరిశీలించలేదు. దానిలోని అక్షరక్షరము నేను పరిశీలించలేదు. ఇటువంటి పెద్ద నిర్ణయము చేసుకొనేటటువంటి విషయములో సమగ్రంగా పరిశీలించకుండా చెప్పడమనేది మంచిదిగాదని మనవి చేస్తున్నాను."

SRI S. VEMAIAH:— "అధ్యక్షా, మంత్రిగారు చెప్పడంలో హరిజన వాడలకు సారాయి తీసుకువెళ్లి, వాళ్లు త్రాగి చెడిపోయేందుకు దోహదమిస్తున్నారని తమ హృదయ వేదనను తెలియజేశారు. ఒక విషయము వారికి మనవి చేస్తున్నాను. వారు ఎంత సహృదయ బుద్ధితో ఉన్నారో అంత

26th March 1954] [SRI S. VEMIAH]

కంటె సహృదయంతో ఉన్నామని చెప్పుతున్నాను. ఇప్పుడు అనేకచోట్ల చూస్తున్నాము. వ్రాతలో లేనటువంటి శాసనాలు బాగా అనుసరిస్తున్నారు. కాని వ్రాతలలో ఉన్నటువంటివి ఎంతమాత్రము అనుసరించడం లేదు. ఎన్ని వ్రాతలు ఉండినప్పటికిని ప్రయోజనం లేదు. కాని మనిషిని మనిషి అర్థం చేసుకొని ప్రవర్తిస్తే ఏ పనైనా సక్రమంగా జరుగుతుంది. ఇటువంటి ప్రభుత్వ విధానాలు మారెంతవరకు పరిస్థితులు బాగుపడవని చెప్పుచున్నాను.

SRI M. SUBBA REDDI:—అధ్యక్షా, రాయలసీమ స్వతంత్రుల తరఫున మాట్లాడుతూ, మా వైఖరిని తెలియపరుస్తున్నాను. ఇంతవరకు మేము ప్రభుత్వాన్ని అన్ని విషయాలలోను బలపరుస్తూ వచ్చాము. అయితే ఈ Prohibition లో మాత్రము మొదటినుంచి మేము వ్యతిరేకిస్తూనే ఉన్నాము. నేడుకూడ దీనిని వ్యతిరేకించాలనే తీర్మానానికి వచ్చాము. కాని ప్రభుత్వమువారు వచ్చే నెలలో Ramamurthi గారి కమిటీ రిపోర్టును అసెంబ్లీ ఎదుట పెట్టుటకు అవకాశమిస్తున్నామన్నప్పుడు House చెయ్యబోయే తీర్మానం మేరకు నడచుకొనడము, లేక రాజీనామా నివ్వడం యేర్పడుతుందని చెప్పినందువల్ల ప్రభుత్వమును ఇప్పుడు support చేయాలని అనుకొన్నాము.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—అధ్యక్షా, నేను రెండు సంవత్సరాలబట్టి Prohibition కు against గా మాట్లాడుతూ ఉండినాను, కాని, ఈ Prohibition కన్నా ఆంధ్రదేశములో సరియైన పరిపాలన అవసరమనేదే ముఖ్యంగా తీసుకొని ఆ ఉద్దేశ్యంతో ఇప్పటి మంత్రివర్గము యొక్క పరిపాలనను బలపరచేందుకుగాను, వారు ఈ విషయంలో ఒకనెల గడువు అడిగారు కాబట్టి, ఇప్పుడు నేను కూడ గవర్నమెంటును support చేయాలని అనుకొన్నాను.

MR. SPEAKER :—I shall now put the cut motion of Sri T. Nagi Reddi to the vote of the House.

The question is:—

"That the allotment of Rs. 38,16,700 under Demand II State Excise Duties, be reduced by Rs. 100."

The motion was declared lost. The opposition demanded a poll and the House divided thus.

Ayes.

1. Sri T. Nagi Reddi.
2. Sri Pillalamarri Venkateswarulu.
3. Sri M. Hanumantha Rao.
4. Sri K. Venkiah.
5. Sri C. Pulla Reddi.

6. Sri G. Bapanayya.
7. Sri C. V. K. Rao.
8. Sri K. Rajagopala Rao.
9. Sri K. Krishna Rao.
10. Sri Vavilala Gopalakrishnaiah.
11. Sri G. Latchanna.
12. Sri P. V. R. Gajapathy Raju.
13. Sri M. Venkata Subba Reddy.
14. Sri M. Veerabhadram.
15. Sri G. Satyanarayana.
16 Sri K. Govinda Rao.
17. Sri G. Yellamanda Reddi.
18. Sri D. Seetharamiah.
19. Sri T. Potha Raju.
20. Sri P. Venkatasiviah.
21. Sri Saka Venkata Rao.
22. Sri T. Lakshminarayana Reddi.
23. Sri G. C. Kondayya.
24. Sri N. V. Rama Rao.
25. Sri K. V. S. Padmanabha Raju.
26. Sri R. Siddanna Goud.
27. Sri K. Venkatakurmi Naidu.
28. Sri V. Sri Krishna.
29. Sri Chandra Ramalingiah.
30. Sri M. Lakshmanaswami.
31. Sri N. Sivarami Reddi.
32. Sri B. Sankarayya.
33. Sri G. Rama Rao.
34. Sri P. S. Ramachandra Rao.
35. Sri K. Subba Reddi.
36. Sri M. Bapaiah Chowdary.
37. Sri B. Gangayya Naidu.
38. Sri P. Pundarikakshacharyulu.
39. Sri K. Appala Naidu.
40. Sri A. Venkataramaraju.
41. Sri V. Rama Rao.
42. Sri B. Lakshminarasa Raju.
43. Sri P. Rama Rao.
44 Sri G. Anjaneyalu.
45 Sri G. Joseph.
46. Sri M. Narayanasamy.
47. Sri K. Malakondayya.
48. Sri K. Pattabhi Ramaiah.
49. Sri P. Bapu Naidu.

26th March 1954]

50. Sri G. Suryanarayana.
51. Sri S. Kasireddy.
52. Sri D. Lakshmayya.
53. Sri K. Ranga Rao.
54. Sri P. Syamasundara Rao.
55. Sri C. Prabakara Chowdary.
56. Sri G. Nageshwara Rao.
57. Sri P. Narasimha Reddi.
58. Sri R. Venkatajagga Rao.
59. Sri M. Kune Rao.
60. Sri Kavali Narayana.
61. Sri M. Pentanna Naidu.
62. Sri S. Vemiah.
63. Sri V. Chidanandam.

Noes.

1. The Hon. Sri T. Prakasam.
2. The Hon. Sri N. Sanjeeva Reddi.
3. The Hon. Sri K. Koti Reddi.
4. The Hon. Sri T. Viswanatham.
5. The Hon. Sri D. Sanjivayya.
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao.
7. The Hon. Sri P. Thimma Reddi.
8. Sri N. Sankara Reddi.
9. Sri Raja Meka Appa Rao.
10. Sri N. Ramabhadra Raju.
11. Sri R. Lakshminarasimham Dora.
12. Sri Y. Audinarayana Reddi.
13. Sri K. V. Ramesam.
14. Sri P. Ranga Reddi.
15. Sri T. N. Venkatasubba Reddi.
16. Sri L. Lakshmana Das.
17. Sri K. V. Vema Reddi.
18. Sri B. Krishnamurthy Rao.
19. Sri K. Varadachari.
20. Sri K. Balanarayana Reddi.
21. Sri A. Venkatramiah.
22. Sri Ch. S. R. V. P. Murthy Raju.
23. Sri Srungaram.
24. Sri K. Veeranna Padal.
25. Sri C. Subbarayudu.
26. Sri Pragada Kotaiah.
27. Srimathi Thamma Kotamma Reddi.
28. Sri V. V. Krishnam Raja Bahadur.

29. Sri P. Sangamnaidu.
30. Sri H. Ramalinga Reddi.
31. Sri P. Satyanarayana Reddi.
32. Sri G. Nagabhushanam.
33. Sri P. Venkataswami Reddi.
34. Sri T. Mallayya.
35. Sri Y. V. Krishna Rao.
36. Sri Raja Sagi Suryanarayana Raju.
37. Sri K. Ramiah.
38. Sri Asi Nelladrirao Reddi.
39. Sri K. Adikesavalu Naidu.
40. Sri D. Ramabrahmam.
41. Sri H. Satyanarayana Dora.
42. Sri T. C. Atchannaidu.
43. Sri K. Suryanarayana.
44. Sri K. Shanmugam.
45. Sri D. Narayana Raju.
46 Sri P. Gopalakrishna Reddi.
47. Sri K. Chenchurama Naidu.
48. Sri D. Dasaratharamaiah Naidu.
49. Sri K. Ramamurthy.
50. Sri B. Ramakrishna Reddi.
51. Sri K. Ramaiah Chowdary.
52. Sri K. Srinivasulu.
53. Sri K. Venkatanarayana Dora.
54. Sri Ch. Indrayya.
55. Sri K. Santhappa.
56. Sri S. Narayanappa.
57. Sri G. Sivasankara Reddi.
58. Sri Thota Ramaswamy.
59. Sri P. Venkatasubbayya.
60. Sri P. Gunnayya.
61. Sri M. Doraikannu.
62. Sri R. B. V. Sudarsana Varma
63. Sri P. Chinnamma Reddy.
64. Sri M. Subba Reddy.
65. Sri Bojja Appalaswamy.
66. Sri K. Venkata Shetty.

Ayes 63, Noes. 66, Neutral nil.

The motion was lost.

(The announcement of the result was greeted with cheers from the Government Blocks.)

26th March 1954]

MR. SPEAKER:—"There is another cut motion. Does the Hon. Member, P. V. R. Gajapathi Raju press it to a division."

SEVERAL OPPOSITION MEMBERS:—A voice vote may be taken.

MR. SPEAKER:—"The question is:

"That the allotment of Rs. 38,16,700 under Demand II—State Excise Duties, be reduced by Rs. 100."

The motion was lost.

MR SPEAKER:—"I shall now put the main Demand to the vote of the House.

The question is:

"That Government be granted a sum not exceeding Rs. 38,16,700 under Demand II—State Excise Duties."

The motion was carried and the grant was made.

Demand XV—Education.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO:—"Mr. Speaker, Sir, on the recommendation of the Governor I move:

"That Government be granted a sum not exceeding Rs. 4,30,44,900 under Demand XV—Education."

అధ్యక్షా, **15** వ డిమాండ్ అయిన విద్యకు రు. **4,30,44,900** లకు మించని మొత్తాన్ని ప్రభుత్వానికి కేటాయించవలసినదిగా గవర్నరు సిఫారసు పైన నేను కోరుతున్నాను.

స్వాతంత్ర్యం సిద్ధించటంలో ప్రజానీకంలో విద్యాశక్తి వృద్ధి చెందింది. స్వరాష్ట్రం అవతరించాక ప్రతి పిల్లకు, పిల్లాడికి అక్షరాభ్యాసం చేయించవలె ననే చైతన్యం ప్రతి తెలుగు యింటిలోనూ ప్రతిబింబిస్తుంది. ఇది మన భవిష్యత్తుకు చాలా శుభ చిహ్నం. విద్యను మించిన విత్తం లేదనే సంప్రదాయం మనది. అన్నిటికన్న విద్య అంటే మనకు ఎక్కువ గౌరవం. సింహాసనాల దగ్గఱనుంచి నమోవాకము లందుకున్నది విద్య మనదేశంలోనే. నిజానికి జీవితంలో ఇతర రంగాలన్నీ ఒక యెత్తు. విద్యారంగము ఒక యెత్తు. అందువల్లనే లక్ష్మీసుతులు కూడ సరస్వతీ కుటీరం వద్ద పడిగాపులు కాస్తూవుంటారు.

[SRI S. B. P. PATTABHIRAMA RAO [26th March 1954

మన రాజ్యాంగం నిర్దేశించింది. పదేళ్లలో ప్రాథమిక విద్యను పూర్తిగా అమలు జరుపాలని. మనం ఒకే ఒక లక్ష్యంగా నిర్ణయించుకున్న ప్రజాస్వామిక వ్యవస్థకు పునాది విద్య.

అందరకూ ఓటింగు హక్కు వచ్చిందిగదా, ఇంక కావలసినదేముంది, అని మనం మైమరచి వుండకూడదు. ఓటింగు హక్కుతోపాటు విచక్షణా శక్తి, వివేకం ప్రతివారూ అలవరచుకోవాలి. ఇందుకు విద్య తక్షణావసరం.

మన ప్రభుత్వం ఏర్పడి కొలదికాలమే యయినప్పటికి, ఇతర రంగాల్లో వలెనే విద్యారంగంలోనూ పురోగమనం వేగంగా వున్నది. ముఖ్యంగా చెప్ప వలసినది తిరుపతిలో కొత్త విశ్వవిద్యాలయాన్ని స్థాపించటం. దీనితో ఆంధ్ర దేశ విద్యా చరిత్రలో ఒక ఉజ్వల ఘట్టం ఆరంభమైంది.

నవశక్తితో స్పందిస్తున్న జాగృత ఆంధ్ర దేశానికి విశాఖపట్నంలోని విశ్వవిద్యాలయం ఒక్కటి చాలదు. వైజ్ఞానికంగా, సాంకేతికంగా, సాంస్కృతికంగా విద్యాప్రభావం వడిగా, విస్తారంగా ప్రసరిస్తున్న ఈ రోజుల్లో మనకు, మన భావి పౌరులకు ఒక్క విశ్వవిద్యాలయం చాలదు.

తిరుపతి విశ్వవిద్యాలయం కేవలం మరొక విశ్వవిద్యాలయంగానే వుండదు. మిగతా విశ్వవిద్యాలయాల కన్న ఈ విశ్వవిద్యాలయాన్ని విశిష్టంగా నడపాలని మా సంకల్పం. ఈ సందర్భంలో కూడా గౌరవనీయులైన సభ్యులందరి సంపూర్ణ సహకారాన్ని అభిలషిస్తున్నాను.

మళ్లీ కళాశాలలు తెఱచేప్పటికి, ఈ విశ్వవిద్యాలయం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంలో ఒక ప్రత్యేకోద్యోగి నియమింపబడ్డారు. ఒక ముసాయిదా బిల్లు తయారు చేయబడుచున్నది. ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నివాస వసతులు సమకూర్చబడుతాయి. బోధన, పరిశోధనలలో ప్రత్యేక కృషి సల్పబడుతుంది. మూడు సైన్సు సబ్జెక్టుల్లో ఆనర్స్ కోర్సులు ఏర్పాటు చేయబడుతాయి.

సైన్సు సబ్జెక్టుల్లో ఆనర్స్ కోర్సు విషయమై కొందరు విమర్శిస్తున్నారు. కాని నాకు తెలిసిన దానిబట్టి, విశాఖపట్నంలో తప్ప మిగతా కళాశాలలన్నిటిలోకి శ్రీ వెంకటేశ్వర కళాశాలలోని పరిశోధనాలయాలు ఉత్తమమైనవి. కాబట్టి వసతులు లేనిచోట్ల, కొత్తచోట్ల ఈ కోర్సులను ఆరంభించటంకన్న, ఇదివరకే అభివృద్ధి చెందిన చోట ఏర్పాటు చేయుటయే అన్నివిధాలా వీలు ఆర్థికంగా కూడా. అనంతపురం లోని పరిశోధనాలయాలు కూడా పటిష్టమైనవనే విన్నాను. ఏమైనా ఈ విషయంలో ఏమీ తొందర పడనక్కరలేదు. ప్రత్యేకోద్యోగి రిపోర్టు వచ్చాక చూసుకోవచ్చు.

తిరుపతిలో కొత్తగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచటం వలన విశాఖ పట్నపు ఆంధ్ర విశ్వవిద్యాలయం పై ప్రభుత్వం చిన్నచూపు చూడవచ్చు

26th March 1954]

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

అనే అపోహ కొందరికి వున్నది. కాని ఇది నిరాధారం. ఇట్టి అపోహలకు బహుశః ప్రాంతీయదృష్టి కారణం కావచ్చు.

ఈ రెండు విశ్వవిద్యాలయాల మధ్య పోటీ భావానికి తావులేదు. వుంటే ఒక్కటె పోటీ వుండాలి. ఎవరం ఆంధ్ర దేశానికి ఎక్కువ సేవ చేయగలమా అని.

రెండు విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకనిధులు ఏర్పాటు చేయబడు చున్నవి. ఈవివరాలు బడ్జెటు మెమోరాండపు 98 వ పేజీలో చూడవచ్చు.

రాయలసీమలోని కళాశాలలు, నెల్లూరులోని కళాశాలలు, తిరుపతి విశ్వవిద్యాలయానికి చేర్చబడుతాయి. కడప, అనంతపురం ప్రభుత్వ కళా శాలల్లో కొత్తకోర్సులు ప్రారంభం కానున్నవి. కర్నూలు ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాల అభివృద్ధి చేయబడుతోంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతపు అభివృద్ధికై ప్రభుత్వం అమలు జరుపుతున్న కార్యక్రమాలను సూచిస్తాను.

రాజమండ్రి ట్రైనింగ్ కళాశాలలో, మాష్టర్ అఫ్ ఎడ్యుకేషన్, అను ఒక డిగ్రీ కోర్సును ప్రారంభిస్తున్నాం. గుంటూరులోని స్త్రీ కళాశాలలో అధికంగా కొత్త కోర్సులను ఏర్పాటు చేస్తున్నాం. ఈ కళాశాలకు పై అంతస్తు నిర్మింపబడుతుంది. రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో కొత్తగా కొన్ని కోర్సులు నడుప బడుతాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రు **8,36,000** లు కేటాయించాం. ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలకు రు **9,16,000** లను కేటాయించాం. స్త్రీల ప్రభుత్వ కళాశాలలకు రు **1,14,000** లు, ఇతర కళాశాలలకు రు **5,92,000** లు, ప్రభుత్వ ప్రొఫెషనల్ కళాశాలలకు రు **1,85,000** లు కేటాయించట మైనది.

ఆంధ్రదేశానికి ఈ విశ్వవిద్యాలయాలు రెండూ రెండు కళ్ళవలెవుండాలి.

సెకండరీ విద్య-2

ఇక సెకండరీ విద్యారంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని క్లుప్తంగా చెప్పుతాను.

ప్రభుత్వం నడుపుతున్న బాలబాలికల సెకండరీ స్కూళ్ళకు మొత్తం రు **5,26,000** లను కేటాయించాం. ప్రభుత్వపు యితర సెకండరీ స్కూళ్ళ వాటా మొత్తం రు **15,62,000** లు. స్థానిక సంస్థల గ్రాంట్లు క్రింద కేటా యింపబడిన మొత్తం రు **20,73,000** లు.

[26th March 1954

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

ఆంధ్ర దేశంలో ఎటుచూసినా ఏదో మిడిల్ స్కూలులు, హైస్కూలు శంఖుస్థాపనోత్సవం జరుగుతూనే వుంటుంది. ఇది వరకు పొలాలగట్ల పైన చెరువుల ఒడ్డులపైనా బజారులలో సోమరి తనంతో కాలంగడపిన పల్లె బాల బాలికలు ఇప్పుడు వందలు, వేలు సెకండరీ స్కూళ్ళలో కిటకిటలాడు తున్నారు. భవిష్యత్ భారతదేశానికి కావలసిన అర్హతలను, శక్తిని చేకూర్చు కుంటున్నారు.

కాకినాడ, అనంతపురం యింజనీరింగు కళాశాలలను అభివృద్ధి జరుప బడుతోంది. పంచవర్షప్రణాళికక్రింద విద్యాభివృద్ధికిగాను రు 60,65,000 లు కేటాయించటమైనది.

విద్యాసంస్థల భవంతుల నిర్మాణానికి 50 సివిలువర్క్సు క్రింద 81 క్యాపిటలు వర్క్సుక్రింద ఏర్పాట్లుచేయబడుతాయి. పెద్ద పెద్ద కట్టడాలకు కేటాయింపబడిన మొత్తం రు 5,22,000 లు.

ఉన్నత విద్యను మనంఎంత అబివృద్ధి చేసినప్పటికీ, ప్రాథమిక విద్యే వ్యక్తిపరిణామానికి, వికాసానికి పునాది. మనం పెరిగి పెద్దవాళ్ళమై ఆలో చించే ఆలోచనలు, చేసే చేష్టలు, మంచి, చెడు మన బాల్యం బట్టే నిర్ణ యింపబడుతాయి అంటే అతిశయోక్తి కాదనుకుంటాను. విద్య అంటే కేవలం అక్షరజ్ఞానం కాదు. పాండిత్యం కాదు. వైయుక్తిక జీవితానికి సామాజిక జీవితానికి కావలసిన శక్తిసామర్థ్యములను విద్య సిద్ధింపజేయాలి. ప్రతి ఒక్కని జీవితమూ వేలమంది జీవితాలతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ముడిపెట్టబడి వున్నది. ప్రతి ఒక్కని శాంతి సౌఖ్యమూ అనేకుల శాంతి సౌఖ్యాలపై ఆధారపడి వున్నాయి. ఏ ఒక్కనికి అహంకారం, ద్వేషం, దైన్యం అశాంతివున్నా అందరి శాంతిసౌఖ్యాలూ విచ్ఛిన్నం అవుతాయి. అపశ్రుతి వచ్చిందా సంగీతం యావత్తూ మాధుర్యాన్ని కోల్పోతుంది. కాబట్టి సంపూర్ణ మైన సామరస్యం మన అనుక్షణ పరస్పర సంబంధ బాంధవ్యాల్లో ప్రతిఫలించాలి. స్వార్థ, అసూయ అహంకారం మొదలగు వినాశనకరమైన ప్రవృత్తులు తొలగిపోవాలి. ఇట్టి సమగ్రమైన స్వభావ సంశుద్ధికి, మానసిక విప్లవానికి, అదునైన తరుణం బాల్యం. బాల్యంలో చెప్పే చదువు ఇందుకు తోడ్పడాలి.

ప్రైమరీ విద్య. 3.

ప్రభుత్వం ఈ సత్యాన్ని గుర్తించి ప్రాథమిక విద్యావిధానాన్ని మన స్వతంత్ర జాతీయవికాసానికి అనుగుణంగా మార్చటానికి గాను ఒక కమిటీని నియమించింది. ఎక్కువ మంది విద్యార్థులకు ఉత్తమమైన విద్యను సిద్ధింపజేసేటట్లుగా ఈ నవవిధానం వుండాలి. ఈ కమిటీ త్వరలో పని ఆరంభించి నివేదికను తయారు చెయగలదని ఆశిస్తున్నాను. కేవలం పుస్త కాల పఠనం మూలంగా పని చాతుర్యం కాస్త పిల్లలకు పోతోందని, ఈ చదు వులు యేవో కొన్ని వుద్యోగాలకు తప్ప, మామూలు జీవికకు వుపయోగ పడు

26th March 1954]

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

క్లేపని, తరతరాలనుంచి వస్తున్న మన ప్రతిభావిశేషాలకు ఇప్పటి చదువు జీవ సంబంధం లేదని, అందువలన మానసికంగా పాతకొత్తలమధ్య శూన్యం వ్యాపిస్తోందని పలువురు ప్రముఖులు విమర్శిస్తున్నారు. ఈ లోపాల నన్నిటిని మనం సవరించాలి. యే విద్యావిధానమైనా జీవికకు, జ్ఞానానికొ తోడ్పడాలి. అట్టి విధానమే మన లక్ష్యం. ఈ కొత్త విధానం మళ్ళీ పాఠశాలలు ఆరంభ మయే నాటికి అమలు లోనికి రాగలదు.

ప్రభుత్వప్రైమరీ పాఠశాలల క్రింద సుమారు రు 2,59,000 లు కేటా యించాం. ప్రభుత్వంవి కాని పాఠశాలలకు డైరెక్టు గ్రాంట్ల క్రింద రు 1,79,000 లకు పైగా యేర్పాటు చేశాం, స్థానికసంస్థలకు గ్రాంట్ల క్రింద కేటాయించిన మొత్తం రు 60,80,000 లు. ఇందులో రు 261,000 లకు పైగా యేజన్సీ ప్రాంతాల వంతు. పంచాయతీలకు గ్రాంట్సు-యిన్-ఎయిడ్ క్రింద రు 1,98,000 లు కేటాయించాం.

ప్రాథమిక విద్యపై ప్రభుత్వం మొత్తం రు 2,43,000 లకు పైగా ఖర్చు చేయనున్నది. మొత్తం విద్యకని కేటాయించిన డబ్బుతో ప్రాథమిక విద్య వంతు నూటికి 56 పాళ్ళు. ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధకు, దీక్షకు ఈ విష యమే నిదర్శనం.

సాంస్కృతికంగా వెనుకబడి వున్న వారిని విద్య ఉద్ధరించాలి. ఇందుకు తగిన కార్యక్రమాలను కూడా అమలు జరుపుతున్నాం.

లైబ్రెరీస్.

పాఠ్య పుస్తక సంపూనికిగాను రు 8,000 ల మొత్తం కేటాయించబడింది. ప్రయివేటు గ్రంథాలయాలకు, పంచాయతీలు, గ్రామ సంఘాలు నడుపు తున్న గ్రంథాలయాలకు రు 47,500 లు కేటాయించాం.

ఆంధ్ర దేశం యావత్తుకూ ఉపయోగపడే ఒక కేంద్ర ప్రజా గ్రంథాల యాన్ని యేర్పాటు చేయటానికి గాను రు 3,69,000 లను కేటాయించటమైనది.

ఫిల్ము, రేడియోల ద్వారా విద్య.

నవీన విద్యా విధానాల్లో ఫిల్ముల ద్వారా బోధించడం ఒక ముఖ్యమైన విధానం. ఈ విధంగా వినోదాన్ని విజ్ఞానాన్ని బాలబాలికలకు అందుబాటు లోకి తీసుకు రావచ్చు. 90 పాఠశాలలకు 16 మిల్లిమీటర్ల ప్రొజెక్టర్లు, 35 పాఠశాలలకు 35 మిల్లిమీటర్ల ప్రొజెక్టర్లు, 320 పాఠశాలలకు రేడియో లున్నాయి.

విద్యాసంస్థలకు తగిన ఫిల్ములను సప్లైయి చేసేందుకు గాను మన రాష్ట్రానికి మద్రాసు నుంచి 335 ఫిల్ములు, 535 ఫిల్ము స్ట్రిప్పులు కేటా

[26th March 1954

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

యించబడినవి. కొలది కాలంలో వస్తాయి. ఇవి ఇంచుమించు ప్రతి రోజూ ఏదో ఒక పాఠశాలకు కిరాయికి యివ్వబడుతూ వుంటాయి. కిరాయి పేరుకు మాత్రమే.

ఈ విద్యావిధానంలో సెకండరీ స్కూళ్లలోని ఉపాధ్యాయులకు తగిన శిక్షణ యివ్వబడుతోంది.

మ్యాపులు, బొమ్మలు, నమూనాలు, వీటి ద్వారా కూడా బోధన జరుగుతోంది. ఇవి గాక చర్చలు, ప్రశ్నలు, సమాధానాలు, వీటిద్వారా కూడా విద్యార్థుల మేధాశక్తి పెంపొందించబడుతోంది.

బేసిక్ విద్య.

బేసిక్ ట్రెయినింగు స్కూళ్లకు గాను ప్రభుత్వం రు. 11 లక్షలను కేటాయించింది.

ఉన్న కొద్దిపాటి వ్యవధిలో అనేకమైన యిబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం విద్యారంగంలోనూ ఎలా తీవ్రంగా కృషిచేస్తోందో క్లుప్తంగా చెప్పాను. ఈ సందర్భంలో నాదొక విజ్ఞప్తి.

ప్రభుత్వం యేమి చెయ్యాలని తలపెట్టినా, ప్రాంతీయ దురభిమానమనో పాక్షికతోనో యేదో ఒక నేరాన్ని మోపడమే కొందరి విమర్శకుల స్వభావమైపోయింది. ప్రతి దానికి యేదో ఒక దురుద్దేశాన్ని అపాదించడం, విబేదాలను వైరుధ్యాలను పెంచటం ఇదంతా ప్రజాసేవ అనటం కొందరికి రివాజు అయింది. ఈ ధోరణికి తలొగ్గినంత కాలం మనం యే పనీ చేయలేము. ఈ సంకుచిత తత్వమే అన్ని అరిష్టాలకూ మూలం. లోపాలుండవచ్చు. వాటిని విమర్శించి, సవరించ పూనుకోవచ్చు. అలా దేశ శ్రేయస్సుకు తోడ్పడవచ్చు. కాని యిలా ఒకరిపై ఒకరు దురభిమానాలను ఆరోపించుకొనటమే రాజకీయ మర్యాదగా చెలామణీ అయితే మట్టుకు ప్రజలకు సేవకాదు. జరిగేది ద్రోహం జీవితం యొక్క యేరంగంలోనూ ఇట్టి కుటిల తత్వాన్ని సహించ కూడదు. అందులోనూ విద్యారంగంలో దీన్ని తలెత్తనీయకూడదు. ఇట్టి విచ్ఛిన్నకర తత్వాలను రాబోయే తరాల వారికి సోకకుండా, నిర్మూలించాలి. విద్య మనపూర్వ విధానం యెంతలోపభూయిష్టమైనదో, సమాజాన్నంతా కమ్ముకున్న కుటిల తత్వాలే చెప్పక చెప్పుతున్నయి.

విద్య విషయమై గాఢంగా పరిశీలించిన ఒక ప్రముఖతత్వవేత్త అభిప్రాయం ఉదహరిస్తున్నాను.

"అయితే, జీవితం యొక్క విశిష్టత యేమిటి? మనం యెందుకోసం జీవిస్తున్నాం? యెందుకోసం పెనగులాడుతున్నాం? యేదో ఒక ప్రత్యేకతను సాధించుకోటం, యేదో మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోటం, యెక్కువ సామర్థ్యతను సిద్ధింప చేసుకోటం, యితురులపై అధికారాన్ని చెలాయించటం వీటికోసమే కేవలం మనకు విద్య బోధింపబడితే, అప్పుడు మన జీవి

26th March 1954]

[SRI S. B. P. PATTABHIRAMA RAO]

తాలు ఓటివైపోతాయి. శూన్యమై పోతాయి...... ... .జీవితం పట్ల సమగ్రమైన దృష్టిని విద్య అలవరచ నంతవరకు, దానివిలువ అత్యల్పము.

జీవితం పట్ల ఇట్టి సమగ్రదృష్టిని అలవరచి, తద్వారానిజమైన, నిత్యమైన నిశ్చలమైనశాంతి సామరస్యాలను, విజ్ఞానాన్ని, ఉపజ్ఞను సిద్ధింప చేసే విద్యా విధానాన్ని మనం సాధించాలి. ఇట్టి మహోద్యమంలో మనం అందరం కలసి చిత్తశుద్ధితో పాల్గొనాలి. మిగతా రంగాల్లోవలె కాక, విద్యారంగంలో మనం తెలిసి తెలియక చేసే పొరపాట్లు, తప్పిదాలు వీటిపై భావితరాలవారి జీవితాలు ఆధారపడి వుంటాయి వారి వెలుగు చీకట్లు మన ఆలోచనల పై ఆధారపడివుంటాయి.

మనం సమావేశమైన యీ ప్రాంత సమీపంలో ఒకప్పుడు ఆంధ్ర సాహిత్య సంస్కృతులు మహోజ్వలంగా తేజరిల్లినవి. ఆంధ్ర శిల్పం అద్వితీయ కీర్తిని గడించుచున్నది. అంతేకాదు. తాత్త్వికంగా, అధ్యాత్మికంగా కూడా జాతికి జాగృతి తెచ్చినదీ సీమ.

ఆంధ్ర దేశం యావత్తూ మళ్లీ అటువంటి స్వర్ణయుగ గవాక్షంపై నిల బడివున్నది. ప్రతి తెలుగు ఇంట ఆ వెలుగు మళ్లీ విస్తారంగా ప్రసరిస్తుం దని ఆశిద్దాం.

విద్యను మించిన విత్తం లేక పోయినప్పటికి, విత్తం లేకుండా విద్య నడు వదు. కాబట్టి యీ డిమాండ్, క్రింద ప్రభుత్వానికి రు 4,30,44,900 లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభాసదులను మళ్లీ కోరు తున్నాను.

(At this stage. Sri G. Nagabhushanam occupied the Chair)

(Temporary Chairman asked the visitors in the gallery to keep silence.)

SRI T. NAGI REDDI ; MR. Speaker, Sir, I beg to move :

"That the allotment of Rs. 4,30,44,900 under Demand XV-Education be reduced by Rs. 100."

SRI VAVILALA GOPALAKRISHNAYYA : MR. Speaker, Sir, I beg to move :

"That the allotment of Rs. 4,30,44,900 under Demand XV-Education be reduced by Rs. 100."

SRI K. RAJAGOPALA RAO :— అధ్యక్షా ! ఇప్పటివరకు అమలు జరుగుతున్న విద్యావిధానం, దానికి సంబంధించి జరుగుతున్న పరిపాలనా విధానాలు చూచినప్పుడు మద్యాహ్నమే మన మిత్రులు

[SRI K. RAJA GOPALA RAO] [26th March 1954

హనుమంతరావుగారు రిమార్కు చేసినట్టునాకుకూడా అనుమానాలు వచ్చాయి. ఇది పోలీసు మైన్‌డెడ్‌గా జరుగుతున్నదా లేక ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మైన్‌డెడ్‌గా జరుగుతున్నదా అని ఒక అనుమానం వచ్చింది. నిజంగా మన విద్యామంత్రిగారు ఈ విద్యను వ్యాపింపచేయడానికి తనకు ఎంతో ఆవేదన ఉన్నట్లు కవిత్వాన్ని అల్లి వర్ణించిన మహోపన్యాసం విన్నతరువాత నాకూ కవిత్వం చేయాలనే ఆశ కలుగుతోంది. వీటిని ఎంతవరకు ఆచరణలో పెట్ట డానికి కృషి చేస్తుందనేదికూడా అనుమానంరావడం సహజం. అనుమానం అనవసరంగా రాలేదు. వారు అవలంభించిన పద్ధతులమూలానే కలుగుతున్నది. మంత్రిగారు వీటిని నిర్ణయించడానికి అవలంభించిన పద్ధతులు ఏమిటి? ఆంధ్రదేశంలో వున్నటువంటి జాతీయత, సంస్కృతి, ఐక్యత కాపాడ్డంకోసం వీరు అవలంభించిన విధానాలు ఏమిటి? ప్రాథమిక విద్య నుంచి యూనివర్శిటీవరకు విద్యావిధానం చూస్తే వారు అనుసరించే పద్ధతేమీ బాగాలేదు. ఆంధ్రదేశంలో వున్నటువంటి సంస్కృతిని విచ్ఛిన్నంచేయడానికి మాత్రమే దోహదంచేస్తున్నాం అని చెప్పకతప్పదు. ప్రాంతీయద్వేషాలు కుల తత్వాలను రెచ్చకొడుతుందని చెపుతున్నాను. ఒక ప్రక్క ఒక యూని వర్శిటీవుంది. మన ఆంధ్రదేశంలో ఎక్కువమంది జనాభా వుండడంవల్ల మరొక విశ్వవిద్యాలయం అవసరమని మనం భావిస్తున్నాం. దానికి ఎవరికీ ఆక్షేపణలేదు. వెనుకబడిన ప్రాంతాలలో విద్యావ్యాప్తికోసం మరొక విశ్వ విద్యాలయం వుండడం మంచిదే. అది జాతీయతకు సంస్కృతికి దోహదం చేసే విధంగా ఉండాలిగాని జాతి ఐక్యతను విచ్ఛిన్నంచేసేవిధంగామాత్రం నిర్మించబడకూడదు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉత్తమ విద్యావేత్తలందరూ ఆమోదనతో ప్రభుత్వం తీసొస్తున్న పద్ధతులు ప్రజల్లో శాశ్వతంగా పెట్టడానికి ఒక కుట్ర జరుగుతున్నది. ఏ ప్రాంతీయ తత్వాలు, కులతత్వాలు లేవని ప్రభుత్వంవారు వెల్లడిస్తున్నారు. ఈ నాడు దేశంలో వారు కలుగచేస్తున్న పరిస్థితులద్వారా నేను ఈ Cut motion ను బలపరచవలసివస్తున్నది. ఆట్టే వివరాలకు పోతలచుకోలేదు. విద్యావ్యాప్తి మన పరమావధి అని, విద్యను హెచ్చుచేయడంకోసం ప్రభుత్వం పూనుకుంటుందని మంత్రి పట్టాభిరామా రావుగారు చెపుతున్నారు. కాని అదికాదు, విద్యావిధానాన్ని నాశనంచేయడం కోసమే అని వారు అవలంభిస్తున్న పద్ధతులద్వారా తెలుస్తున్నది. బేసిక్ విద్యను వ్యాపింపచేయడంకోసమని ప్రయత్నం చేస్తున్నాం అని చెపుతున్నారు. అసలు ఈ బేసిక్ విద్యావిధానాన్ని వ్యాపింపచేస్తున్నదా? ఆ ప్రాతిపదికే ఈ సిద్ధాంతమే ఈ బేసిక్ విద్యవెనుక ఉంది. చదువుకుంటే వాళ్ళకు ఉద్యో గాలుకూడ చూపించవలసివస్తుంది. అందువల్ల విద్యను అరికట్టాలి. డబ్బు లేదు. రెవెన్యూ వచ్చేదానికి అనేక మార్గాలు చూపిస్తుంటే ఆ రెవెన్యూ లేకపోడంవల్ల విద్య స్వయంపోషకం కావాలని అంటున్నారు. అల్లారుముద్దుగా పెంచుకొన్న చిన్నబిడ్డల శారీరక కష్టంవల్ల వచ్చే డబ్బుతో చదువు చెప్పడానికి ప్రయత్నిస్తున్నారే కాని, ప్రజలదగ్గరనుంచి తెచ్చినడబ్బుతో చదువు చెప్పాలని చూడ్డంలేదు వీరు. ఇది బేసిక్‌విద్యలో ఉన్నటువంటిరహస్యం. పిల్లలను

ఎంతో అల్లారుముద్దుగా పెంచి చదువు చెప్పించవలసిన మనం వాళ్ళయొక్క శ్రమమీద చదువు చెప్పించడం భావ్యమా ? అది మనదేశంలో విద్యనే అరికడుతున్నది. దానిలో ఉన్నటువంటి కోర్సు, సిలబస్సు చూడండి! Crafts యేవో నేర్పుతాం అని చెపుతున్నారు. తలిదండ్రుల జీవితపరిమితుల లోనే ఒక గోడ కడుతున్నది. ఈ బేసిక్ విద్యావిధానాన్ని Secondary Schools, Colleges వీటన్నిటిలోను తీసుకురావడానికి కాంగ్రెసు నాయకులయొక్క వుద్దేశ్యం. అది చాలా ప్రమాదకరం. వాళ్ళు యేమిటి నేర్పుతున్నారు ? అన్ని చేతిపనులు అయినా నేర్పుతున్నారా ? రాట్నం వడకడం గార్డెనింగ్, గుడ్డలు నేయడం మొదలైన 3 విషయాలుమాత్రమే. వీటిపేరుతో మన పిల్లలకు నేర్పే చరిత్ర, భూగోళం యేమిటో చూడండి ? ప్రత్తి చెట్టును ఆధారంగా చేస్కొని దానిబట్టి సైన్సు చెప్తామంటున్నారు. దానికి మించి వాళ్ళు చెప్పేదేమిటి ? ప్రత్తిచెట్టు దానిలోని పువ్వు, ఎన్ని రంగులువున్నాయి, దానికాయ వీటినుండి చరిత్రను, సైన్సును భూగోళాన్ని నేర్పాలనే ప్రమాదకరమైన పద్ధతిని అవలంభించి మన పిల్లలకు విద్యను, విజ్ఞానాన్ని పెంపొందిద్దామనా ? యీనాడు High Schools లో నేర్పుతున్న విద్య మన పిల్లలకు సరిపోతున్నదా ? అందువల్ల ఎంతమంది తలిదండ్రులు ప్రైవేట్లకు ఎంతడబ్బు ఖర్చు పెట్టవలసివస్తున్నదో చూడండి ! అలా మాట్లాడితే teachers అంతాకూడా మీవాళ్లేకదా అంటారు మంత్రిగారు.

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO;—నేను అనలేదు.

SRI K. RAJAGOPALA RAO;—ఉపాధ్యాయులకు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించ లేక పోవడంవల్ల ప్రైవేట్లను ఎక్కువచేసే విధానాన్ని అవలంబించడం వల్ల విద్య చాలా ఖరీదయి పోయింది. పట్టాభిరామారావుగారిలాంటి భూస్వాముల బిడ్డలకు మాత్రం విద్య లభ్యం అవుతోంది గాని మాబోటి వారికది లభ్యం కావడంలేదు. పరీక్షలలో కూడా కాపీలు, లంచగొండితనం ఎక్కువయి పోతున్నాయి. ప్రపంచ శాంతి మహా సభకు వెడతానంటే ఆ ఉపాధ్యాయుణ్ణి తీసివెయ్యడం కోసం ఆర్డర్లు పంపెంచారు. తాము అభిమానించిన పిల్లవాడికి కాపీలు అందించిన ఉపాధ్యాయుణ్ణి, పరీక్షలో ప్యాసు చేసిన ఉపాధ్యాయుణ్ణే నెత్తిన పెట్టుకుంటారు. సూత్రప్రాయంగా మాత్రం కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. దయయుంచి విద్యాశాఖను పోలీసు శాఖగా తయారుచెయ్యవద్దని కాస్త కాకపోతే కాస్తయినా విద్యార్థులకు ఉపాధ్యాయులకు freedom యిచ్చి విడిచి పెట్టండి.

[MR. SPEAKER occupied the Chair]

SRI T. NAGI REDDI:—యూనివర్శిటీ కమిటీరిపోర్టు వచ్చింది కదా. మనం తిరుపతి విశ్వవిద్యాలయం విషయమై కొద్ది రోజుల్లో చర్చించబోతున్నాము. కమిటీ రిపోర్టు మా ముందుపెడితే బిల్లు వచ్చేలోపుగా దానిని గురించి మేముకూడా ఆలోచించడానికి వీలవుతుంది.

[26th March 1954

SRI K. RAJAGOPALA RAO:— యూనివర్శిటీ కమిటీ రిపోర్టుతోబాటు ప్రాథమిక విద్య కోసం ఏర్పరచిన కమిటీవారు తయారుచేసిన రిపోర్టునుకూడా మా ముందు పెట్టమని కోరుతూ కమిటీ రిపోర్టు తయారుచేసి నప్పుడు అది మన జాతికి మంచిదని అనుకున్నప్పుడు దానిని అమలు పర్చడానికి పూనుకుంటుందా లేక రామమూర్తి కమిటీకి పట్టిన గతే దానికీ పడుతుందా అని అడుగుతున్నాను.

THE HON. SRI S. B. P. PATTABHI RAMA RAO:— అధ్యక్షా, తియ్యని మధురమైన కంఠంతో రాజగోపాలరావుగారు కవిత్వ ధోరణీలో చేసిన ఉపన్యాసం తర్వాత కవిత్వం రాని నాకు కూడా కవిత్వం అల్లుదామనివుంది.

రెండు విషయాలు మనవి చేస్తాను. మొత్తంమీద విద్యా విధానాన్ని గురించి విమర్శ చేశారు. కాని రెండు మూడు విషయాలలో వారింతవరకు ఎందుచేత తేలలేదో తెలియదు హెడ్మాస్టరు విషయము ఇంకా ఇతర విషయాలను గురించి చెప్పారు. రిపోర్టు publish చేసింది. అది బయట పెట్టలేదన్నారు. Assembly ని confidence కు తీసుకునీ మీ ముందు పెడుతున్నాను. రిపోర్టు ప్రింటింగు నిమిత్తం press కు పంపించాను. అది రావడంతోటే దానిని మీ ముందు పెడతాను. వారు చెప్పిన విషయాలన్నీ జాగ్రత్తగా పరిశీలించి న్యాయాన్ని కలగజెయ్యడానికి శాయశక్తుల ప్రయత్నం చేస్తాను. ఈ డిమాండు మీద చర్చ ముగిసింది. కాబట్టి ఈ డిమాండును ఆమోదించమని కోరుతున్నాను.

MR. SPEAKER:—"It being 5 o'clock, I now proceed, pursuant to the rules, successively to put forthwith the question on the Demand under discussion, namely, Education, and also the questions on the other Demands, notice of which had been given by Government.

The question is:

"That Government be granted a sum not exceeding Rs. 4,30,44,900 under Demand XV—Education."

The motion was carried and the grant was made.

Demand VIII—Irrigation.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 1,26,47,200 under Demand VIII—Irrigation."

The motion was carried and the grant was made.

26th March 1954]

Demand XIV—Police.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 2,63,23,200 under Demand XIV—Police."

The motion was carried and the grant was made.

Demand XIII—Jails.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 14,08,400 under Demand XIII—Jails."

The motion was carried and the grant was made.

Demand III—Stamps.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 11,32,600 under Demand III—Stamps."

The motion was carried and the grant was made.

Demand IV—Forests.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 27,48,600 under Demand IV—Forests."

The motion was carried and the grant was made.

Demand V—Registration.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 16,43,600 under Demand V—Registration."

The motion was carried and the grant was made.

Demand VII—General Sales Tax and other Taxes and Duties.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 52,82,600 under Demand VII—General Sales Tax and other Taxes and Duties."

The motion was carried and the grant was made.

[26th March 1954

Demand X—State Legislature.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 18,37,500 under Demand X—State Legislature."

The motion was carried and the grant was made.

Demand XII—Administration of Justice.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 61,52,800 under Demand XII—Administration of Justice."

The motion was carried and the grant was made.

Demand XVII—Public Health.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 57,88,800 under Demand XVII—Public Health."

The motion was carried and the grant was made.

Demand XVIII—Agriculture and Fisheries.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 75,79,400 under Demand XVIII—Agriculture and Fisheries."

The motion was carried and the grant was made.

Demand XIX—Veterinary.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 24,18,400 under Demand XIX—Veterinary."

The motion was carried and the grant was made.

Demand XXV—Civil Works—Establishment and Tools and Plant.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 68,33,500 under Demand XXV—Civil Works—Establishment and Tools and Plant."

The motion was carried and the grant was made.

26th March 1954]

Demand XXVI—Civil Works Grants-in-Aid

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 39,51,000 under Demand XXVI—Civil Works Grants-in-Aid."

The motion was carried and the grant was made.

Demand XXVIII—Famine.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 10,06,000 under Demand XXVIII—Famine"

The motion was carried and the grant made.

Demand XXIX—Pensions.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 80,73,500 under Demand XXIX—Pensions."

The motion was carried and the grant was made.

Demand XXX—Stationary and Printing.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 17,48,900 under Demand XXX—Stationary and Printing."

The motion was carried and the grant was made.

Demand XXXI—Miscellaneous.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 20,71,700 under Demand XXXI—Miscellaneous."

The motion was carried and the grant was made.

Demand XXXIII—Compensation to Zamindars.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 20,00,000 under Demand XXXIII—Compensation to Zamindars."

The motion was carried and the grant was made.

Demand XXXIV—Capital Outlay on Irrigation.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 3,34,99,600 under Demand XXXIV—Capital Outlay on Irrigation."

The motion was carried and the grant was made.

Demand XXXV—Capital Outlay on Industrial Development.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 8,89,100 under Demand XXXV—Capital Outlay on Industrial Development."

The motion was carried and the grant was made.

Demand XXXVI—Capital Outlay on Civil Works.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 97,06,800 under Demand XXXVI—Capital Outlay on Civil Works."

The motion was carried and the grant was made.

Demand XXXVII—Capital Outlay on Electricity Schemes.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 8,10,59,700 under Demand XXXVII—Capital Outlay on Electricity Schemes."

The motion was carried and the grant was made.

26th March 1954]

Demand XXXVIII—Commuted Value of Pensions.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 7,36,000 under Demand XXXVIII—Commuted Value of Pensions."

The motion was carried and the grant was made.

Demand XXXIX—Capital Outlay on Schemes of State Trading.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 6,04,20,300 under Demand XXXIX—Capital Outlay on Schemes of State Trading."

The motion was carried and the grant was made.

Demand XL—Loans and Advances by the State Government.

MR. SPEAKER:—"The question is:

"That Government be granted a sum not exceeding Rs. 2,03,49,800 under Demand XL—Loans and Advances by the State Government."

The motion was carried and the grant was made.

The House then adjourned to meet at 9 a.m., on Monday, the 29th March 1954.

APPENDIX.

PUBLIC WORKS AND TRANSPORT DEPARTMENT.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

[*Vide* ANSWER TO STARRED QUESTION No. 420 BY SRI K. KRISHNA RAO, M.L.A.]

STATEMENT.

(*i*) *Units generated by Nellore Thermal Station;*

March, 1953	Units	4,57,630
April, 1953	,,	4,77,950
May, 1953	,,	4,99,460
June, 1953	,,	4,99,200

(*ii*) *The number of units of energy supplied to various classes of consumers*:

	March 1953 consumption billed in April, 1953.	*April, 1953 consumption billed in May, 1953.*	*May, 1953 consumption billed in June, 1953.*	*June 1953 consumption billed in July, 1953.*
	(1)	(2)	(3)	(4)
Industrial.—				
H. T.	153,262	156,002	171,706	182,866
H. T.	28,524	24,403	86,802	76,206
Agricultural	1,874	4,966	4,044	3,496
Lighting.—				
Domestic lighting	57,792	55,411	54,013	56,970
Commercial lighting	46,092	53,101	790	678
Street lighting	18,128	18,243	15,039	17,741
Government departments.	2,750	3,521	3,517	3, 586
Railways	25,010	24,410	24,733	22,250
Total ..	332,432	340,057	360,644	363,793